జనవరి-2026

# దర్శనమ్ ®

ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక

₹ 51/- సంపుటి 22 సంచిక 4 ISSN 2582-2411








దర్శనమ్ 21వ వార్షికోత్సవం-బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మగారికి గురుసత్కారం













# శ్రీసూర్యకవచం



ఘృణిర్మే శీర్షకం పాతు సూర్యః పాతు లలాటకం
ఆదిత్యఃపాతు నేత్రే ద్వే శ్రోత్రే పాతు దివాకరః 1

నాసికాం చ త్రయీపాతు పాతు గండస్థలే రవిః
పాతూత్తరోష్ఠముష్ణాంశు రధరోష్ఠ మహర్పతిః 2

దంతాన్పాతు జగచ్చక్షుః జిహ్వాం పాతు విభావసుః
వక్త్రం పాతు సహస్రాంశుః చిబుకం పాతు శంకరః 3

పార్శ్వే పాతు పతంగశ్చ పృష్ఠం పాతు ప్రభాకరః
కుక్షిం దినమణిః పాతు మధ్యం పాతు ప్రజేశ్వరః 4

పాత్వంశుమాలీ నాభిం మే కటిం పాత్వమరాగ్రణీః
ఊరూ పాతు గ్రహపతిః జానునీ పాతు సర్వగః 5

జంఘే ధామనిధిః పాతు గుల్ఫౌ పాతు ప్రభాకరః
మార్తాండః పాతు పాదౌ మే పాతు మిత్రో2ఖిలం వపుః 6

### ఫలశ్రుతిః

ఇదమాదిత్యనామాఖ్యం కవచం ధారయేత్సుధీః
సదీర్ఘాయుస్సదా భోగీ స్థిరసంపద్విజాయతే 7

ధర్మసంచారిణో లోకే త్రయీశ్రీ సూర్యవర్మణా
ఆవృతం పురుషం ద్రష్టుమశక్తా భయవిహ్వలాః 8

మిత్రయంతోద్భవంతస్తం తిరస్కర్తుం తదక్షమం
విరోధినస్తు సర్వత్ర తదాచరణతత్పరాః 9

దారిద్ర్యం చైవ దౌర్భాగ్యం మారకస్త్విహ దహ్యతే
సూర్యేతి సురరాజేతి మిత్రేతి సుమనాస్స్మరన్ 10

పుమాన్న ప్రాప్నుయాద్దుఃఖం శాశ్వతం సుఖమశ్నుతే
సర్వోన్నతగుణాధారం సూర్యేణాశు ప్రకల్పితం 11

కవచం ధారయేద్యస్తు తస్య స్యాదఖిలం వశం
సదా గదాధరస్యాపి ఛేత్తుం కిం చ తదక్షయం 12

తస్య హస్తే చ సర్వాపి సిద్ధిః ప్రత్యయదాయినీః
సుఖస్వపే యదా సూరః స్వస్య వర్మోపవిష్టవాన్ 13

యాజ్ఞవల్క్యో స్తవాన్ సప్త సమక్షం హృదయే ముదా
స ఘృణిస్సూర్య ఆదిత్యస్తపనస్సవితా రవిః 14

కర్మసాక్షీ దినమణిర్మిత్రో భానుర్విభుర్హ రిః
ద్వాదశైతాని నామాని త్రిసంధ్యం యః పఠేన్నరః 15

తస్య మృత్యుభయం నాస్తి సపుత్రో విజయీ భవేత్
ద్వాభ్యాం త్రిభిస్త్రిభిర్వా సన్మంత్రపద్ధతిం 16

విజ్ఞాయాష్టాక్షరీమేతాం ఓంకారాది జపేత్కృతీ
మంత్రాత్మకమిదం వర్మ మంత్రవద్గోపయేత్తథా 17

అమందవిదుషః పుంసో దాతుం తద్దుర్లభం ఖలు
దుర్లభం భక్తిహీనానాం సులభం పుణ్యజీవినాం 18

య ఇదం పఠతే భక్త్యా శృణుయాద్వా సమాహితః
తస్య పుణ్యఫలం వక్తుమశక్యం వర్షకోటిభిః 19

ఇత్యాదిత్యపురాణే ఉత్తరఖండే యాజ్ఞవల్క్య విరచితం శ్రీసూర్యకవచం సంపూర్ణం

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తా మాస పత్రిక

**జనవరి 2026**

సంపుటి-22 విడిప్రతి: రూ. 51/- సంచిక - 4

ISSN 2582-2411 పేజీలు 68

**ఎస్ఆర్ఎస్ పబ్లికేషన్స్ ప్రచురణ**



స్ఫూర్తిప్రదాత

**కీ.శే. మరుమాముల రాజమౌళిశర్మ**

గౌరవ సంపాదకులు

**యాయవరం చంద్రశేఖరశర్మ, ఆర్.వి.వి. కృష్ణారావు**

**మరుమాముల దత్తాత్రేయశర్మ**

ప్రధాన సంపాదకులు

**మరుమాముల వెంకటరమణశర్మ**

ప్రచురణకర్త, సంపాదకులు

**మరుమాముల రుక్మిణి**

సంపాదక మండలి

**డా. పూర్ణప్రజ్ఞా భారతి, అష్టకాల రామ్మోహన్**

**ఆకెళ్ల విభీషణ శర్మ, బాచంపల్లి సంతోష్‌కుమార్‌శాస్త్రి**

**మరుమాముల రామచంద్రమూర్తి**

**ఆదరాసుపల్లి శశిధర్, ప్రసాదవర్మ కామఋషి**

ప్రత్యేక ప్రతినిధి

**పి.వి.ఎం. పవన్,** 81253 36958

ఉప సంపాదకులు

**రామలక్ష్మీ సుబ్రహ్మణ్యం**

ముఖచిత్రం : **హరి తాడోజు**



## దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక

**- : ప్రధాన కార్యాలయం : -**

ఇం.నెం. **29-105/4/1,** శ్రీరామ సిద్ధాంతి భవనం
న్యూ విద్యానగర్, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్-**56**
ఫోన్, ఫ్యాక్స్: 9441015469

e-mail: darshanameditordesk@gmail.com


మార్కెటింగ్: రైజింగ్ సన్ న్యూస్ ఏజెన్సీ, 9666680857

దర్శనం దర్శనారామ దర్శనం సమదర్శనం
దర్శనం లోక వృత్తాంతాదర్శ దర్శిన్యపేక్షితమ్ ॥
దర్శనాంతర్ముఖ స్ఫూర్తి సద్విమర్శావమర్శనం
దర్శన ప్రతిభూస్థానం జీయాత్ సర్వ నిదర్శనమ్ ॥

**- అష్టకాల నరసింహరామశర్మ**

'దర్శనం దర్శితం యేన దర్శితం సర్వదర్శనమ్
దర్శనం శర్మసంధాతృ దర్శనం దైవదర్శనమ్'

**- అయాచితం నటేశ్వరశర్మ**

## ఈ సంచికలో ...


ఆనంద పరవళ్లు.. అందాల పల్లెటూళ్లు... సంక్రాంతి ... 7
- చిల్లర సీతారామారావు

అవధాన సహస్రఫణికి దర్శనమ్ గురుసత్కారం ... 10
- మా శర్మ

నెలనెలా సాహితీ వెన్నెల ... 15
- ఆముదాల మురళి

సనాతన దత్తబంధు పురస్కార ప్రదానం ... 20
- కర్రి సంతోష్ కుమార్

శృంగేరి శారదాపీఠ వైభవం ... 26

సనాతన ధర్మం... సాధికారిక గ్రంథం ... 29
- తాడేపల్లి పతంజలి

మహాతపస్వి చంద్రశేఖర భారతి ... 32
- చెఱుకుపల్లి జమదగ్ని శర్మ

శ్రీమద్దేవీ భాగవతం - డా. వద్దిపర్తి పద్మాకర్ ... 34

మహాభారత సారసంగ్రహం ... 36
- కీ.శే. డా. పుల్లెల శ్రీరామచంద్రుడు

తిరుమల చరితామృతం - కీ.శే. పివిఆర్‌కె ప్రసాద్ ... 38

రామాయణం రసరమ్యం ... 40
- వనం జ్వాలా నరసింహారావు

అభినవ శంకర విజయం ... 42
- మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి

అంబాష్టకమ్ - తాడేపల్లి పతంజలి ... 44

ఆర్షధర్మంపై అన్యుల విషం - డా. కె.అరవిందరావు ... 52

కంచిస్వామి దివ్యచరిత్ర 'గని-అద్వైత గని' ... 54
- తూములూరి మోహన్ కుమార్

అన్వేషణ - పోడూరి వెంకటరమణ శర్మ ... 57

లలితా సహస్రనామ స్తోత్రం.. సరళవ్యాఖ్య ... 60
- ఆచార్య కుప్పా విజయశ్రీ

ధర్మరాజు అశ్వమేధయాగం సంకల్పం ... 62
- డా. ఎం.వి.ఎస్ సత్యనారాయణ


ఇందులోని వ్యాసాలు, అందులోని భావాలు రచయితలవే. దానికి, దర్శనమ్ పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. - సంపాదకుడు

# ఇంట ధర్మవిరోధులు... బయట 'ఉగ్ర'బాంధవులు

మళ్లీ మరోసారి మనం కళ్లు తెరవాల్సిన సంఘటనలు రెండు డిసెంబర్ నెలలో జరిగాయి. రెండూ ఈ దేశంలో నెలకొన్ని ఉన్న పరిస్థితుల్ని మన కళ్ల ముందుకు తెచ్చేవే. వాటినోసారి గమనిద్దాం.

మొదటి సంఘటన తమిళనాడులోని తిరుప్పరంకుండ్రంలో జరిగింది. ఇది సుబ్రహ్మణ్యస్వామి వెలసి ఉన్న ఆరు ప్రముఖ క్షేత్రాలైన ఆరుపడైవీడులో ఒకటి. ఈ పురాతన ఆలయానికి వేల సంవత్సరాల చరిత్ర ఉంది. పాండ్యరాజుల కాలంలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. ఇక్కడ పర్వతపాదం వద్ద స్వామి ఆలయం ఉండగా, అదే కొండపైన సిక్కందర్ బదుషా దర్గా ఒకటి ఉంది. ఈ రెండు మత స్థలాలు శతాబ్దాలుగా సామరస్యంగా ఉన్నాయి, 1915-16లో దర్గా నిర్వాహకులు ఒక మంటపం నిర్మాణానికి ప్రయత్నించినప్పుడు తప్ప, మిగిలిన చరిత్ర అంతా హిందువుల పరమతసహనాన్ని దర్శించే విధంగానే సాగుతూ వస్తోంది.


ఈ పర్వతంపై ఉన్న దర్గాలో 2024 డిసెంబర్‌లో, ఎడారి మతస్థులు దర్గాలో పశువుల బలి ఇవ్వడానికి ప్రయత్నిస్తే, అప్పటికి చైతన్యవంతులైన హిందువులు అడ్డుకున్నారు. మద్రాస్ హైకోర్టు ఆ జంతుబలిని నిషేధించింది. ఈ తీర్పుతో కొండపై ఆలయ హక్కులవి ఎవరివి అనే చర్చలు ఆరంభమైనాయి. హిందువులు దీపస్తంభంపై దీపం వెలిగించే సంప్రదాయం 2000 సంవత్సరాల పురాతనమని చెబుతుంటే, ఆరంభం నుంచి హిందూవ్యతిరేకతని తలకెత్తుకున్న డిఎంకె ప్రభుత్వం దానికి ఆధారాలు లేవని వాదిస్తూ వచ్చింది. గత నెలలో కార్తిక దీపోత్సవ సమయంలో హిందూ భక్తులు దీపస్తంభంపై దీపం వెలిగించుకునే అవకాశం ఇవ్వాలని ఎప్పటిలాగే ప్రభుత్వాన్ని కోరారు. హిందూ ఆలయ సంప్రదాయాల్ని కాపాడవలసిన ప్రభుత్వ దేవాదాయ శాఖ దానికి అనుమతులు ఇవ్వలేదు సరిగదా, ఆ పర్వతప్రాంతమంతా మసీదు భూమిగా పేర్కొంది. దీంతో హిందూ సమూహాలు నిరసనలు నిర్వహించాయి. హిందూ అనుకూల పక్షాలు తమిళనాడు ప్రభుత్వం హిందూ వ్యతిరేకంగా పని చేస్తోందని ఆరోపించాయి.

ఆటు తిరిగి, ఇటు తిరిగి విషయం మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్‌కు చేరింది. అక్కడ జిఆర్ స్వామినాథన్ అనే న్యాయమూర్తి దీపస్తంభం దగ్గర దీపం వెలిగించే అనుమతులు ఇచ్చింది. కొండపై ఉన్న మసీదు, మెట్లు తప్ప మిగిలిన భూమి ఆలయ దేవస్థానం యాజమాన్యంలో ఉందని పేర్కొంది. న్యాయమూర్తే స్వయంగా ఆ ప్రాంతాన్ని తనిఖీ చేసి, అక్కడ ఎడారి మతస్థుల సమాధులు ఉన్నాయని, అయితే అవి ఆలయ భూమిలో ఉన్నాయని చెప్పారు. సహజంగానే హిందూ అనే పదం వింటేనే ఆరు తరాలకు అంటు సోకుందని మనసారా భావించే స్టాలిన్ ప్రభుత్వానికి ఈ నిర్ణయం నచ్చలేదు. రెండే రోజుల్లో అప్పీలు చేసింది. ఆ అప్పీలును డివిజన్ బెంచ్ తిరస్కరించింది. తమిళనాడు ప్రభుత్వం హిందూ విశ్వాసాలను అపహాస్యం చేస్తోందని విమర్శించింది. స్వామినాథన్ ఇచ్చిన తీర్పును అమలు పరచాల్సిందే అని ఆదేశించింది.

తనకు నచ్చని తీర్పు న్యాయస్థానం నుంచి రావడాన్ని జీర్ణించుకోలేని, హిందూమతాన్ని మహమ్మారికన్నా భయంకరమైనదని భావించే స్టాలిన్ ప్రభుత్వం న్యాయస్థానపు ఆదేశాలను అమలు చేయలేదు. పైపెచ్చు సెక్షన్ 144ను విధించి, దీపం వెలిగించకుండా దీపారాధనకు వెళ్లిన భక్తులను అడ్డుకుంది, పోలీసులు భక్తులను అరెస్టు చేశారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు దారితీసింది. దాంతో ధిక్కార వ్యాజ్యాలు నమోదయ్యాయి. దీనితో నిరసనలు జరిగాయి. తాను పట్టిన కుందేలుకు రెండే కాళ్లు అని బలంగా నమ్మిన ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానం తలుపు తట్టింది.

గతంలో అయోధ్య రామ మందిర ప్రతిష్ఠాపనకు ప్రసారం అనుమతి ఇవ్వకపోవడం, దీపావళి శుభాకాంక్షలు చెప్పకపోవడం వంటి అనేక సంఘటనల్లో తన అసలు రూపమేమిటో స్పష్టంగా ప్రకటించుకున్న స్టాలిన్ ప్రభుత్వం, ఏకంగా హిందువులకు అనుకూలంగా తీర్పునిచ్చిన న్యాయమూర్తి స్వామినాథన్‌ను న్యాయమూర్తి పదవి నుంచి తొలంగించాలని కోరుతూ అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. హిందువులుగా పుట్టినా, తమ హిందూమూలాలు చెప్పుకుంటే తల తెగేసినట్లు భావించే వందమందికి పైగా వివిధ పక్షాల పార్లమెంటు సభ్యులు ఈ అభిశంసన తీర్మానంపై సంతకాలు చేయడం అత్యంత దౌర్భాగ్యం.

ఇక రెండవ అంశానికి వస్తే ఈ మాసంలో ధురంధర్ అనే హిందీ చలనచిత్రం విడుదలైంది. ఈ చిత్రం డిసెంబర్‌లో విడుదలై, భారతీయ సినిమా రంగంలో అత్యంత చర్చనీయాంశంగా మారింది. గతంలో ఉరి వంటి చలనచిత్రాలను మనకు అందించి ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం భారత గూఢచారి చొరబడి ఉగ్రవాద ముఠాలను అంతమొందించే కథాంశంపై ఆధారితమైంది. చిత్రం బాక్సాఫీస్ వద్ద మన పొరుగున ఉండి, తినడానికి తిండి లేకపోయినా వేయిగాయాలతో మన **(మిగతా 25వ పేజీలో)**




## తెలుగు భాషా వికసించాలి

సనాతనధర్మం గ్రంథంలోని విశేషాలను ధారా వాహికంగా పాఠకులకు అందజేయడం బాగుంది. 'తెలుగు భాషా వికాసం ఎప్పుడు? ఎక్కడ?' శీర్షికన ఇచ్చిన సంపాదకీయం ఆలోచింపజేసేదిగా ఉంది. తెలుగు భాషా పరివ్యాప్తికి విస్తృత కార్యక్రమాలు చేపట్టాలనడం, మాతృభాషలో విద్యాబోధన అమలు చేయాలన్న సూచనలు బాగున్నాయి. అవి అవసరం కూడా. తిరుమల చరితామృతం, రామాయణం, శ్రీమద్దేవీ భాగవతం, మహాభారత సారసంగ్రహం, మహాతపస్వి చంద్రశేఖర భారతి, గిని-అద్వైత గని, అన్వేషణ, ఆర్షధర్మంపై అన్యుల విషం వంటి ధారావాహికలు అలరిస్తున్నాయి.

- కె. మోహన్ కుమార్, హైదరాబాద్

---

**'దర్శనమ్' చందా వివరాలు**

| | |
|---|---|
| 3 సంవత్సరాలకు | రూ. 2000 |
| 6 సంవత్సరాలకు | రూ. 4000 |
| 12 సంవత్సరాలకు | రూ. 8000 |
| రాజపోషకులు | రూ. 15000 |
| మహారాజ పోషకులు | రూ. 25000 |
| విశిష్ట మహారాజ పోషకులు | రూ. 100000 |

A/C NAME : DARSHANAM
BANK: CANARA BANK
A/C NO. 120001974779
IFSC CODE: CNRB0013063

# పాఠక దర్శిని

మీ అభిప్రాయాలను darshanameditordesk@gmail.comకు పంపగలరు.

## నాగఫణి అవధానరంగాన ద్యుమణి

ఎవరి అవధాన సువిధాన హృద్యపద్య
పూరణములు సభ్యానంద కారణములు
సార సారస్వతాంగణ తోరణములు
నాగఫణి శర్మ నట్టి మేధాగరిష్ఠు
గుణవరిష్ఠుని కోవిదమణి గణింతు 1

కవితార్థంబు జనించినట్టి సముదగ్ర ప్రభావైదుషీ
రవి, ఆకార సమాన మానిత మహాప్రజ్ఞుండు శాంతుండు సం
స్తవనీయుండును, శారదాచరణ సుధ్యానైక శీలుండు, మా
అవధాని ప్రముఖుండు, నాగఫణి భవ్యాఖ్యుండు, ధీరుండిలన్ 2

సంగీత సాహిత్య సమలంకృతంబైన
    అవధాన విద్య ఏ కవివశమ్ము
సంస్కృతాంధ్రములతో సరసమై సాగెడి
    అవధాన విద్య ఏ కవివశమ్ము
భారతీ రూపమై పర్వమై పర్వెడి
    అవధాన విద్య ఏ కవివశమ్ము
ప్రశ్నకు పాటయై పరిమళించిన తోట
    అవధాన విద్య ఏ కవివశమ్ము
పండిత పామర ప్రజకు రంజకమైన
    అవధాన విద్య ఏ కవివశమ్ము
అట్టి శ్రీ నాగఫణి శర్మ యగు గుణమణి
అతని అవధాన యజ్ఞాల యందు నరయ
శ్రోతలుచ్చైశ్శ్రవమ్ములై జోతలిడుచు
పరవశించెదరెల్లరు ప్రాకటముగ 3

సురుచిర సుమధుర పద్యము
వరరూపము దాల్చి నాగఫణియయ్యెను, శ్రీ
కరమాతని గళమంగళ
పరమస్వర భాస్వరములు వాణికి సరముల్ 4

అతని కంఠాన కచ్ఛపీశ్రుతు లెసంగు
నతని మదిలోన శారదాకృతి వెలుంగు
నతని పలుకులే పద్యములై చెలంగు
నాగఫణి అవధాన రంగాన ద్యుమణి

- డా. జి.ఎం. రామశర్మ, శతావధాని

# ఆనంద పరవళ్ళు అందాల పల్లెటూళ్ళు

# సంక్రాంతి శోభకు ఆనవాళ్లు



**తెలుగువారికి ఎంతో ముఖ్యమైన విశిష్టత గల పండుగ సంక్రాంతి. మూడు రోజులు జరుపుకునే ప్రకృతి పండుగ. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే సందర్భమే సంక్రమణంగా 'పెద్ద పండుగ'గా ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. భోగి, మకర, కనుమలతో కూడిన సంక్రాంతి పండుగ రైతుల్లో ఆనందం, పల్లెల్లో పరవశం... వెరసి తెలుగు లోగిళ్లు కోలాహలంగా, శోభాయమానంగా అలరారుతాయి. ఖగోళ, జ్యోతిశ్శాస్త్ర పరంగా ఉత్తరాయణ పుణ్యకాలం ఆరంభమయ్యే శుభఘడియల్లో పుణ్యనదులు, క్షేత్రాలు, ఆశ్రమాల్లో ధార్మిక వాతావరణం నెలకొంటుంది.**



**చిల్లర సీతారామారావు**

శ్రమజీవికి శ్రమను మరిచిపోయేటట్లు చేసి, నూతనోత్సాహాన్ని నింపుతూ ఆనందోత్సాహాలతో ముందుకు సాగడానికి ఉపకరించే సాధనాలలో పండుగలకు విశిష్ట స్థానమున్నది అటువంటి పండుగలలో సంక్రాంతి పండుగ ఒకటి. ఇది తెలుగువారి పెద్ద పండుగ. సంస్కృతి ప్రతిబింబించే పండుగ. బంధుమిత్రులతో ఆనందంగా కాలం గడిపే పండుగ. విశిష్టమైన ఈ పండుగను శ్రీనాథమహాకవి పెనుపండువ అని వర్ణించాడు. ఈ పండుగ హేమంత ఋతువులో పుష్యమాసంలో వస్తుంది. పుష్యమాసాన్ని పౌష్యలక్ష్మి అని కూడా అంటారు. ఈ మాసంలో సంక్రాంతి పండుగ నాటికి సస్యలక్ష్మి కళకళలాడుతూ ఉంటుంది. పంటలు పుష్కలంగా పండి ధాన్యం ఇళ్లకు చేరుకుంటుంది. ఇంటి లోగిళ్లు కొత్తగా వచ్చిన ధాన్యంతో అల్లుళ్లు, బంధుమిత్రులతో కళకళలాడుతూ ఉంటాయి. సంక్రాంతి పండుగకు నెల రోజుల నుంచే హడావిడి మొదలవుతుంది. ధనుర్మాసం మొదలుకొని సంక్రాంతి పండుగ వరకు తెలుగు గృహంలో రకరకాలయిన రంగు రంగుల ముగ్గులు దర్శనమిస్తాయి. సంక్రాంతి పండుగ విశిష్టత ఏమిటంటే ఆ రోజున తప్పనిసరిగా అరిసెలు వండుతారు. కొత్త బియ్యం, కొత్త బెల్లం కలిపి తయారుచేసిన అరిసె కొత్త రుచిని అందిస్తుంది.


పుష్యమాసంలో వచ్చే సంక్రాంతి పర్వం సూర్యగమనాన్ని అనుసరించి వస్తుంది. సంక్రాంతి అంటే సంక్రమణం. జ్ఞానానికి ప్రతీకగా భావించి, ఆరాధించే సూర్యభగవానుడు పన్నెండు రాశులలో ప్రతి నెల ఒకసారి మారుతుంటాడు. ఇలా రాశిలో ప్రవేశించడాన్ని సంక్రమణం అంటారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రాంతి అని పిలుస్తారు. ఈ రోజు నుంచి ఉత్తరాయణం ఆరంభమవుతుంది. ఉత్తరాయణం జ్యోతిశ్శాస్త్ర రీత్యా అమోఘమైంది. ఈ కాలం దేవతలకు ఇష్టమైనది. ఆ రోజు వైకుంఠంలో స్వర్గద్వారాలు తెరచి ఉంటా

యని పురాణాలు తెలియజేస్తున్నాయి. ఉత్తరాయణంలో దివం గతులైనవారు ఉత్తమగతులు పొందుతారని భగవద్గీత పేర్కొంది. తండ్రి నుంచి 'ఇచ్ఛామరణం' అనే వరాన్ని పొందిన భీష్ముడు, దక్షిణాయనంలో అంపశయ్యగతుడైనా, ఉత్తరా యణం వరకు వేచి ఉండి, తనువు చాలించాడు.

కర్షకులకు అత్యంతానందం కలిగించే పండుగ సంక్రాంతి. దీనిని మూడు రోజులపాటు జరుపుకుంటారు. తొలి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవ రోజు కనుమ అనే పేర్లతో పిలుచుకుంటూ ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు.

భోగి నాడు అందరూ వేకువఝామునే మేల్కొంటారు. పనికి రాని సామాన్లను, తీసుకొని వచ్చి కుప్పగా పోస్తారు. దానికి నిప్పు పెడతారు. నిప్పు అంటుకొని ఆ కుప్ప భగభగా మండుతుంది. ఆ మంటలను భోగి మంటలు అని పిలుస్తారు. భోగి మంట లను వేయడం ఒక ఆచారంగా వస్తున్నది. పీడ వదిలి పోయిందని, ఆనందంతో పెద్దలు, పిన్నలు అందరూ మంటలచుట్టూ తిరుగుతారు. మనలో ఉన్న చెడును కాల్చేయమని భోగిమంట ద్వారా వచ్చే సందేశం. భోగిమంటల తతంగం పూర్తయిన తరువాత అందరూ తలంటుస్నానం





చేస్తారు. కొత్త బట్టలు ధరిస్తారు. ఘుమఘుమలాడే వంటలు, పిండి వంటలను, బంధుమిత్రులతో కలిసి భుజిస్తారు. సాయంకాలం సమయంలో చిన్న పిల్లలకు భోగిపళ్లు పోస్తారు. పిల్లలను ఒక కుర్చీలో కూర్చోబెట్టి రేగుపళ్లు, శనగలు, చిల్లర పైసలు మున్నగునవి కలిపి పెద్దల చేత, పిల్లల తలమీద నుంచి దిగవార పోయిస్తారు. భోగిపళ్లు పోస్తూ స్త్రీలు పాటలు పాడతారు. ప్రసిద్ధమైన పాటలోని కొన్ని పంక్తులు-

"శశిముఖులార రారే
మన పసిబాలలకు భోగిపళ్లు పోయుదాము

శశిముఖులార రారే
అద్దంపు చెక్కిళ్లు ముద్దులొలుకుచుండ
దిద్దిన కస్తూరి తిలకాముపై నుండి
బంగారు నాణెములు బదరీ ఫలములు తెచ్చి

పూవులు సెనగలతో కలిపి పోయుదాము
మూడేసి దోసిళ్లు మురియుచు శిరమున
వేడుకతో పోయుదము నేడు మన పసిబాలలకు"

అనంతరం మంగళహారతి పాటలు పాడుతూ పిల్లలకు హారతులిచ్చి అక్షతలు వేసి దీవిస్తారు. భోగిపళ్లు పోయడం వల్ల పిల్లలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లుతారని, అశుభాలు, పీడలు తొలగిపోతాయని మాతృమూర్తుల ప్రగాఢ విశ్వాసం.

మకర సంక్రాంతి రోజున వేకువఝామునే లేచి తలంటు స్నానం చేసి, రాగిపాత్రలో జలాన్ని నింపి, ఆ జలంలో కొంచెం, బెల్లం, నువ్వులు, చందనం, అక్షతలు, పువ్వులు వేస్తారు. ఓం


ఘృణీ సూర్యాయ నమః శ్రీ సూర్యనారాయణ ఇతి అర్ఘ్యం సమర్పయామి అనే మంత్రాన్ని చదువుతూ అర్ఘ్యం సమర్పిస్తారు. నువ్వులు, బెల్లం, పెసరపప్పు వంటివి నైవేద్యం పెడతారు. పితృదేవతలకు తర్పణాలు విడుస్తారు. పగలంతా ఉపవాసముంటారు. పురుషులు, పిల్లలు అంతరూ కలిసి సాయం సమయాన గాలిపటాలు ఎగురవేస్తారు. మునిమాపు వేళలో శివాలయాలకు వెళ్లి శివుడిని అభిషేకిస్తారు. దీపాలు వెలిగిస్తారు. సంక్రాంతి రోజున బొమ్మల కొలువులను ఏర్పాటుచేసి ముత్తయిదువలను ఆహ్వానించి వారిని తాంబూలాదులతో సత్కరిస్తారు.

సంక్రాంతి రోజున తమ శక్త్యానుసారం దానాలు చేస్తారు. ధర్మసింధు సంక్రాంతి రోజున గావించు దానధర్మాలను విశిష్టత తెలియజేస్తూ ఇలా పేర్కొన్నది.

"సంక్రాంతే యాని దత్తాని హవ్య కవ్యానిదాతృభిః
తాని నిత్యం దద్యాతర్క పునర్జన్మ జన్మని"

సంక్రాంతి రోజున దాన ధర్మాలను ఎవరు ఎక్కువగా చేస్తారో, అవన్నీ దానశీలురకు జన్మ జన్మలలోనూ లభిస్తాయని ధర్మసిందు పేర్కొన్నది. గుమ్మడికాయ, నువ్వులు, బెల్లం, పాయసం, కాంస్య పాత్ర, విసనకర్ర, ధాన్యం, పండ్లు, వస్త్రాలు మున్నగువాటిని దానం చేయడం వల్ల ఉత్తమఫలాలు ప్రాప్తిస్తాయి. స్త్రీలు పసుపు, కుంకుమ, సుగంధద్రవ్యాలు, నువ్వులు, వెన్న మున్నగు వాటిని దానం చేయడం వల్ల మరుసటి జన్మలో సకల సంపదలు, సౌభాగ్యాలు ప్రాప్తిస్తాయని పేర్కొన్నది.

సంక్రాంతి మరుసటి రోజు కనుమ. ఈ రోజున గ్రామదేవతను ఆరాధిస్తారు. పెద్దయెత్తున జాతరలు నిర్వహిస్తారు. సేద్యానికి సహకరించే పశువులను గౌరవిస్తారు. పశువుల కొట్టాలను శుభ్రపరచి, మామిడి ఆకుల తోరణాలను కడతారు. పశువులను శుభ్రంగా కడుగుతారు. కొమ్ములకు, నుదుటన పసుపు రాస్తారు. తర్వాత కుంకుమ తిలకం దిద్దుతారు. కొమ్ములకు చిరుగంటలు, పూసలు కడతారు. మెడలో పూలమాలలు వేస్తారు. కాళ్లకు పూలదండలు, పూసలదండలు అలంకరిస్తారు. పశువుల కొట్టంలోనే పొంగలిని వండుతారు. ఆ పొంగలిని పశువులకు నైవేద్యం పెడతారు. కొంత పొంగలిని తీసుకొని పొలంలో జల్లుతారు. అలా చల్లడం వల్ల పంట అత్యధికంగా వస్తుందని ఒక నమ్మకం. ఎర్ర గుమ్మడికాయను దిష్టితీసి పగలకొడతారు. తమకు అత్యంత ప్రయోజనకారి అయిన





గోగణాన్ని శ్రద్ధాభక్తులతో పూజలు, తమ కృతజ్ఞతాభావాన్ని వెల్లడించుకుంటారు రైతులు. కనుమ నాడు మినుము కొరకాలి అని శాకాహారులు గారెలు, ఆవడలు చేసుకుని తింటారు. స్త్రీలు కనుమ నాడు రథం ముగ్గు వేస్తారు. దానిని ముక్కనుమ నాడు ముగ్గుకర్రతో ఈడ్చేస్తారు. కొన్ని ప్రాంతాలలో ముక్కనుమను జరుపుకొనే ఆచారమున్నది. ఆ రోజు సావిత్రిగౌరీదేవిని పూజిస్తారు.

సంక్రాంతి పండుగ రోజులు సరదా రోజులు. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల నాట్య విన్యాసాలు, రంగురంగుల ముగ్గులు, భోగిమంటలు, ఘుమఘుమలాడే వంటలు, పిండి వంటలు, పసందైన పాయసం, గాలిపటాలు ఎగురవేయడం, కోడిపందేలు, పొట్టేళ్ల పందేలు మున్నగువాటితో సంక్రాంతి రోజులు సరదాగా గడిచిపోతాయి. పట్టణాలలో కన్నా గ్రామీణ ప్రాంతాలలో ఈ పండుగను సరదాగా, సంబరంగా జరుపుకుంటారు. ■



## పండితులు..ప్రముఖుల సమక్షంలో మహాద్భుతంగా

# దర్శనమ్ ఏకవింశతితమ వార్షికోత్సవం అవధాన సహస్రఫణికి గురుసత్కారం

**శృంగేరి జగద్గురువుల దివ్యాశీస్సులతో ... కన్నుల పండువగా 'దర్శనమ్' 21వ వార్షికోత్సవం.. హృదయంగమంగా 'గురుసత్కారం'... భోజరాజు దర్బార్ దర్పాన్ని, రాయలనాటి 'భువన విజయ' వైభవాన్ని తలపుల్లోకి తెచ్చిన మహోత్సవం! సంస్కృతాంధ్ర కవిపండితులు, అవధాన కవిదిగ్గజాలు, పాలక ప్రతినిధుల అపూర్వ సంగమం.. ఎటు చూసినా తెలుగుదనం.. అణువణువునా భారతీయం.. పులకించిన రవీంద్రభారతి.. అమృత ఆశీస్సులు కురిపించిన 'అవధాన సరస్వతి'.. 'ధార్మిక వరేణ్య' బిరుద ప్రదానం, పల్లకిసేవ, స్వర్ణకంకణ ధారణ, పాదపూజ, పుష్పాభిషేకం, ఘన సత్కారంతో పులకిత గమకిత గాత్రుడైన 'అవధాన సహస్రఫణి', 'అనంత' విద్వన్మణి బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి.. అపూర్వం! అద్భుతం! అజరామరం! అంటూ సభాసదుల కరతాళ ధ్వనులు.. ఆకాశం నుంచి దివ్యప్రభలు.**

'దర్శనమ్' 21 వ వార్షికోత్సవం సంప్రదాయానికి ప్రతీకగా, సంస్కృతికి వేదికగా, సారస్వతానికి పల్లకిగా, సనాతనధర్మానికి భూమికగా, ఆద్యంతం ఆనందభరితంగా, దేదీప్యమానంగా, దివ్యప్రబంధంలా సాగింది. రవీంద్రభారతి కవీంద్రభారతిగా మారింది. ఇంతటి క్రమశిక్షణగా సాగే సభలు చాలా అరుదుగా వుంటాయని బహు ప్రశంసలు పొందింది. సభా ప్రణాళిక.. అంటే.. ఇదీ.. అనీ.. కితాబులు దక్కించుకుంది.

బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మకు ఘన సత్కారం జరుగబోతోందనే వార్తలు పొక్కగానే అభిమాన జనసందోహం నిర్ణీత సమయం కంటే ముందుగానే రవీంద్రభారతి ప్రాంగణా నికి చేరుకుంది. అప్పటికే ముస్తాబైన పల్లకీ అవధానిగారి కోసం వేయికళ్ళతో ఎదురుచూస్తోంది. అనుకున్న ముహూర్తం ఆగమించగానే శుభశకునంలో ఉత్సవం జయ మంగళతూర్య రావాలతో శుభారంభమైంది. 'అవధాన సహస్రఫణి' నాగఫణిని సతీసమేతంగా పల్లకిపై కూర్చుండబెట్టి, జయ జయధ్వానాలతో, మహిళామణుల శుభమంగళ హారతులతో, పూర్ణకుంభ స్వాగత శుభ వచనములతో ఊరేగింపుగా ఉత్సవ వేదికపైకి

తీసుకువచ్చారు. అప్పటికే రవీంద్రభారతి సభాస్థలి కిక్కిరిసిన ప్రేక్షకులతో కిటకిటలాడిపోయింది. అతిరథ మహారథులెందరో వరుసగా వచ్చి చేరారు.

అప్పటివరకూ మరుమాముల శశిధరశర్మ బృందం అందించిన భక్తిసంగీతం వేదికను నాదమయం చేసింది. ముందుగా 'అవధాన సరస్వతి' వేదికను అలంకరించింది. నాగఫణిశర్మ సతీసమేతంగా ఉత్సవరంగం పైకి రాగానే జయహో! జయహో! అంటూ సభాసదులు ఘనస్వాగతం పలుకుతూ జేజేలు కొట్టారు. ఆ జేగంటలు జయధ్వనులై మిన్నుముట్టాయి.

ఒక ప్రక్క జ్యోతి ప్రజ్వలన జరుగుతూ వుండగా, మరొక పక్క మంగళ నాదములు వినిపిస్తూ వుండగా, వెనుక నుంచి శంఖధ్వని శంకరుని కంఠధ్వని వలె శుభ శకునములు పలికింది. ఆ పిమ్మట వినిపించిన వేదస్వస్తి అంతటా మంత్రమయం చేసింది. శృంగపురాధీశ్వరీ శారదే... కీర్తన కల్యాణి రాగంలో కమనీయంగా సభలో శుభ రావమై ప్రతిధ్వనించింది. ఈ గీతికను సుమధురంగా పలికిన సర్వజ్ఞ సువిధకు సర్వుల ఆశీస్సులు సంపూర్ణంగా అందాయి.

'గురువందనం' పాదపూజతో శుభారంభమైంది. శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖరభారతీస్వామివారి సందేశం అనుగ్రహభాషణంగా తొలి ఆశీస్సులు అందించింది. తొలుత బ్రహ్మశ్రీ దోర్బల ప్రభాకరశర్మ దేవభాషలో స్వాగత పత్రం సమర్పించారు. పిమ్మట 'దర్శనమ్' పత్రిక సంపాదకులు, కార్యనిర్వాహకులు మరుమాముల వెంకటరమణశర్మ తమ శుభ సంకల్పాన్ని, తమ జయ ప్రయాణాన్ని వేదికకు సభక్తికంగా వివరించారు. 21 వసంతాల 'దర్శనమ్' ప్రస్థానంపై చూపించిన లఘుచిత్రం అందరినీ విశేషంగా ఆకర్షించింది.

మైసూరు అవధూత దత్తపీఠం అధిపతి శ్రీ గణపతి సచ్చిదానందస్వామి సందేశంలో నాగఫణిశర్మపై తమ ఆశీస్సులను అద్భుతరీతిన అందించారు. 'దర్శనమ్' పత్రికకు అమృతప్రాయమైన అభినందనపూర్వక ఆశీస్సులు అనుగ్రహించారు. కుర్తాళ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతిస్వామివారు అందించిన ఆశీస్సులు విశేషంగా నిలిచాయి. బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మతో తమకు పూర్వాశ్రమం















నుంచి పెనవేసుకున్న ఆత్మీయ అనుబంధాన్ని తలుచు కుంటూనే, కవిగారి అవధాన ప్రజ్ఞను, సారస్వత ప్రతిభను, ప్రభను శుశబ్ద శోభతో స్వామివారు ప్రశంసించారు. ఈ దృశ్యమాలిక సుమధుర పద్యమాలికగా సాగింది. శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి, శ్రీశ్రీశ్రీ విశ్వప్రసన్నతీర్థ స్వామివార్ల అనుగ్రహభాషణలు సుప్రసన్నంగా వీనుల విందు చేశాయి, కన్నుల వెన్నెలలు కురిపించాయి.

ఈ దృశ్య, శ్రవ్య సందేశాల అనంతరం 'గురువందనం' ఉత్సవం మరింత శోభాయమానంగా, మహిమాన్వితంగా సాగింది. మంత్రివర్యులు, అవధానులు, కవిపండితులు, కులపతులు, హితులు తోడు నిల్వగా మరుమాముల వెంకటరమణశర్మ అపూర్వ రీతిలో క్రతువును నిర్వహించారు.

'అవధాన శకపురుష-నాగఫణి సహస్రశీర్ష' ప్రత్యేక సంచికను పెద్దలందరూ కలిసి ఆవిష్కరించారు. బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ జీవిత, కవితా జీవిత దృశ్యమాలిక ప్రదర్శించారు. ఇది దృశ్య కావ్యంగా, దివ్య భవ్య శ్రవ్యంగా ఆహుతులకు అమిత ఆకర్షణను అందించింది. పన్నెండు రకాల వస్తు వైవిధ్య ములతో సత్కార సర్వస్వం సంప్రదాయసిద్ధంగా సమర్పించారు. మాడుగులవారికి సువర్ణ కంకణ ధారణ, 'ధార్మిక వరేణ్య' బిరుద ప్రదానం సనాతనధర్మ బద్ధంగా అందించారు. పుష్పాభిషేకం నిర్వహించి, వివిధ దేవాలయాలు, పీఠాల ప్రసాదాలు సమర్పించారు. వేదమాతను అర్చించినట్లు ఈ పుణ్యక్రతువు సాగింది. చూపరుల జన్మ ధన్యమైంది.

అతిధులుగా వచ్చిన మంత్రివరేణ్యులంతా సభ జరిగిన తీరును బహుధా ప్రశంసించారు. మరుమాముల వెంకటరమణ శర్మకు అద్భుతమైన అభినందనలు అందించారు. బ్రహ్మశ్రీ







మాడుగుల నాగఫణిశర్మగారిని సత్కరించుకోవడమంటే సాక్షాత్తు అవధాన సరస్వతిని అర్చించినట్లుగా భావించారు. తెలుగు భాషామతల్లిని పూజించినట్లుగా అభివర్ణించారు. నాగఫణిశర్మని దశాబ్దాల నుంచి తమ గురువరేణ్యులుగా గౌరవిస్తున్నామని పలికారు. కవిగారితో తమకున్న  ఆత్మీయ అనురాగ బంధాన్ని పలుమార్లు తలుచుకుకొని పులకించారు.

కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతీకగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక ప్రసంగం చేసి తమ గౌరవాభిమానాలను చాటుకున్నారు. తెలంగాణ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు తమ అభినందనలను, తమ భాషాప్రేమను, నాగఫణిపై వుండే గౌరవాన్ని విశేష రీతిలో ఆవిష్కరించారు. పూర్వ గవర్నర్, పూర్వ కేంద్రమంత్రి దత్తాత్రేయ... నాగఫణిశర్మ అవధాన ప్రజ్ఞను సోదాహరణంగా వివరించడమే కాక, తమ చిరకాల బంధాన్ని గుర్తుచేసుకొని మురిసిపోయారు. బిజెపి తెలంగాణ అధ్యక్షులు రామచంద్రరావు, పూర్వ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వెలుదండ నిత్యానందరావు, సంస్కృతాంధ్ర పండితులు మహామహోపాధ్యాయ దోర్బల ప్రభాకర శర్మ, బంగారయ్యశర్మ, సీనియర్ పాత్రికేయులు, కొప్పరపు కవుల మనుమడు మాశర్మ, బగళాముఖి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, అమెరికా నుంచి విచ్చేసిన వెలగపూడి ప్రకాశరావు, అవధాన విద్యా వికాస పరిషత్ వ్యవస్థాపకులు మరుమాముల దత్తాత్రేయ శర్మ, రాచర్ల









రవిచంద్ర శర్మ, జ్యోతిష పండితులు శంకరమంచి రామకృష్ణ శాస్త్రి, ధార్మికవేత్త తేలు కుంట్ల రమేష్ గుప్తా, తదితరులు ఈ వేడుకలో పాల్గొని తమ భక్తిని, అనుబంధాన్ని చాటుకున్నారు. మడిపల్లి దక్షిణామూర్తి వ్యాఖ్యానంతో సభ రసరమ్యంగా జరిగింది.

ఉప కులపతులు ఆచార్య రాణి సదాశివమూర్తి, మహామహోపాధ్యాయ ఆచార్య హరేకృష్ణ సప్తతి సంస్కృతభాషలో మాడుగుల నాగఫణిశర్మ శేముషిని విశేషించి కీర్తించారు. సుశ్లోకములతో శ్లాఘించారు. 'వేదకవి' జొన్నవిత్తుల రామ లింగేశ్వరరావు తనదైన విధానంలో మాడుగులవారి ప్రతిభా వైభవాలను వర్ణించిన తీరు పరమాద్భుతం. మహాకవి వాల్మీకి, జగద్గురు ఆదిశంకరాచార్యుల ప్రభావం ఆధునిక కాలంలో ఎంతటి ప్రతిభా ప్రభగా ప్రభవిస్తుందో చూడాలంటే నాగఫణిశర్మ కవిత్వంలో దర్శనమౌతుందని జొన్నవిత్తులవారు వ్యాఖ్యానించారు. శతావధాని ఆముదాల మురళి నాగఫణి 'శ్రీవాణి'ని పద్య కుసుమాలతో పూజించి ఆనందభరితులను చేశారు. తిరుపతి వేంకటకవులు, కొప్పరపు కవుల అవధాన వారసత్వ మహత్వాన్ని మాడుగుల నాగఫణి ఎంతటి రసాత్మకంగా కొనసాగిస్తున్నారో కొప్పరపు కవుల మనుమడు మాశర్మ వివరించారు.

ఇవన్నీ ఒకఎత్తు! మరో మహాసహస్రావధాని 'పద్మశ్రీ' గరికిపాటి నరసింహారావు చేసిన ప్రసంగం మరోఎత్తు! నేటి కాలంలో అవధానాలకు రాజయోగం పట్టించినవారు నాగఫణిశర్మ అని చెబుతూ, వారిద్దరి అనుబంధాన్ని, తనపై నాగఫణిశర్మ ప్రభావాన్ని, అవధాన యవనికలో మాడుగులవారి పతాకను ప్రస్తావిస్తూ, అనేక అవధాన పద్యాలను సందర్భోచితంగా ప్రకటిస్తూ గరికిపాటిగారు కావించిన ప్రసంగం రసగంగాధరం!

నేటి పెళ్లికొడుకు, కావ్యనాయకుడు, 'పద్మశ్రీ' శోభితుడు బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ తన ప్రతిస్పందనను ప్రతిపద మధురంగా అందించారు. ఈ వేడుక వేదికలో భార్యామణి ఒకవైపు- మాతృదేవత మరోవైపు పరివేష్టులు కాగా, పిల్లలు, మనువలు పాదపద్మముల చెంత భక్తితో నిలువడం సనాతన ధర్మ ఆచరణకు అద్దం పట్టింది. అల్లుళ్ళు, బంధువులు వెనుక నిలబడి తిలకించి పులకించారు. ఈ సభా నిర్వహణలో అల్లుడు రాజీవ్ భరద్వాజ్ పాత్ర వెలకట్టలేనిది. వరుసకు అల్లుడే అయినా కన్నకొడుకు కంటే ఎక్కువ బాధ్యతను పోషించాడు.

దర్శనమ్ సంపాదక మండలి సభ్యుడు అష్టకాల రామ్మోహన్, మరుమాముల రామచంద్రమూర్తి, ఆదరాసుపల్లి శశిధర్‌లతో సహా దర్శనమ్ పరివారం సభ్యులు మరుమాముల నటరాజ శర్మ, పండరి సంతోష్‌కుమార్, కాసుల చంద్రశేఖర శర్మ, సదాశివ శర్మ, రఘురామ శర్మ పాల్గొన్నారు.

వెరసి, 'దర్శనమ్ ' పత్రిక నేడు నిర్వహించిన, 21 ఏళ్ళుగా నిర్వహిస్తున్న సభలు సనాతన హైందవధర్మ ప్రభలు! "సంభవం.. నీకే సంభవం.." అంటూ.. నిర్వాహకుడు మరుమాముల వెంకటరమణశర్మను అందరూ అభినందనలతో ముంచెత్తుతున్నారు. ఇటువంటివారికి, ఇటువంటి వాటికి మనమంతా అండగా నిలవాలి, భరతమాత మెడలో పూదండలు వెయ్యాలి.

**- మా శర్మ**
సీనియర్ పాత్రికేయుడు

# అవధాన దర్శనమ్
## నెలనెలా సాహితీవెన్నెల
### నల్లాన్ చక్రవర్తుల సాహిత్ అష్టావధానంతో శ్రీకారం



భారతీయ సనాతన ధర్మ పరిరక్షణకు బద్ధకంకణులై నిరంతరం శ్రమిస్తున్న వారికి ఒక ఆలంబన అవధానం. వేద, పురాణ, ఇతిహాస దర్శన, వివిధ శాస్త్ర సమాహారమై, అగ్నిసూక్తం మొదలు కృత్రిమ మేధ వరకు సమస్త విషయాలను ఛందోబద్ధం గావించే మహత్తమ ప్రక్రియ అవధానం.

ఖరగ్‌పూర్ ఐఐటీలో ఎంటెక్ చదువుతున్న విద్యార్థి సాంకేతిక కొలమానాలతో విరాజిల్లే పద్యాన్ని ఉపాసించి, దాని ఆలంబన చేసుకొని, అకుంఠిత దీక్షతో అష్టావధానసాధన చేస్తే ప్రత్యక్షమయ్యే రూపం పేరు నల్లాన్ చక్రవర్తుల సాహిత్.

శృంగేరి జగద్గురువుల ధర్మవిజయయాత్ర సందర్భంలో భాగ్యనగరంలో దర్శనమ్ ఆధ్యాత్మిక మాసపత్రిక కార్యాలయంలో ఒక ఆధ్యాత్మిక గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఆ పుస్తకాల ఒడిలో దర్శనమ్ మాసపత్రిక వారు నెల నెలా అవధానం కార్యక్రమానికి జగద్గురువులతో ఆశీస్సులతో శ్రీకారం చుట్టారు.

మొట్టమొదటి అవధానం గత నెల 14న జరిగింది. మరుమాముల శశిధర శర్మ, చి. చిన్మయి గాత్ర కచేరితో కార్యక్రమం శుభారంభమైంది. భక్తి పరవశులై వారు గానం చేస్తుంటే ఆ ప్రాంగణం వేదమంత్ర పునీతమైన యజ్ఞవాటికలా మారిపోయింది. సరస్వతీదేవి, శంకరాచార్యులు ఉభయ జగద్గురువుల చిత్రపటాలకు దీపారాధన చేసి పుష్పాంజలి ఘటించడంతో కార్యక్రమానికి ఓంకారం పలికినట్లయింది. మరుమాముల వెంకటరమణ శర్మ దర్శనమ్ పత్రిక కార్యక్రమాలను గురించి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖరభారతీ స్వామివారి ఆశీస్సులతో ప్రారంభిస్తున్న నెలనెలా అవధానం కార్యక్రమం గురించి పరిచయ ప్రసంగం చేశారు. కార్యక్రమానికి విశిష్ట అవధాన సభా నిర్వహణ బాధ్యతను అవధాన విద్యా వికాస పరిషత్ వ్యవస్థాపకులు మరుమాముల దత్తాత్రేయ శర్మకి అప్పగించారు. వారు నాటి సభకు అతిథులైన సంగనభట్ల నరసయ్యను, శతావధాన పంచానన జిఎం రామశర్మను, అవధాన సంచాలకులు, కళారత్న ఆముదాల మురళిని, అవధాని నల్లాన్ చక్రవర్తుల సాహిత్‌ను,



ఆముదాల మురళి

ప్రాశ్నిక బృందాన్ని వేదికకు ఆహ్వానించి పరిచయ ప్రసంగం చేశారు.

అనంతరం అవధాన సంచాలకులు శతవధాని ఆముదాల మురళి- అవధాన విద్యా వికాస పరిషత్ ద్వారా తయారైన అవధానుల వివరాలు, పూర్వావధానుల పరిచయం, అవధాని పరిచయం చేసి అవధానిని అవధానం ప్రారంభించమన్నారు.

హయగ్రీవ ప్రార్థన, వినాయక-శారదాస్తుతులు చేసి తనకు పద్యవిద్య నేర్పిన గురువులు అన్నమరాజు ప్రభాకరరావుగారిని, పద్మశ్రీ పురస్కృతులు ఆశావాది ప్రకాశరావుగారిని స్మరించారు. అవధాన విద్యా వికాస పరిషత్ ద్వారా అవధాన రంగంలోకి ప్రవేశించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. 'మురళి వంటివారు మురళిగారు' అంటూ సంచాలకులను ప్రశంసిస్తూ చెప్పిన పద్యం గురుశిష్య బంధంలోని ఆత్మీయతను ఆవిష్కరించి విస్తృత వ్యాప్తికి నోచుకొంది.


అవధానికి పాండిత్యం, ఆత్మవిశ్వాసం ఎంత అవసరమో కృతజ్ఞత, వినయం అంతే అవసరం. తనకు వ్యాకరణం బోధిస్తున్న శతావధాని పాలపర్తి శ్యామలానంద ప్రసాద్‌గారికి నమస్కరించడం ద్వారా అవధాని కృతజ్ఞతని ప్రకటించారు. అవధానం నిషిద్ధాక్షరితో మొదలైంది. నిషిద్ధాక్షరి ప్రాశ్నికులు అష్టావధాని, సంస్కృత పండితులు ముత్యంపేట గౌరీశంకర శర్మ. అవధాన విద్య గొప్పతనాన్ని వర్ణించమన్నారు. నిషిద్ధాక్షరి నువ్వా-నేనా అన్నట్లు సాగింది. రెండు పాదాలు నిషేధంతోను, మిగిలిన రెండు పాదాలు నిర్నిషేధంగాను కంద పద్యం సొగసుగా పూర్తయింది. అది-

**వాణీ పూజాకాంక్షా**
**ధ్యాన స్వాదుతపదవిగనగు పద్యంబే**
**ఆ నవనీతమ్మిడు నవ**
**ధానమ్ముల జరిపెనేడు దర్శనమెలమిన్**



పద్యం సరస్వతిని పూజించాలనే కోరికను ధ్యానంగా మార్చే అవభవయోగ్యమైన పదవి. పద్యం అప్పుడే చిలికి తీసిన వెన్నవంటి స్వాదుభావాన్ని కలిగిస్తుందన్న దార్శనికతతో దర్శనమ్ మాసపత్రిక అవధానాలను నిర్వహిస్తున్నదని పిండితార్థం. రూపకాలంకార భాసురమైన పద్యం నిషిద్ధాక్షరిలో కుంటుపడని శైలిలో నడవడం అద్భుతం. ఇటువంటి పద్యాలను చూసే అవధానాన్ని జగదాశ్చర్యకర క్రీడగా పెద్దలు పేర్కొని ఉంటారు. స్వాదు మీద తసిల్ ప్రయోగం అవధాని వ్యాకరణాభినివేశాన్ని ద్యోతకం చేయగా పద్యాన్ని నవనీతంతో పోల్చడం వల్ల పద్యం నిత్యనూతనత్వాన్ని ప్రకటించారు అవధాని.

'రాముని పుత్రునిన్ దునిమె లక్ష్మణుడున్ సమరాంగ ణమ్మునన్' అని అష్టకాల విద్యాచరణ్ సమస్యనిచ్చారు. రాముని పుత్రుడు రాముని పుత్రుడైతే సమస్య సమస్యగానే మిగిలిపోతుంది. లక్ష్మణుడు యుద్ధంలో సంహరించిన వారిలో ఎవరో ఒకరు 'రాముని పుత్రుడు' పదంలో సమన్వయించాలి. 'మునిపుత్రునిన్ దునిమె' అని విరుచుకోవడానికి అవకాశం ఉన్నా, లక్ష్మణుడు సంహరించిన వారిలో మునిపుత్రుడెవరో నిరూపించగలగాలి. లేకపోతే అనవయం కుదరదు. లోకప్రసిద్ధంగా లక్ష్మణుడు ఇంద్రజిత్తును సంహరించారు. ఇంద్రజిత్తు రావణుని కుమారుడు. రాముని రావణునిగా



మార్చాలి. అలా ఎలా? అంటే రామ శబ్దానికి దశరథుని కుమారుడైన రాముడని మాత్రమే కాక ఆనందింపజేయువాడని (రమ్=క్రీడాయాం) కూడా అర్థమున్నది. రావణుడు ఎవరిని ఆనందింపజేస్తాడంటే రాక్షసుల హృదయాలను, ఇప్పుడు రాముని అన్న పదానికి 'దైతహృత్' అన్న పూర్వపదాన్ని జోడిస్తే రాముని పుత్రుడు కాస్తా దైత్యహృద్రాముని పుత్రుడై ఇంద్రజిత్తుగా మారిపోతాడు. అప్పుడు సమస్యలో ఉన్న వైరుధ్యం తొలగిపోతుంది. రాక్షస శబ్దానికి నిశాచర, యాతుధాన, క్రవ్యాద, అసుర, పుణ్యజన, సురవైరి మొదలగు పర్యాయ పదాలుండగా దితి కొడుకులన్న అర్థాన్నిచ్చే దైత్య శబ్దాన్ని తీసుకోవడానికి కారణం ఛందస్సు. సమస్య ఉత్పలమాలలో ఇచ్చారు కనుక తృతీయ పాదాంత గణాలకు సరిపోయే గురులఘు విన్యాసం గల పదాల్ని ఎన్నుకొని 'రాముని'తో సమసింపజేయాలి. సమర్థః పదవిధిః (అర్థవంతములైన పదముల కలయిక) అన్న సూత్రాన్ని మరువరాదు.

సమన్వయం కుదిరే సమాస నిర్మాణం స్ఫురించిన తర్వాత సాధారణంగా పై మూడు పాదాలను 'దైత్యహృద్రాముని' అనగా రావణుని విశేషణాలతో నింపితే సరిపోతుంది. ఇంత చర్చ అవధాని హృదయంలో జరుగుతూ ఉంటుంది, మధ్య రంగి సత్యనారాయణగారి అప్రస్తుత ప్రసంగం ఎలాగూ ఉంది. వారు సరస సంభాషణాచతురులే కాదు, లోతైన శాస్త్ర పాండిత్య మండనులు కూడా. వారి అప్రస్తుతం హాస్యరసస్ఫోరకం మాత్రమే కాదు, శాస్త్ర నిర్దిష్ట విషయ పరివ్యాప్తం కూడా. ఆ ప్రసంగానికి సమాధానం చెబుతూనే చిరంజీవి సాహిత్ రావణుని విశేషణాలతో కాకుండా రాముని విశేషణాలతో పద్యం మొదలుపెట్టాడు. దారి తప్పుతాడేమోనన్న భ్రమను కల్పించాడు. కానీ కృత పరిశ్రముడైన సాహిత్ 'ఇంద్రజిత్' సంహార ఘట్టంలో లక్ష్మణుని ప్రతిజ్ఞను ఉటంకిస్తూ తన హృదయం రామాంకితమైనదే కాని రావణ స్ఫురణాలవాలం కాదని పద్యం ద్వారా ప్రకటించాడు. పూరణ ఇలా ఉంది.

**రాముఁడు సత్యమందు నచలమ్ముగ నిష్ఠితుఁడేని, యంబుద**
**శ్యాముడు పౌరుషాన నసహాయ విశారదుఁడేని, సద్గుణా**
**రాముడు రాముఁడేని శిఖి రావణి జంపుతయంచు దైత్యహృ**
**ద్రాముని పుత్రునిన్ దునిమె లక్ష్మణుఁడున్ సమరాంగణంబునన్**

ఈ పద్యం ఏ మహాకవి రామాయణాంతర్గతమని ప్రశ్న ఉదయించక మానదు. కమ్మచ్చులో తీగసాగినట్లున్న ఈ పద్యంలో రాముడు సద్యమందు నిష్ఠగలవాడు, ఎన్ని తుఫానులు వచ్చినా కొండవలే కదలకుండా ఉండేవాడు, పౌరుషంలో సద్గుణాల్లో సాటిలేనివాడు, రాముడు నిజంగా రాముడైతే- రాముడు రాముడుగాక మరేమవుతాడు? ఇందులో



మొదటి రాముడు కరచరణాద్యవయవాలతో కనిపిస్తున్న దశరథుని పుత్రుడు, రెండవ రాముడు యోగిజన హృదయాలలో సచ్చిదానంద స్వరూపమై వెలుగొందుచున్న పరబ్రహ్మస్వరూపం. శ్రీమన్నారాయణుని అవతారం. ఈ రహస్యం ప్రతిజ్ఞ చేస్తున్న లక్ష్మణునికి తెలుసు, ఆకాశంలో నిలిచి గగనం గగనాకారం అన్నట్లు జరుగుతున్న రామరావణ యుద్ధాన్ని చూస్తున్న అల్లుతున్న సాహిత్‌కు కూడా తెలుసు. శిఖి అంటే నెమలి కాదు బాణం అని ప్రకరణార్థం, రావణి అంటే రావణుని కుమారుడు-ఇంద్రజిత్తు. నిష్ఠితుడేని, విశారదుడేని, రాముడేని అన్న పదాలలోని ప్రత్యయం రాముని గుణ, పరాక్రమ, అవతార తత్త్వములకు ప్రత్యయంగా నిలుస్తున్నది. రాముడు, అంబుదశ్యాముడు, సద్గుణారాముడు పదాలు అవతార, ఆకార, శీలాలను ప్రకటించి ఆహ్లాదకరానుప్రాసతో శ్రోతలను ఆకట్టుకొన్నాయి. స్ఫురణ కలగాలి, ప్రణాళిక ఉండాలి, భాషాపాటవం కావాలి, ప్రయోగ విజ్ఞానంతో పాటు వివేచన ఉండాలి, ఛందోవ్యాకరణాలంకారాలెలాగూ తెలిసి ఉండాలి. ఇది సమస్యాపూరణకు పూర్వోత్తరరంగం. పూర్వోత్తరంగాల పరిపుష్టి సాహిత్‌లో ఉన్న విషయం ఈ పూరణ స్పష్టం చేస్తున్నది.

అష్టావధాని చిరంజీవి సంకీర్త్, ధర్మ, కర్మ, మర్మ, శర్మ అన్న పదాలనిచ్చి శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ స్వాములవారి ధర్మవిజయయాత్రను వర్ణించమని కోరారు. ఈ సందర్భంలో రంగి సత్యనారాయణగారు ఆ పదాలను 'ము' ప్రత్యయలోపంలో ఇవ్వడాన్ని గూర్చి ప్రశంసించారు. 'ము' ప్రత్యయం లేకపోవడం వల్ల వాటిని సమాసాంతర్గతంగా

ప్రయోగించే వీలున్నదన్నదే వారి అభిమతం. ఈ సందర్భంగా జరిగిన చర్చలో కర్మ మర్మాన్ని తెలుసుకొని ధర్మబద్ధంగా ఆచరిస్తే అది లోకశర్మదమౌతుందన్న అభిప్రాయం వెలువడింది. అవధాని చెప్పిన పద్యం చూద్దాం.

**ధర్మము నిల్పుటే స్వగత ధర్మముగా విజయాటనమ్ములన్**
**కర్మధరిత్రిలో జనుల కర్మము నెల్ల నశింపజేసి సం**
**శర్మమొసంగు విశ్వగురు సన్నిధి పొందిన యంత శాస్త్రపున్**
**మర్మములెల్ల విచ్చుకొని మా జననమ్ము తరించుగావుతన్**

ఈ సందర్భంలో 'స్వగత' పదాన్ని గూర్చి సంచాలకుల వారు ప్రస్తావిస్తూ సజాతీయ, విజాతీయ, స్వగత భేదములు అని వేదాంత శాస్త్రంలో ఉన్నాయని ఆ పదాన్ని ఇక్కడ స్వగత ధర్మముగా ప్రయోగించడం మిగుల ఔచిత్యవంతంగా ఉందన్నారు. జి.ఎం. రామశర్మ 'విజయాటనమ్ములన్' లోన అటన శబ్ద ప్రయోగాన్ని గూర్చి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. సచ్ఛర్మ అని అవధాని ప్రయోగించగా, రామశర్మ దానిని సంశర్మగా సవరించారు. జగద్గురువులను విశ్వగురువులుగా సంభావించడం వారి సన్నిధి చేరినంత మాత్రంలోనే గహనమైన శాస్త్ర రహస్యాలన్నీ అర్థమై జన్మ తరిస్తుంది అని అవధాని పూరించారు. దీపాన్ని వెలిగించిన తర్వాత గదిలోని చీకటిని కర్ర పట్టుకొని తరుమవలసిన అవసరం లేదు, దానంతట అదే తొలగిపోతుంది. జగద్గురువుల సన్నిధానం అటువంటిదని అవధాని అభిప్రాయం. 'విజయాటన' శబ్ద చర్చ సందర్భంలో సంచాలకులు తనను తాను జయించడం జయమని, ఇతరులను జయించడం విజయమని, తమను తాము జయించిన జగద్గురువులు లోకంలో గాడితప్పుతున్న ధర్మాన్ని నిలబెట్టడం కోసం చేసే యాత్రకే ధర్మవిజయయాత్రని తెలియజేశారు. జయవిజయులను దాటిన తర్వాత స్వామి సన్నిధానం ఉంటుందని గుర్తు చేశారు. ధర్మరాజు స్వీయనిగ్రహణ కలిగి శత్రునిగ్రహణ గావించాడు. కనుక వ్యాసులవారు మహాభారతానికి జయమని 'పేరు పెట్టారని' గుర్తు చేశారు.

అటుపై మంకాల లక్ష్మీమానస శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామివారు, శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ స్వామివారిపై చూపిన వాత్సల్యాన్ని వర్ణించమని కోరగా అవధాని సాహిత్...

**రాముంజూచిన యట్లు కౌశికుడు సూర్య స్వామి తన్మారుతిన్**
**శ్యామాంగున్ బలరాముఁ జూచిన విధిన్ సాందీపని స్వామియున్**
**నామాకారము దాల్చి యొక్కటదె ద్వంద్వంబట్లు కన్పించు నా**
**నీ మూలంబది యొక్కటే యనియనెన్ శ్రీ భారతీతీర్థులే**

మహాస్వామి భారతీతీర్థుల వారికి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ స్వామి యందు పుత్ర నిర్విశేష వాత్సల్యం కలదు. అట్టిది రాముని పట్ల వసిష్ఠునికి, మారుతి పట్ల సూర్యునికి, శ్రీకృష్ణ బలరాముల పట్ల సాందీపని మహర్షికి కల వాత్సల్యం వంటిది. వారు నామరూపాత్మకంగా చూచినప్పుడు మాత్రమే గురు శిష్యులుగా కనిపిస్తారు. ఉపాధులకు ఉపహిత చైతన్యంగా గ్రహించినప్పుడు ద్వంద్వములు వీడిపోయి అన్నిటికీ మూలమైన ఒకే అద్వైతతత్త్వము గోచరించుచున్నది. మహాసన్నిధానం వారు తమ శిష్యులైన విధుశేఖర భారతితో నాయనా! నీకు, నాకు భేదం ఉపాధి దృష్ట్యా కలిగినదే తప్ప, వాస్తవంగా లేదు. అనగా గురుశిష్యుల బంధానికి వ్యావహారిక సత్తా మాత్రమే కలదు కానీ పారమార్థిక సత్తా లేదు. అట్టిదే ఈ స్థావరజంగమాత్మకమైన నామరూప జగత్తు కూడా అని బోధించారు. ఇది అవధాని పద్యంలో నిబద్ధించిన భావం. అద్వైతాన్ని ప్రతిపాదించే పీఠానికి అధిపతియైనవారు సమస్తము ఆత్మాభిన్నముగానే గుర్తిస్తారని చెప్పడం అవధాని విజ్ఞతకు, ధర్మనిష్ఠకు నికషోపలం.

తర్వాత పంతుల విట్టుబాబు 'సాహిత్యం-సమాజహితం' అనే అంశాన్ని శార్దూల విక్రీడిత వృత్తంలో చెప్పమని సా, హి, త్య, ము అన్న నాలుగు అక్షరాలను నాలుగు పాదాలలో వరుసగా 12, 2, 18, 15 స్థానాలలో న్యస్తం చేశారు. రెండవ అక్షరం న్యస్తం చేయడం వల్ల నాలుగు పాదాల్లోనూ 'హ'కార ప్రాసను నియతం చేసినట్లయింది. మొదటి పాదంలో 12వ అక్షరం యతి స్థానానికి ముందున్నది. కనుక దానితో సంబంధపడే అక్షరాన్నే వేసుకోవాలి. ఈ నియతిని దృష్టిలో ఉంచుకొని అవధాని చెప్పిన పద్యం...

**మోహంబున్ దొలగించగాగలుగు సామోదప్రదాకారమై**
**ఐహిక్యములతో నముత్ర సుఖమీయంగల్గు నాధారమై**
**మాహాత్మ్యమ్ము నొసంగగాగలుగు సామాన్యాప్త సాహిత్యమై**
**సాహిత్యమ్మది ఆర్షమై వెలిగినన్ సర్వమ్ము ధర్మమ్మగున్**

సాహిత్యం ఆర్ష సంప్రదాయబద్ధమైతే సర్వం ధర్మమయమౌతుంది. సామాన్యులకు మహాత్మ్యాన్ని ప్రసాదిస్తుంది. ఇహపర లోక సుఖాలనిస్తుంది. దుఃఖమూలమైన మోహాన్ని సమూలంగా







నాశనం చేస్తుందని అవధాని ఎంతో పరిణతితో కూడిన పూరణను అందించారు.

పిమ్మట స్వాతి ప్రసాదం గారు కృత్రిమమేధ అవధానం చేస్తే ఎలా ఉంటుందని ఆశువు ప్రశ్న సంధించారు. అవధాని వాస్తవానికి ఏ.ఐకి సంబంధించిన చదువే చదువుతున్నారని సభలో ఇక అవధానులకు పని ఉండదన్న గుసగుసలు వినిపించాయి. వాటిని పరాస్త చేస్తూ అవధాని-

**రసికులున్ మెచ్చగా రసస్పృష్టి చేయునే మానవులౌ అవధానులట్లు**
**సచ్చమత్కారంపు సౌరభంబించునే మానవులౌ అవధానులట్లు**
**కవితలో మునులేని నవత చూపించునే మానవులౌ అవధానులట్లు**
**ఆంగిక వాచిక భంగులు తీర్చునే మానవులౌ అవధానులట్లు**
**సహజ సుందరమ్మైన యీషత్ర్పతిభయు**
**కృత్రిమమ్మగు మేధను గెలుచుగాదె**
**మంత్రపూతమౌ అవధాన మాన్యపీఠి**
**యంత్రభూతముల్ నివసింపనగునె తల్లి**

అని సీస పద్యాన్ని చెప్పారు. రసస్పృష్టి, చమత్కారం, నవత, ఆంగిక వాచిక భంగులు కలిగిన కొద్దిపాటి సహజ సుందర ప్రతిభకైనా కృత్రిమమేధ సమానం కాదని, అవధానపీఠం ఉపాసనాలబ్ధమని, దానిపై యంత్రభూతాలు కొలువు తీరలేవని ఉద్ఘాటించారు.

మరొక ఆశువును వీరభద్ర ఆవిర్భావాన్ని గూర్చి అడుగగా మరల సీసం అందుకొని పోతనను తలపింప జేశారు.

**కేశమాకాశాన కేళిసేయుచు నుండ, వేషమ్ము జగమంత వెలసి యుండ**
**సురనాథ ముఖ్యభాసురమూర్తులెల్లరు హరహరాయని కొనియాడుచుండ**
**దక్ష యజ్ఞంబందు విక్షేపమొందించు శిక్షాప్రదాతయౌ రూక్షమూర్తి**
**క్షుద్ర హృద్రోగ విక్షోభకారకుడైన భద్రమూర్తిగ వీర భద్రమూర్తి**
**శివుని జట నుండి పుట్టెను చేవ గలిగి**
**భువనమెల్ల భీతుల నుండి బ్రోవ దలచి**
**ఖలుల నుండి సజ్జనులను గావ వెలుగు**
**తస్కరేశుని యంశ నమస్కరింతు**

అటుపైన భైరపనేని పోతురాజు చందోభాషణం చేశారు. వారు విశేష దేశీ ఛందమైన తరువోజలో ప్రారంభించారు. తరువోజ ద్విపదకు రెట్టింపు, ప్రాసనియమం పాటించాలి. సంభాషణ ఇలా నడిచింది.

**ప్రాశ్నికులు: హేమంత సీమంతి నీ బృందమెట్లు హేమాద్రి క్రీడల నింద్రుని గొలుచు**

**అవధాని: సోమామృతమ్మును చుంబించునట్లు శోభతో హిమమునే చూపించుచుండు**

**ప్రా: కామింతురే మీరు కాంచన గిరుల? కామింతురేవిధి కౌముది గోరి**

**అ: ఈ మాతృభూమిలో యేను జన్మింప గామింపగా నేల కాంచనాద్రులను**

మరియొక పద్యం-

**ప్రా: మత్తౌనే మదుపానమట్లు కవితా మాధుర్యముల్ గ్రోలుటన్**
**అ: చిత్తంబుల్ సుఖియించు, నా పిదపనే సిగ్గొంద నావశ్యకం**
**బెత్తీరున్ గలుగంగబోదు కవిరాడీశా! కవిత్వంబునన్**
**విత్తంబున్ జెడిపోడు జీవితము సంవిత్ర్శేష్ఠ సంశ్లాఘ్యమౌ**

అంటూ సామాజిక కోణంలో ప్రశ్నను పొడిగించే అవసరం లేకుండా అవధాని తానే పద్యాన్ని పూర్తి చేశారు. అటుపై హయగ్రీవుని స్తుతించి ధారణను పొల్లుపోకుండా చేశారు. అటుపిమ్మట శతావధాని పంచానన జిఎం రామశర్మ, సంగన భట్ల నరసయ్య అవధానిని ఆశీర్వదిస్తూ, దర్శనమ్ తలపెట్టిన 'నెలనెలా అవధానం' కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఆపై సదక్షణ సన్మానం జరిగింది.

మరుమాముల రుక్మిణీ వేంకటరమణ శర్మలు ఏర్పాటు చేసిన విందుభోజనం, అవధానం... నువ్వా-నేనా అంటుండగా పొట్టను, హృదయాన్నీ నింపుకొని తర్వాత నెల అవధానం ఎప్పుడుంటుందోనని అనుకొంటూ ఆత్మీయంగా సెలవు తీసుకొన్నారు. ■

# ధర్మవీరులకు సమున్నత గౌరవం
# సనాతన దత్తబంధు పురస్కారప్రదానం




సనాతన దత్తబంధు మహోత్సవం అనేది ఆధునిక సమాజంలో ఒక సంచలన కార్యక్రమం అని చెప్పాలి. మైసూరు దత్తపీఠాధిపతులు పరమపూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ వారు హిందూ ధర్మం కోసం పోరాడుతున్న యువతను సన్మానించి అనుగ్రహించాలి అని సంకల్పించిందే తడవుగా డిసెంబరు 23వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 10.30 గంటల వరకు ఏకధాటిగా నాలుగున్నర గంటల పాటూ సాగిన ఈ అద్భుత కార్యక్రమం ఇప్పటి వరకూ ఎక్కడా జరగలేదు. దత్తుడు అంటే ధర్మం. దత్తబంధు అంటే ధర్మబంధు అని అర్థం. కావున సనాతన దత్తబంధు అంటే సనాతన ధర్మబంధు అని అర్థం. కర్నాటక రాష్ట్రంలో మైసూరు మహానగరంలో ఊటీకి వెళ్ళే మార్గంలో నెలవై ఉన్న శ్రీ గణపతి సచ్చిదానంద ఆశ్రమం మీ అందరికీ సుపరిచితమే.

ఆశ్రమంలో నాదమంటపం అని ఒక సభా ప్రాంగణం ఉన్నది. ఈ సభా ప్రాంగణం సామాన్యమైనది కాదు. ఆ వేదిక పైన స్వామిజీ ఎన్ని నవరాత్రులు చేసారో, ఎంతమంది విశ్వవిఖ్యాత విద్వాంసులు కచేరీలు చేసారో, అక్కడ కచేరీలు చేసిన వారిలో భారతరత్న బిస్మిల్లా ఖాన్, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, లాల్ గుడీ జీ జయరామన్, కేవీ నారాయణ స్వామి, ఎమ్మస్ గోపాలకృష్ణన్, ఎల్లా వేంకటేశ్వరరావ్ గారు, కారైక్కుడి మణి, అజయ్ చక్రవర్తి, రషీద్ ఖాన్, ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం మొదలైన వారు ఉన్నవారు. భారతదేశాన్ని పరిపాలించిన ప్రధానమంత్రులు రాష్ట్రపతులు ఉపరాష్ట్రపతులు అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు మంత్రులు దలైలామా రవిశంకర్ గురూజీ వంటి ఎందో ప్రముఖులు ఈ వేదికల పై సన్మానాలు అందుకున్నారు లేదా ప్రసంగించారు. పాడుతాతీయగా వంటి కార్యక్రమాలు ఈ వేదిక పైన చాలా జరిగాయి. స్వయంగా స్వర్గీయ బాలసుబ్రహ్మణ్యం గారే నడిపించారు. అలా విశ్వవిఖ్యాత ప్రముఖులకు ప్రఖ్యాత కార్యక్రమాలకు వేదిక అయిన నాదమంటపంలో ఈ సనాతన దత్తబంధు కార్యక్రమం జరిగింది. 22 మంది ప్రముఖులకు సనాతన దత్తబంధు అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమలో పూజ్య శ్రీ గణపతి స్చచిదానంద స్వామిజీ వారు మరియు పూజ్య శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామిజీ వారు పాల్గొనడమే కాకుండా మొత్తం కార్యక్రమం వారి చేతుల మీదుగా జరిగింది. పూజ్యుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్న వారి పేర్లు ఇలా ఉన్నాయి.

1. డా. చిర్రావూరి శివరామకృష్ణ (ప్రముఖ చరిత్ర పరిశోధకులు) 2. రాధా మనోహర్ దాస్ (అభయ హిందూసేన) 3. ఆదిత్య పరాశ్రీ స్వామి వారు (అంబాత్రయ క్షేత్రం) 4. కరుణాకర్ సుగ్గున (శివశక్తి) 5. కాకుమాను లలిత్ కుమాం (హిందూ జనశక్తి) 6. అమోఘ్ దేశపతి (రిఫ్లెక్షన్) 7. స్ట్రింగ్ వినోద్ ( స్ట్రింగ్ జియో), 8. దువ్వాడ శివప్రసాద్ (భరతవర్ష) 9. హమారా ప్రసాద్ (రాష్ట్రీయ దళితసేన) 10. డా. శిల్పా దీదీ (సదేహా ఫౌండేషన్) 11. తాడేపల్లి వేంకట సత్యనారాయణ (రచయిత) 12. కల్యాణ్ కుమార్ చట్లపల్లి (శివశక్తి) 13. జర్నలిస్ట్ సిద్దు (పాత్రికేయులు) 14. శ్రీమతి ప్రేరణ (హిందూ జనశక్తి) 15. శ్రీమతి ప్రభా అనంతలక్ష్మి (భగవద్గీత బోధకురాలు) 16. తనగల్ల సత్తిబాబు (మాజీ క్రైస్తవ పాస్టర్) 17. సూర్య ఆకొండి (పాత్రికేయులు) 18. నేమాని భాస్కర్ (పాత్రికేయులు) 19. మచ్చా రామలింగారెడ్డి (అంకుశం పత్రిక) 20. కేశవ సుధామ హెగ్డే (శిల్పకళ) 21. దుండయ్య (చిత్రకళ) 22. శ్రీమతి సనాతని భవాని (బోధకురాలు) 23. వీరితో పాటుగా మనందరికీ సుపరిచితులైన దర్శనమ్ పత్రిక వ్యవస్థాపకులు, సంపాదకులు మరుమాముల వెంకట రమణ శర్మని సనాతన దత్తబంధు అవార్డుతో సత్కరించి ఆశీర్వదించారు శ్రీ స్వామిజీ.

ఇలా ఇన్ని విభిన్న రంగాల్లో సనాతన ధర్మానికి సేవ చేసుకుంటూ ఉన్నటువంటి 21 మందిని స్వామిజీ విశేషంగా

సత్కరించి అనుగ్రహించారు. ఒకానొక సందర్భంలో పూజ్య స్వామిజీ రాజరాజేశ్వరీ అమ్మవారి సన్నిధిలో హఠాత్తుగా దత్తపీఠ ఆస్థాన పండితులైన సంతోష్ కుమార్ ఘనపాఠీ గారిని పిలిచి నేను ఫలానా వాళ్ళకు సన్మానం చేయాలనుకుంటున్నాను. ఏర్పాటు చేయమని ఆదేశించారు. అలా ఈ కార్యక్రమానికి బీజం పడింది. వీరిలో చాలామంది పేర్లు స్వామిజీనే స్వయంగా తెలిపారు.

**1. డా. చిర్రావూరి శివరామకృష్ణ గారు** (M.A, M.A, Ph.D)

భాషాప్రవీణ

తెలుగు సంస్కృతాల్లో రెండు ఎమ్ఏ లు, సంస్కృత వ్యాకరణంలో పీహెచ్‌డీ చేసి 15 సంవత్సరాలు సీ హెచ్ బీ ఓరియంటల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పని చేసారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విజిటింగ్ ప్రొఫెసర్ గానూ సేవలందించారు. బ్రిటీష్ మెకాలే ప్రవేశపెట్టిన విద్యావిధానాన్ని తుడిచిపెట్టాలని అతడే రాసి మన పై రుద్దిన భారతీయ చరిత్రను పూర్తిగా పక్కన పెట్టి అసలుసిసలైన భారతదేశ చరిత్రను మన పాఠశాలల్లో బోధించాలని గత 50 సంవత్సరాలుగా పోరాడుతున్నారు. వారు ఋగ్వేదానికి రాహుల్ గ్రహణం అనే పుస్తకంతో పాటుగా 28 పుస్తకాలను స్వయంగా రచించారు. 10 పుస్తకాలకు ఎడిటర్ గా ఉన్నారు. 28 పుస్తకాలను ఇతర భాషల నుండి అనువదించారు. విద్యాలంకార పరిశోధన ప్రవీణ జ్యోతిర్వాస్తు విజ్ఞాన శేఖర పౌరాణిక ప్రవచన శ్రీశుక ధర్మశాస్త్ర విద్వన్మణి వంటి బిరుదులనూ పొంది ఉన్నారు. వీరు వందలాది పత్రికా వ్యాసాలు టీవీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీరి ప్రతిభ పురస్కారాలు వీరి పరిశ్రమ గురించి ఎంత చెప్పినా తక్కువే.

**2. రాధా మనోహర్ దాస్ గారు**

అభయ హిందూసేన వ్యవస్థాపకులు

పాషండ మతాల దుష్ప్రచారాన్నీ అలాగే పాషండ మతాల్లోని లొసుగులనీ ఎండగడుతూ హిందువుల్లో చైతన్యాన్ని తీసుకువస్తున్నారు. వీరు ఇలా చెప్పడం వల్ల ఏదైనా ఒక సందర్భంలో మతం మారే అవకాశం ఉన్న వేలాది మంది హిందువులు పాషండ మతాల నిజస్వరూపాన్ని హిందూధర్మం యొక్క గొప్పదనాన్ని తెలుసుకుని మతం మారకుండా హిందువుగానూ కట్టర్ హిందువుగానూ జీవించడానికి వీరు కారకులవుతున్నారు. వీరు రైల్వేస్టేషన్లోనూ విమానాశ్రయాల్లోనూ రైలులోనూ విమానంలోనూ కూడా ప్రయాణీకులకు ధర్మబోధ చేస్తారు. దైవనామస్మరణ చేయిస్తారు. రాధ మనోహర్ దాస్ గారు అంటే హిందూ ద్వేషులైన పాషండులకు సింహస్వప్నం.

శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి వారు మనందరికీ సుపరిచితులు.





మహబూబ్ నగర్లో అంబాత్రయ క్షేత్రాన్ని స్థాపించి వెనుకబడిన వర్గాలకు చెందిన హిందువులను భక్తిమార్గంలో నడిపిస్తున్నారు. వీరు చిలుకూరు బాలాజీ ఆలయంలో మునివాహన సేవను అందుకున్న మహనీయులు. వీరు హిందువుల్ని చైతన్యపరచడంలో ఎప్పుడూ తలమునకలై ఉంటారు.

శ్రీ కరుణాకర్ సుగ్గున గారు శివశక్తి అనే సంస్థను స్థాపించి పాషండ మతాల వారి కుట్రలను ఎదుర్కొంటూ పాషండ మతాలు హిందూ ధర్మం పైన చేస్తున్న దాడులను సమర్థవంతంగా తిప్పి కొడుతున్నారు. గత 12 సంవత్సరాలుగా వారు తెలుగు రాష్ట్రాల్లో పాషండులను ఎదుర్కొంటున్నారు. జన్మతః క్రైస్తవుడైన కరుణాకర్ గారు సత్యాన్ని తెలుసుకుని తిరిగి సనాతన ధర్మంలోకి వచ్చారు. ఆయనతో పాటుగా తల్లితండ్రులను కూడా ఘర్ వాపసీ చేసారు. 20 సంవత్సరాలుగా పాస్టర్ గా పని చేసిన శ్రీ సత్తిబాబు గారిని కూడా కరుణాకర్ గారే ఘర్ వాపసీ చేసారు. అంతేగాక అనేకమంది క్రైస్తవులను తిరిగి సనాతనధర్మంలోనికి తీసుకు వచ్చారు. అందులో కొంతమంది వీరినే ఆదర్శంగా తీసుకుని హిందూధర్మం కోసం పోరాడుతున్నారు. వీరు క్రైస్తవ మతాన్ని

ఖండిస్తూ పుస్తకాలు కూడా వ్రాసారు. తాజాగా వారు శివశక్తి సంస్థ యొక్క దశమ వార్షికోత్సవాలను అంగరంగ వైభవంగా విజయవాడలో నిర్వహించగా ఆ సభకు 11వేల మంది హిందువులు హాజరయ్యి మద్దతు తెలిపారు. చిన్నజీయరు స్వామి వారితో పాటుగా అనేకమంది ప్రముఖులు ఆ సభకు హాజరై వీరిని ఆశీర్వదించారు.

శ్రీ కాకుమాను లలిత్ కుమార్ గారు హిందూజనశక్తి వ్యవస్థాపకులు. వీరు పాషండ మతాలను ఎదుర్కోవడంలో ప్రత్యేక పంథాను అనుసరిస్తారు. పాషండ మతాల వాళ్ళు హిందూ ధర్మాన్ని దూషిస్తూ హిందూ దేవుళ్ళను తిడుతూ హిందూ గ్రంథాలను వక్రీకరిస్తూ ఉంటే వీరు అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు. హిందూ మహిళలు మోసపోయి లవ్ జిహాద్ బారిన పడకుండా హిందూజనశక్తి తరపున విశేషంగా కృషి చేస్తున్నారు.

శ్రీ స్ట్రింగ్ వినోద్ గారు ఇంజినీరింగ్ పూర్తి చేసి కాగ్నిజెంట్ వంటి ప్రతిష్ఠాత్మకమైన కంపెనీలో ఉద్యోగాన్ని కూడా వదులుకుని సనాతన ధర్మం పై అసక్తిని పెంచుకున్నారు. అలా ఈషా ఫౌండేషన్ సద్గురువుని ఆశ్రయించి వారి మార్గదర్శనంలో ఆధ్యాత్మిక జీవనాన్ని గడుపుతూ సనాతనధర్మం పై విదేశీ శక్తులు ఎలా దాడి చేస్తున్నాయో ఆధారాలతో సహ నిరూపిస్తున్నారు. ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో ఉండే కొన్ని శక్తులు భారతదేశాన్ని హిందూ ధర్మాన్నీ నాశనం చేయడం కోసం ఎలా పని చేస్తాయో వివరిస్తారు. వీరి స్ట్రింగ్ అనే యూట్యూబ్ ఛానల్ లో 14 లక్షల మంది సభ్యులు ఉండేవారు. ఆ ఛానల్ ను కొన్ని కారణాల వల్ల యూట్యూబ్ తొలగించగా వీరు స్వంతంగా స్ట్రింగ్ జియో అనే ఓటీటీని స్థాపించి తన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

శ్రీ అమోఘ్ దేశపతి గారు రిఫ్లెక్షన్ గ్రూప్ ఆఫ్ ఛానల్స్ ద్వారా ధార్మిక జర్నలిజం చేస్తున్నారు. మన చిన్నప్పటి నుండీ జర్నలిజం అంటే కేవలం వామపక్ష భావజాలం వారే చేస్తారని భావించేవాళ్ళం. లేదా జర్నలిస్టులు అంటే వామపక్ష భావజాలాన్ని మాత్రమే కలిగి ఉండాలేమో అనుకునే వాళ్ళం. కానీ 2014 నుండి ధార్మిక జర్నలిస్టులను కూడా మనం చూస్తున్నాం. అందులో ముఖ్యులు శ్రీ అమోఘ్ దేశపతి గారు. వీరు రైట్ వింగ్ జర్నలిస్టుగా భారత్ టుడే ఛానల్లోనూ ఆ తరువాత నేషనలిస్ట్ హబ్ లోనూ సేవలందించి ప్రస్తుతం గత నాలుగు సంవత్సరాలుగా రిఫ్లెక్షన్ గ్రూప్ ఆఫ్ ఛానల్స్ ద్వారా హిందూ ధర్మాన్నీ జాతీయవాదాన్నీ ఒకే కంఠం నుండీ వినిపిస్తున్నారు.

శ్రీ దువ్వాడ శివప్రసాద్ గారు పలాసకు దగ్గర్లోని మందస గ్రామ వాస్యవ్యులు. ప్రస్తుతం హైదరాబాదు నుండి భరతవర్ష మీడియా నెట్వర్క్ ద్వారా వీరు ధార్మిక జర్నలిస్టుగా సేవలందిస్తున్నారు. వీరు జాతీయవాదాన్నీ మరియు సనాతనధర్మాన్నీ ఎక్కువగా ప్రచారం చేస్తారు. సనాతనధర్మంలోని ఇంటిదొంగలను కూడా వీరు గట్టిగా విమర్శిస్తారు. వీరు ఎవ్వరిని విమర్శించినా కూడా ఆ విమర్శ కేవలం అంశాల వారీగానే ఉంటుంది. వ్యక్తిగతంగా ఎవ్వరితోనూ విభేదాలు ఉండకూడదనేది వీరి స్వభావం. అలా గత ఐదు సంవత్సరాలుగా వీరు భరతవర్ష ఛానల్ ద్వారా ప్రజలను చైతన్యపరుస్తున్నారు.

శ్రీ హమారా ప్రసాద్ గారు రాష్ట్రీయ దళితసేన వ్యవస్థాపక అధ్యక్షులు. వీరు దళితులు సనాతనధర్మానికి దూరం కాకుండా ఉండేలాగా పోరాడుతున్నారు. దళితులు మొదలైన బలహీన వర్గాలను సనాతనధర్మం ఎప్పుడూ దూరం పెట్టలేదని వివక్ష అనేది వ్యక్తిగతమే తప్ప సనాతనధర్మంలో అంతర్భాగం కాదు అని వీరు గట్టిగా చెబుతారు. దళితులు ఎప్పటికీ సనాతనధర్మంలోనే ఉండేలా వీరు కృషి చేస్తారు.

శ్రీమతి డా. శిల్పా దీదీ గారు సాంప్రదాయ వేదపండితుల కుటుంబంలో జన్మించారు. వైద్యవిద్య అభ్యసించి గతంలో డెంటిస్టుగా ఉన్నప్పటికీ సనాతనధర్మం పైన మక్కువతో వీరు వైద్యవృతతిని విడిచిపెట్టి సదేహా ఫౌండేషన్ పేరుతో సంస్థను స్థాపించి అనే ధార్మిక సామాజి కార్యక్రమాలను చేస్తున్నారు. వీరు




ముఖ్యంగా రామాయణ భారత భాగవత ప్రవచనాలను తెలుగు హిందీ మరాఠీ భాషలలో చేస్తూ ఉంటారు. వీరి యొక్క జీవితం సనాతనధర్మంలోని మహిళలకు ఎంతో ఆదర్శం

శ్రీ తాడేపల్లి వేంకట సత్యనారాయణ గారు అనేక పుస్తకాలను రచించారు. వీరు దత్తభక్తులు. వీరు రచించిన హరిహరగీత అనే పుస్తకం పూజ్య స్వామిజీ వారి ప్రశంసలను అందుకుంది. అలా వీరు ధార్మిక పుస్తకాల రచనలో నిమగ్నులై ఉంటారు.

శ్రీమతి ప్రభా అనంతలక్ష్మి గారు బెంగళూరు వాస్తవ్యులు. దత్తభక్తులు. వీరు చాలాకాలం క్రితమే భగవద్గీతను సంపూర్ణంగా కంఠస్థం చేసి దత్పీఠంలో పరీక్ష ఇచ్చి ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణులై పూజ్య స్వామిజీ చేతుల మీదు బంగారు పతకాన్ని అందుకున్నారు. ఆ తరువాత స్వామిజీ ఆదేశంతో వీరు భగవద్గీతా పాఠాలను బోధించడం మొదలుపెట్టారు. అలా వీరు వేలాదిమందికి భగవద్గీతా పాఠాలు చెప్పారు. వీరు చెప్పే భగవద్గీత తరగతులకు ప్రజలు బ్రహ్మరథం పడతారు. వీరు పూజ్య స్వామిజీ వారు రచించిన భగవద్గీతా స్వరప్రస్తార వ్యాఖ్య అనే పుస్తకాల ఆధారంగా ప్రజలకు భగవద్గీత అర్థాన్ని వివరిస్తున్నారు. అది బాగా ప్రజల యొక్క మన్ననలు పొందింది.

శ్రీ జర్నలిస్ట్ సిద్ధుగారు ఇండిపెండెంట్ జర్నలిస్టుగా సేవలందిస్తున్నారు. వీరు ధార్మిక జర్నలిస్టు. వీరు వృత్తిపరంగా వేరే ఉద్యోగం చేసుకుంటూ వ్యక్తిగత ఆసక్తితో ధార్మిక జర్నలిజాన్ని ఎంచుకున్నారు. సనాతన ధర్మం జాతీయవాదం అనే రెండు అంశాల ఆదారంగా జర్నలిస్టుగా సేవలందిస్తున్నారు. ఈ రెండింటి గురించీ ప్రజలను చైతన్యపరుస్తున్నారు.

శ్రీమతి ప్రేరణగారు హిందూజనశక్తి ఉపాధ్యక్షురాలు. ఈమె హిందూ మహిళలను లవ్ జిహాద్ బారిన పడకుంటా అడ్డుకుం టున్నారు. హిందూ మహిళలు మోసపోకుండా ముస్లిం అబ్బా యిల వలలో పడకుండా యువతులను చైతన్య పరుస్తున్నారు. ప్రమాదవశాత్తు ఎవరైనా వాళ్ళ వలలో పడినా కూడా మళ్ళీ వాళ్ళను వెనక్కి తీసుకురావడానికి విశేషంగా శ్రమిస్తున్నారు.



శ్రీ సూర్య ఆకొండి గారు కాకినాడ వాస్తవ్యులు. వీరు ధార్మిక జర్నలిస్టు. ధార్మిక జర్నలిజంతో హిందూ ధర్మానికి సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఆలయాల పరిరక్షణ విషయంలో కూడా అద్భుతంగా పోరాడుతున్నారు. మన గ్రంథాలను వక్రీకరించే వారి పై కూడా నిర్విరామంగా పోరాడుతున్నారు.

శ్రీ కల్యాణ్ కుమార్ చట్లపల్లి గారు శివశక్తి సంస్థకు ఉపాధ్యక్షులుగా ఉన్నారు. గత పది సంవత్సరాలుగా వీరు హిందూ ధర్మం గురించి చేస్తున్న పోరాడం విశేషమైనది. పాషండ మతాల వాదనలు పాషండ మతాల దుష్ప్రచారాలను తిప్పికొట్టడంలో వీరిది ప్రత్యేకమైన విధానం. శివశక్తికి వీరు ఒక మూలస్తంభం వంటివారు. కరుణాకర్ గారికి ఆప్తులు

శ్రీ తనగళ్ళ సత్తిబాబు గారు జన్మతః క్రైస్తవులు. క్రైస్తవ పాస్టరుగా 28 సంవత్సరాల పాటూ జీవించిన వీరు ఒకానొక సందర్భంలో సత్యాన్ని తెలుసుకుని తిరిగి హిందూధర్మలంకి వచ్చారు. బైబిలునీ భగవద్గీతనీ పోలుస్తూ ప్రసంగాలు చేయడం వీరి ప్రత్యేకత. బైబిల్ మరియు భగవద్గీత అని వీరు వ్రాస్తున్న పుస్తకం త్వరలో రాబోతోంది.

శ్రీ నేమాని భాస్కర్ గారు సాక్షిపత్రికతో సహ వివిధ పత్రికలలో పాత్రికేయులుగా సేవలందిస్తున్నారు. దత్తపీఠానికి ప్రత్యేక భక్తులు. వారు పని చేసే పత్రికలలో సనాతనధర్మానికి







సంబంధించిన కార్యక్రమాలు వచ్చేట్టుగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు.

శ్రీ మచ్చా రామలింగారెడ్డి గారు అంకుశం అనే పత్రిక ద్వారా ధార్మిక జర్నలిజంలో ఉన్నారు. వీరు వారి పత్రికలో నిరంతరం సనాతనధర్మం గురించి మరియు దత్తపీఠం స్వామీజీ గురించి విశేషంగా వ్రాస్తారు.

శ్రీ కేశవ సుధామ హెగ్డే గారు వృత్తి రీత్యా చిత్రకారులు. ముఖ్యంగా హిందూ దేవీదేవతల చిత్రాలను గీస్తారు.

శ్రీ దుండయ్య గారు దేవాలయాల పై శిల్పాలు చెక్కడంలో సిద్ధహస్తులు. వీరు ఇప్పటి వరకూ మైసూరు దత్తపీఠం సహ





అనేక ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాల్లో శిల్పాలను చెక్కారు. నేటి రోజుల్లో ఈ వృత్తిని ఎంచుకోవడమే అరుదు. వీరు ఈ వృత్తిని ఎంచుకోవడమే కాకుండా ఈ వృత్తిలో విజయవంతంగా కొనసాగుతు సనాతనధర్మానికి సేవ చేస్తున్నారు.

శ్రీమతి సనాతని భవాని గారు ఇన్స్టాగ్రామ్ ద్వారా సనాతనధర్మానికి విశేష సేవ చేస్తున్నారు. సాధారణంగా ఈ తరానికి చెందిన ఇలాంటి యువతులు బొట్టు పెట్టుకోవడానికి కూడా వెనకాడుతూ ఉంటారు. అలా కాక శ్రీమతి భవానీ గారు ఇన్స్టాగ్రాం ద్వారా సనాతనధర్మానికి సంబంధించిన అనేక అంశాల్లో ప్రజలను చైతన్యపరుస్తున్నారు.

ఇక చివరగా మీ అందరికీ సుపరిచితులైన శ్రీ మరుమాముల వేంకట రమణ శర్మ గారు. వీరు దర్శనం మాసపత్రిక వ్యవస్థాపకులు మరియు సంపాదకులు. ఒక ఆధ్యాత్మిక పత్రిక స్థాపించడమే కాక 21 సంవత్సరాల పాటు నిర్విరామంగా నడుపుతున్నారు అంటేనే అది చాలా పెద్ద విషయం, ఆ గొప్ప పనిని వీరు గత 21 సంవత్సరాలుగా చేస్తున్నారు.

ఇలా వివిధ రంగాలకు చెందిన 22 మంది ప్రముఖులకు పూజ్య స్వామీజీ సనాతనదత్తబంధు అనే అవార్డు ఇచ్చి సత్కరించారు. వారికి ఒక ప్రత్యేక అవార్డ్ షీల్డు, శాలువా, మైసూరు పేట (రాచరికంగా కనిపించే ఒక ప్రత్యేక టోపీ), స్వామీజీ జీవితచరిత్ర పుస్తకం, దత్తాత్రేయుడి విగ్రహం, వేంకటేశ్వర స్వామికి వేసిన ప్రత్యేక పవిత్రమాల మరియు లక్ష రూపాయల బహుమానంతో పూజ్య స్వామీజీ వీరందరినీ సత్కరించారు. వీరు ఇంకా ఇంకా సనాతనధర్మానికి విశేషమైన సేవ చేయాలని ఆకాంక్షించారు.

**- కర్రి సంతోష్ కుమార్**

మైసూరు దత్తపీఠం వేద పండితులు

5వ పేజీ తరువాయి... సంపాదకీయం...

దేశాన్ని ఛిన్నాభిన్నం చేయాలని కోరుకునే పాకిస్తాన్‌లోకి చొరబడి ఉగ్రవాద ముఠాలను అంతమొందించే కథాంశంపై ఆధారిత మైంది. ఆర్థికంగా భారీ విజయాన్ని నమోదు చేసుకుంటున్న ఈ చలనచిత్రం ఎందరికో కంటగింపుగా మారింది. దాంతో పొగ పెడితే కలుగుల్లోంచి ఎలుకలు బయటకు వచ్చినట్లుగా ఈ దేశంలో ఉంటూ, ఇక్కడి తిండి తింటున్న వారంతా గబగబా బయటకు వచ్చారు. ఈ చిత్రాన్ని విమర్శించారు. వీరిలో వందేళ్ల రాజకీయ పక్షం, వామపక్షాలు, వాటి తాబేదార్లు ఉంటూ మేధావులుగా చలామణి అయ్యేవారు ఉండడం సహజమని మనందరికీ తెలిసిందేగదా!

ఈ ధురంధర్ చిత్రం భారత్‌పై జరిగిన కాందహార్ విమాన హైజాక్, పార్లమెంట్‌పై దాడి, 26/11 ముంబై దాడుల వంటి ముఖ్య ఉగ్రదాడులను స్పృశిస్తూ సాగింది. అంతేకాదు మన డబ్బును అక్రమంగా ముద్రిస్తూ, ఉగ్రవాదులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా పొరుగుదేశం నిలిచిందని చూపించింది. ఈ సంఘటనల సమయంలో దేశాన్ని పాలిస్తున్న వందేళ్ల పార్టీ ప్రభుత్వాలు ఉగ్రవాదానికి మృదువైఖరి అనుసరించాయని, దాడులకు సరైన ప్రతిస్పందన ఇవ్వలేదని చిత్రం సూచనాత్మకంగా చూపించింది. దీంతో నిజాలను చూడడం, వినడం, చెప్పుకోవడం, ఒప్పుకోవడం అనేది ఇంటా వంటాలేని ఆ వందేళ్ల పార్టీ, దాని ప్రతిమాటకు తాన అంటే తందానా అనే రాజకీయపక్షాలు, మేధావులుగా తమంత తామే ముద్రలు వేసుకున్నవారు ఉలిక్కిపడ్డారు.


ఈ ఘటనలన్నీ పొరుగుదేశాన్ని, అందులో అధిక సంఖ్యాలకులైన ఎడారి మతానుయాయుల దుష్కర్మల్ని బట్టబయలు చేసేవి కావడంతో, ఆ మతాన్ని, ఆ మతానుయాయుల్ని సొంతవారి కంటే మిన్నగా భావించే ఈ వర్గాలకు ఎక్కడో మంట పెట్టినట్లైంది. వెంటనే తమ తమ మతాతీత, ధర్మాతీత భావాత్మకతను చాటుకునే మేధావులను, ప్రసారమాధ్యమాలను తట్టి లేపి, తమ ఎడారిమత ప్రేమను చాటేలా చేశాయి. ఈ కలుగుల్లోంచి బయటకు వచ్చిన పురుగులు ఈ చిత్రం ఎడారిమత వ్యతిరేక భావనలను ప్రచారం చేస్తోందనే యాగీకి దిగాయి.

హిందూ ఆచారాల్ని హేళన చేయడం, హిందూ దేవీదేవతలపై ఇష్టానుసారంగా కువ్యాఖ్యలు చేయడానికి పేరుపొంది, తమ అధీనంలో ఉన్న హిందీ చిత్రసీమలో ఇలాంటి చిత్రం రావడం వారిని నిద్రకు కరువు చేసింది. దాంతో ఈ చిత్రం భాజపా ప్రచార చిత్రమని, చారిత్రక వాస్తవాలను వక్రీకరించిందని, యువతను తప్పుదారి పట్టించేలా సన్నివేశాలు రూపొందించిందని విమర్శలు సంధించారు. నోట్లో ద్రాక్షపండు పెడితే చప్పరించాలో, కొరకాలో, మింగాలో తెలియనంత అమాయకులైన ఎడారి మతానుయాయుల్ని, మరీ ముఖ్యంగా వారికి, తమకు పవిత్రదేశమైన పొరుగు దేశాన్ని దుష్టులుగా చిత్రీకరించడం ద్వారా దేశంలో మత ద్వేషాన్ని రెచ్చగొట్టేలా ఉందని విమర్శించారు. కాఫిర్ అనే పదం మాటిమాటికి ఈ చిత్రంలో రావడం మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని మొత్తుకున్నారు. ఇలాంటి చిత్రాలు హిందుత్వ భావాలను సినిమా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయని, దేశంలో మెజారిటీవాదాన్ని బలపరిచే ఒక ప్రయత్నమని ఆందోళన చేస్తున్నారు.

ఈ రెండు ఘటనలు మనకు ఏం చెప్తున్నాయి అనేది లక్షరూపాయల ప్రశ్న. మనదేశంలో వందలాది సంవత్సరాలుగా ఉన్న మన ఆలయంలో దీపాలు వెలిగించుకోవాలంటే మనం న్యాయస్థానం గడప తొక్కాల్సిన పరిస్థితులు మనకు దాపురించాయని మొదటి ఘటన చెబుతోంది. మనకు న్యాయం కలిగేలా ఏదైనా తీర్పు వస్తే మన ప్రభుత్వాలే అందుకు అంగీకరించడం లేదని, ఆలయం కన్నా సమాధిలో పడుకున్న వాడే తమకు ముఖ్యమని, హిందువులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులు పదవిలో ఉండకూడదని ప్రభుత్వాలు భావిస్తున్నాయని ఈ సంఘటన చెబుతోంది.

ఇక రెండో అంశానికి వస్తే వాస్తవ చరిత్ర నేటి యువత తెలుసుకోకూడదని, మరీ ముఖ్యంగా ఎడారిమతస్థుల ప్రమేయం ఉన్న ఘటనల్ని చూసీచూడనట్లు పోవాలే తప్ప, కళాత్మకంగా వ్యక్తీకరించకూడదని వందేళ్ల పార్టీ, దానికి తాబేదారులైన ఇతర రాజకీయపక్షాలు, మేధావులు అని ముద్రవేసుకున్నవారు భావిస్తున్నారని, చంపితే చావాలే తప్ప, చంపినవాడి పరాయి మతస్తుడు కనుక ఆ వాస్తవాల్ని తెలుసుకునే ప్రయత్నం, తెలియజెప్పే ప్రయత్నం తప్పని ఆ వర్గాలు భావిస్తున్నాయని తెలుస్తుంది.

హిందు సోదరులు ఇప్పటికైనా కళ్లుతెరవకపోతే, ఒక్క హిందువులు మాత్రమే పాటించాల్సిన లౌకికవాదం అనే నల్లకళ్లజోడును తీయకపోతే భవిష్యత్తు వాస్తవంగానే చీకటిగా మారుతుందని, కనీసం కల్కి భగవానుడు వచ్చేవరకైనా మనల్ని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని గుర్తించాలని ఈ సంఘటనలు తెలియజేస్తున్నాయి. అస్తు. ■




# దక్షిణామ్నాయ శృంగేరీ శ్రీశారదాపీఠ వైభవం

## సమస్త ఆస్తిక లోకానికి దార్శనికులు భారతీతీర్థులు

కోమలమైన పుష్పవన వాటికల నడుమ- పీఠభూమిపైన- తుంగానదీ తీరమున, అతి పూర్వకాలమున విభాండక ముని ఆశ్రమం ఉండేది. ఆయన కుమారుడు ఋష్యశృంగుడు. ఆయన అమాయకత వాల్మీకి రామాయణంలో రమణీయంగా వర్ణింపబడింది. దశరథ మహారాజుచే పుత్రకామేష్టి యాగం చేయించింది ఆయనే. వారి ఆశ్రమ ప్రదేశమే ఋష్యశృంగ పురమై, నేటికీ 'శృంగేరి' అన్న పేరుతో, ప్రకృతి రమణీయకతకు నిలయమై విరాజిల్లుచున్నది.

హైందవ సంస్కృతి నలుమూలలా నిర్మూలింపబడే కాలం ఒకప్పుడు బౌద్ధ, జైన, శాక్త మత శాఖలను అవలంబించే వారి వలన సంభవించింది. అప్పుడు శ్రీ శంకర భగవత్పాదులు అవతరించి భారతీయ సంస్కృతి - అనగా సనాతన ధర్మాన్ని పునర్వ్యవస్థీకరించి, పునరుజ్జీవనం చేసి పునః ప్రతిష్ఠించారు. సనాతన హైందవ సంస్కృతిని రక్షించడానికి భారతదేశంలో ఆయన నాలుగు మూలలా నాలుగు వేదాలకు ప్రతీకలుగా నాలుగు మఠాలను స్థాపించారు.

స్థల నిర్ణయం చేసే ప్రక్రియలో శ్రీ శంకర భగవత్పాదుల వారు దేశమంతటా పర్యటిస్తూ 'శృంగేరి'కి వచ్చారు. అక్కడి ప్రకృతి సౌందర్యానికి ముగ్ధులై తపస్సు చేసుకోవడానికి తగిన ప్రదేశమని భావించి తుంగా నదీతీరంలో అనుష్ఠానానికి కూర్చోగానే ఆయనకొక వింత దృశ్యం కనబడింది. ప్రసవ వేదన అనుభవిస్తున్న ఒక కప్పకు ఎండ బాధను తప్పించడానికి ఒక సర్పం తన పడగ విప్పి గొడుగులా పట్టుకోవడం చూశారాయన. శాంతియుత సహజీవనానికి చక్కటి ఉదాహరణ అది. శృంగేరీ శాంతి స్వర్గమని భావించి యజుర్వేద పీఠమైన శ్రీ శారదాపీఠాన్ని అక్కడ స్థాపించారు. ఈ పీఠం ఆదిశంకరాచార్యుల వారు స్థాపించిన నాలుగు పీఠాలలో ప్రప్రథమమైనది. ప్రధానమైన పీఠంగా ఆనాటి నుంచి నేటి వరకు విరాజిల్లుతున్నదనడం నగ్నసత్యం. మిగిలిన మూడు పీఠాలను పూరి, ద్వారక, బదరీల యందు ప్రతిష్ఠించారు.

ఆనాటి నుంచి నేటివరకు శృంగేరిలోని శ్రీ శారదాపీఠం అవిచ్ఛిన్న గురుపరంపర సాంప్రదాయ విద్యమానమై విరాజిల్లుతూ ఉన్నది. శంకరానంతరం శృంగేరీ తాత్త్విక, దార్శనిక భావాలకు ప్రథమ స్థానంగా తపశ్చక్రవర్తుల ఆశ్రమ స్థానంగా ప్రకాశిస్తున్నది. శ్రీ జగద్గురు శంకరాచార్యుల శిష్యపరంపరలో 36వ పీఠాధిపతులుగా నేడు జగద్గురువులు శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వాములవారు విరాజిల్లుతున్నారు. నా అనుభూతిలో వీరు సాక్షాత్ పరమేశ్వరుల అవతారులే. వారే శ్రీ చంద్రమౌళీశ్వరులు, వారే శ్రీ శారదాంబ. ఎలా తలిస్తే అలా దర్శనమిస్తారు. 'యద్భావం తద్భవతి' సమస్త ఆస్తిక లోకాన్ని అనుగ్రహిస్తున్న అవతార పురుషులు.

మఠ సాంప్రదాయానుసారంగా శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామి వారు 1989వ సంవత్సరం అక్టోబర్ 28వ తేదీన 36వ పీఠాధిపతిగా వ్యాఖ్యాన సింహాసనాన్ని అధిరోహించారు. పీఠంతో విశేషమైన అనుబంధం కలిగిన లక్షలాది భక్తులు జగద్గురువులను అత్యంత భక్తితో సేవిస్తారు. వాళ్లు ఆయా సమయాలలో శృంగేరీ యాత్ర చేసి కొన్ని రోజులు అక్కడ ఉండి,

జగద్గురువుల దర్శనం వలన, ఆయా దేవతల దర్శనం వల్ల కలిగే ఆనందాన్ని తమ హృదయాలకు సంతృప్తి కలిగేవరకు అనుభవించి తిరిగి స్వస్థానాలకు వెళ్లడం మామూలే. వాళ్లకు సుఖంగా నివసించడానికి తగిన ఏర్పాట్లు చేయడం తమ ధర్మంగా కార్యనిర్వహణ శాఖ భావిస్తుంది. యాత్రికుల సంఖ్య వృద్ధిపొందడాన్ని గమనించిన జగద్గురువులు శ్రీ శారదాకృప, యాత్రిక్ నివాస్ మొదలుగా అనేక వసతిగృహ నిర్మాణాలకు ఆదేశించి నిర్మాణాలు పూర్తిచేయించారు. అతిథి గృహాలన్నిటిలోనూ ఆధునిక సౌకర్యాలతో ప్రత్యేక గదులు ఏర్పాటుచేశారు. శృంగేరికి వచ్చే యాత్రికులకు, భక్తులకు మధ్యాహ్నం, రాత్రి ఉచిత భోజన వ్యవస్థను ఏర్పాటు చేయించారు. భక్తులకు దర్శన సౌకర్యార్థం 'గురు భవనం' నిర్మించారు. తుంగా నదికి ఉత్తర తీరాన ఉన్న మఠ వసతి భవనాలు శ్రీవారుండే నృసింహ వనమున దక్షిణ తీరాన్ని కలుపుతూ భక్తుల సౌకర్యార్థం లోగడ చేపట్టిన వంతెన నిర్మాణం త్వరగా పూర్తిచేయించి దానికి 'విద్యాతీర్థ సేతువు'అని నామకరణం చేసి తమ గురు భక్తిని చాటుకున్నారు.

శ్రీ జగద్గురువుల సన్నిధికి భక్తులు ఎన్నో రకాలైన ప్రార్థనల తోను, కోరికలతోను వస్తూ ఉంటారు. ఒకరు ఉపనయనం చేసిన కుమారుణ్ణి వెంటబెట్టుకుని వచ్చి ఆశీర్వదించవలసిందిగా కోరతారు. మరొకరు కుమార్తె లేదా కుమారుల వివాహ పత్రిక తీసుకుని వచ్చి ఆశీర్వదించమని కోరతారు. ఏదో ఒక దేవాలయానికి కుంభాభిషేకం చేయడానికి ఒకరోజు నిర్ణయించవలసిందిగా కోరుతూ మరొక భక్తుడు వస్తారు. మరొకరెవరో అనారోగ్యంతో బాధపడుతున్న తన వాళ్లకి శీఘ్రంగా ఆరోగ్యం చేకూరేటట్టు అనుగ్రహ ఆశీర్వచనాలు అందించవలసిందిగా అభ్యర్థిస్తారు. కొందరు ఆధ్యాత్మిక మార్గంలో దారిచూపవలసిందిగా శ్రద్ధాపూర్వకంగా ప్రార్థిస్తారు. మరికొందరు జగద్గురువుల అనుగ్రహం వల్ల కొన్ని ఆపదలు తొలగిపోయినందుకు కృతజ్ఞత తెలుపుకోవడానికి వస్తారు. ఇక్కడ మనసును ఆకర్షించే విషయం ఏమిటంటే జగద్గురువులు ఓపికతో మందస్మిత వదనంతో ప్రతి ఒక్కరూ చెప్పే విషయాన్ని శ్రద్ధగా విని వారి కోర్కెను తీర్చడమే. తపస్సంపన్నులైన జగద్గురువుల సన్నిధిలో నిలబడగానే మనలోని ఆలోచనలు, ఆవేదనలు అన్నీ వారికి అవగతమౌతాయి. వారు భవిష్యత్ ద్రష్టలు. వారు తగిన సలహాలు, ఉపదేశాలు అనుగ్రహించి మనలను సన్మార్గంలో నడిపిస్తారు.



జగద్గురువులు వేదశాస్త్రాలలో నిష్ణాతులు. శృంగేరిలో, శ్రీవారి సమక్షంలో నిర్వహించబడే వాక్యార్థ సభలకు భారతదేశం నలుమూలల నుంచి వేదశాస్త్ర పండితులు విచ్చేసి సభల్లో పాల్గొని వారి వారి సందేహాలను శ్రీవారి ముఖతా నివృత్తి చేసుకుంటారనడం నిర్వివాదాంశం. వీరు విద్వల్లోకతల్లజులు. వీరి శాస్త్ర పాండిత్యం ఎంత నిరుపమానమో వారి సంభాషణా చాతుర్యం అంత అనిర్వచనీయం. సంస్కృతం, కన్నడం, తెలుగు, తమిళం, హిందీ భాషల్లో వీరు చేసే ఉపన్యాసాలు శ్రోతలను మంత్రముగ్ధులను చేస్తాయి. వీరి విషయ ప్రతిపాదనా చాతుర్యం అసాధారణం. శిష్యకోటిని, ఆస్తిక లోకాన్ని తరింపజేయడానికి వారు చేసే అనుగ్రహభాషణలే నిదర్శనం. స్థాలీపులాక న్యాయంగా వీటిని ఉదహరించడం సమంజసం-

"ప్రతి ధనవంతుడు ఒక పేదవానికి, అతని కాళ్లమీద అతను నిలబడే రకంగా సహాయం చేసినప్పుడే మనం పేదరికాన్ని నిర్మూలించగలం. కొన్ని నీటి బిందువులు కలిస్తే సముద్రమవు తుంది. ధనవంతులందరూ కొద్దిగా సహాయం చేస్తే పేదరికాన్ని నిర్మూలించవచ్చు."

"మన కోసమే మనం జీవించడం వ్యర్థం. మన సంతోషం కొరకు మాత్రమే మనం జీవించినట్లయితే మనం జంతువుల కంటే కూడా ఘోరం. వృక్షం రుచిగల తన పళ్లను తాను భక్షించదు. ఇతరులకు అందిస్తుంది. ఇతరులకు సహాయం చేయడం, సేవ చేయడం, ఇతరుల ఆనందం కోసమే ప్రవర్తించడం నిజమైన ఆనందం."

"సామాజిక సేవా కార్యక్రమాల విలువలను అన్ని మతాలు గుర్తించాయి. పాఠశాలలు, వైద్యశాలలు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు నిర్వహించడానికి మనందరం అద్భుతంగా పనిచేస్తూ పేదవారికి అవసరమైన సహాయం చేస్తూనే ఉన్నాం. ఇంకా చేయవలసింది ఎంతో ఉంది. లక్షల మంది పేదరికంతో బాధపడుతున్నారు. మన సహాయం కొరకు అశ్రులు చాస్తున్నారు. లక్షల మంది ఆధ్యాత్మిక లేమితో బాధపడుతున్నారు. వెంటనే వారికి సహాయం చెయ్యాలి. ఈ రెండు రకాల పేదరికాన్నీ నిర్మూలించాలి. అప్పుడే భూమి సుఖశాంతులతో నిండి స్వర్గమౌతుంది."

"సనాతన ధర్మాన్ని ఆచరించండి. ఎప్పుడూ నిజం పలకండి. ప్రతిరోజూ దైవప్రార్థన చేయండి. చేతనైనంత పరోపకారం చేయండి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ హాని చేయకండి. ఎప్పుడూ దయతో ఉండండి. మీకు సదా మా ఆశీస్సులు."

జగద్గురువుల భాషణములు అమృతాన్ని వర్షిస్తాయి.

శ్రీ జగద్గురువుల శిషవాత్సల్యాన్ని చవిచూచి దివ్యానుభూతి పొందిన భాగ్యం గల శిష్యుల్లో నేనొకణ్ణి నా అనుభవంలోనూ, భావనలోనూ జగద్గురువులు శిష్యకోటిపై వాత్సల్యాన్ని వర్షించి, ఉద్ధరించిన సంఘటనలు ఎన్నెన్నో ఉన్నాయి. వాటిలో కొన్నైనా స్మరించుకుని, వాటినే కుసుమాలుగా భావిస్తూ శ్రీ జగద్గురువుల పాదాల చెంత ఒక పూలమాలగా అర్పిస్తూ ఒక శిష్యుడు తన తృప్తికొరకు చేసే అర్చన అని సహృదయులైన పాఠకులు భావించగలరని నా విన్నపం. నా ఆనందాన్ని పాఠకులూ పంచుకుంటే మరింత తృప్తి.

శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వాములవారు శ్రీ శారదా పీఠమునకు 36వ పీఠాధిపతులుగా దేదీప్యమానంగా విరాజిల్లుతున్నారు. వీరు వీరి గురువుల ప్రతిబింబమే. ఆ మాట శ్రీవారి గురువులే అనుగ్రహించారు. శ్రీశ్రీశ్రీ అభినవ విద్యాతీర్థ మహాస్వాముల వారే, నాకు అనుగ్రహించిన మంత్రాన్ని ఎలా అనుష్ఠించాలో బోధిస్తూ అన్నారు. "మీరు మంత్రానుష్ఠానం చేసే సమయంలో భృకుటిలో అమ్మవారిని దర్శించండి, శ్రీ శారదాంబమూర్తిలో మమ్మల్ని చూడండి, మాలో శ్రీ భారతీతీర్థ స్వామిని చూడండి. నిజానికి మేము ముగ్గురమూ ఒకటే. ఈ రహస్యం గ్రహించండి" నా ఆనందానికి అవధుల్లేవు. ఆస్తిక లోకమంతా ఇపుడు శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామి వారిని "నడయాడే శారదాంబ" అని భావించి, ఆరాధించి, దర్శించి తరిస్తున్నారు. శ్రీ చరణుల శిష్యవాత్సల్యానికీ అవధుల్లేవు. నా అనుభవాలు కొన్ని వివరించు కోవాలని నా కోరిక దీనికి ముందు కొన్ని విషయాలు పాఠకుల స్ఫురణకు తీసుకురావాలి. ఆదిశంకరుల వలెనే శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వాములవారు కూడా అవతారపురుషులే.



శ్రీవారి జీవిత విశేషాలు సింహావలోకనం చేస్తే సామ్యాలు తప్పక స్ఫురిస్తాయి. ఆదిశంకరులు తమ గురువులను అన్వేషిస్తూ శ్రీ గోవింద భగవత్పాదుల వారి సన్నిధికి చేరుకుంటారు. శ్రీ భారతీతీర్థ స్వామివారు కూడా (పూర్వాశ్రమంలో శ్రీ సీతా రామాంజనేయులుగా) గురువులను అన్వేషిస్తూ ఉజ్జయినీలో శిప్రానదిలో స్నానం చేసి వస్తున్న శ్రీశ్రీశ్రీ అభినవ విద్యాతీర్థ మహాస్వాముల వారికి సాష్టాంగ ప్రణామాలు చేసి శిష్యునిగా గ్రహించి, వేద శాస్త్రాలను అనుగ్రహింపమని ప్రార్థించారు. ఇది సామాన్య బాలునకు సాధ్యమా? శ్రీచరణులు ఆ ప్రార్థనను అంగీకరించుట, తరువాత సుమారు ఏడు సంవత్సరాల కాలంలో కృష్ణ యజుర్వేదంనందు, న్యాయ, వ్యాకరణ, పూర్వోత్తర మీమాంసాది సమస్త శాస్త్రములందు పరిపూర్ణ పాండిత్యం గడించడం, అవతార పురుషులకు కాక ఇతరులకు సాధ్యమా? సమాధానం మన అంతరాత్మకు తప్పక స్ఫురిస్తుంది. ఆదిశంకరుల వలె శ్రీవారికి సర్వవిద్యలు ద్యోతకమైనాయని శాస్త్రవేత్తల భావన. శ్రీచరణులు సమస్త వేదశాస్త్రముల నాచమించినట్టి అగస్త్యులు.

శ్రీ చరణుల ఆశీస్సులు అమోఘములనే విషయం భక్తులకు సువిదితమే. వీరు కరుణాసముద్రులు. వీరి శిష్య వాత్సల్యము నిరుపమానం! ఊహలకు అందేది కాదు. కేవలం అనుభవైక వేద్యమే. శ్రీచరణులు ఎందరో శిష్యులు, భక్తులపై వాత్సల్యము చూపి, వారిని కష్టాల నుంచి ఉద్ధరించి కాపాడిన సంఘటనలు ఎన్నెన్నో వివరింపలేం. "జగద్వంద్యుడైన జగద్గురువు" అను పుస్తకంలో వీటిని ఉటంకించారు. స్వవిషయంలో జరిగిన సంఘటనలు కొన్నిటిని వివరించడం సమంజసమని నా భావన. నాకు 1991 సంవత్సరంలో గుండెనొప్పి వచ్చింది. నిమ్స్‌లో చేర్చారు నా పిల్లలు. కొన్ని పరీక్షలు నిర్వహించిన వైద్యులు శస్త్రచికిత్స అవసరమని భావించారు. నా అనారోగ్యం శ్రీచరణుల దృష్టికి నేను తీసుకు వెళ్లేలోపే, హైదరాబాద్ నుంచి శృంగేరి వెళ్లిన భక్తుని ద్వారా శ్రీవారే మంత్రాక్షతలు అనుగ్రహించారు. తరువాత నేను ఒక మఠ భక్తునికిచ్చి నా విన్నపాన్ని పంపుకోవడం జరిగింది. నాకు శస్త్ర చికిత్స అవసరం లేదని నాకు పరిపూర్ణ ఆరోగ్యం తొందరగా లభిస్తుందని, మఠానికి నేను చాలా సంవత్సరాలు సేవ చేయవలసి ఉన్నదని సందేశం అనుగ్రహించారు. తరువాత శృంగేరి నుంచి అప్పటి కార్యదర్శి శ్రీ దక్షిణామూర్తిశాస్త్రిగారిని కూడా పంపి ఆశీర్మంత్రాక్షతలు అనుగ్రహించి నాపై అనూహ్యమైన శిష్యవాత్సల్యాన్ని చూపారు. ఈ విషయాలన్నీ నాకు మిత్రులు, ఆప్తులు, సహృదయులు డాక్టర్ శ్రీ శాంతారాంగారికి విన్నవించాను. వారి ప్రేరణతో డాక్టర్లందరూ సంప్రదించుకుని కొన్నాళ్లు మందులు వాడి చూడడమే మంచిదని నిర్ణయించారు. ఆశ్చర్యకరమైన విషయం ఒక వారం తరువాత ఆపరేషన్ అవసరం లేదని నిర్ణయించి మందులు వాడడం వల్లే ఫలితం లభిస్తుందన్నారు. శ్రీ జగద్గురువుల ఆశీస్సులు అమోఘం. వారి శిష్యవాత్సల్యానికి అవధుల్లేవు. శ్రీవారు భవిష్యద్ద్రష్టలు. ఇది వైద్యులకే ఆశ్చర్యం కలిగించింది.

(సశేషం)




(గత సంచిక తరువాయి)

కేవలం ఆత్మ శుద్ధి కోసం మాత్రమే, యోగులు తమ మమకారాసక్తిని విడిచిపెట్టి, శరీరము, మనస్సు, ఇంద్రియములు, మనస్సులతో తమ కర్మలను ఆచరిస్తుంటారు.

**యుక్తః కర్మఫలం త్యక్త్వా శాంతిమాప్నోతి నైష్ఠికీమ్ ।**
**అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే ॥ 5**

అన్ని క్రియాకలాపాల ఫలితాలను భగవంతునికే అర్పితము చేసి, కర్మ యోగులు శాశ్వతమైన శాంతిని పొందుతారు. అదే సమయంలో, తమ కామముచే(కోరికలచే) ప్రేరేపింపబడి, స్వార్థ ప్రయోజనం కోసం పనులు చేసే వారు, కర్మ ఫలములపై ఆసక్తి కలిగి ఉంటారు కనుక, కర్మ బంధములలో చిక్కుకుంటారు.''

**విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని ।**
**శుని చైవ శ్వపాకే చ పండితాః సమదర్శినః ॥**

''నిజమైన పండితులు, విద్యావినయ సంపన్నుడయిన బ్రాహ్మణుని, ఆవుని, ఏనుగుని, కుక్కని, చండాలుడిని సమ-దృష్టితో చూస్తారు.

**ఇహైవ తైర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః ।**
**నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్ బ్రహ్మణి తే స్థితాః ॥**

సమభావముతో ఉన్న మనస్సు కలిగినవారు, ఈ జన్మ లోనే జన్మ-మరణ చక్రమును జయిస్తారు. వారు భగవంతుని యొక్క దోషరహిత గుణములను కలిగిఉంటారు కాబట్టి పరమ సత్యములోనే (పరమాత్మలోనే) స్థితులై ఉంటారు.

**న ప్రహృష్యేత్ ప్రియం ప్రాప్య నోద్విజేత్ ప్రాప్య చాప్రియమ్ ।**
**స్థిరబుద్ధిరసమ్మూఢో బ్రహ్మవిద్ బ్రహ్మణి స్థితః ॥**

భగవంతుని యందే మనస్సు పెట్టినవారయి, దివ్య ఆధ్యాత్మిక జ్ఞానములో ధృడమైన అవగాహన కలిగి ఉండి మరియు భ్రమకు లోనుకాకుండా ఉన్నవారు, ప్రియమైనవి జరిగితే/లభిస్తే పొంగిపోరు. అలాగే ఏవేనా అప్రియమైనవి జరిగితే క్రుంగిపోరు.

**బాహ్యస్పర్శేష్వసక్తాత్మా విందత్యాత్మని యత్సుఖమ్ ।**
**స బ్రహ్మయోగయుక్తాత్మా సుఖమక్షయమశ్నుతే ॥ 6**

బాహ్యమైన ఇంద్రియ సుఖాలపై మమకారాసక్తులు లేనివాడు, ఆత్మ యందే దివ్యానందాన్ని అనుభవిస్తాడు. యోగం ద్వారా భగవంతునితో ఐక్యమై, అంతులేని ఆనందాన్ని అనుభవిస్తాడు.'

**యో-శీతః సుఖో-శీతరారామః తథాంతర్జ్యోతిరేవ యః ।**
**స యోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతో-ధిగచ్ఛతి ॥**

''ఎవరైతే తమలో తాము ఆనందంగా (రమిస్తూ) ఉంటారో, తమ లోపలనున్న పరమాత్మ యొక్క ఆనందాన్ని ఆస్వాదిస్తూ , లోపల ఉన్న జ్ఞానపు వెలుగుతో ప్రకాశిస్తూ ఉంటారో, అటువంటి యోగులు, భగవంతునితో ఏకమవుతారు. (భగవంతునిలో లీనమవుతారు)

**లభంతే బ్రహ్మనిర్వాణమ్ ఋషయః క్షీణకల్మషాః ।**
**ఛిన్నద్వైధా యతాత్మానః సర్వభూతహితే రతాః ॥**

ఎవరి పాపాలు నశిస్తాయో, ఎవరి సందేహములన్నీ నిర్మూలింపబడతాయో, ఎవరి మనస్సులు తమ అధీనములో ఉంటాయో, ఎవరైతే సమస్త ప్రాణుల క్షేమం కోసం ప్రయత్నిస్తుంటారో, అటువంటి పవిత్రమైన వ్యక్తులు, భగవంతునితో ఏకమవుతారు. (భగవంతునిలో లీనమవుతారు)


**కామక్రోధవియుక్తానాం యతీనాం యతచేతసామ్ ।**
**అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్ ॥ 7**

కామ-క్రోధములు లేనివారు, మనస్సుని నిగ్రహించుకొన్న వారు, తమను తాము తెలుసుకొన్న వారయిన సన్యాసులకు (ఆత్మ జ్ఞానం పొందిన సన్యాసులకు) అంతటా శాంతుడైన పరబ్రహ్మ పరమాత్మ కనిపిస్తాడు."

◆◆◆

## అధ్యాయం 4
# కర్మ

కర్మ అనేది సంస్కృత పదం. దీని అర్థం చర్య. కానీ ఇది సాధారణంగా ఇప్పుడు జరుగుతున్న దానికి మరియు భవిష్యత్తులో జరగబోయే వాటికి మధ్య ఒక నిర్దిష్టమైన సంబంధాన్ని సూచించే పదంగా వాడుకలో ఉంది. విషయాలు ప్రమాదవశాత్తు, అనుకోకుండా, క్రమరహితంగా జరగవు. అవి క్రమం తప్పకుండా జరుగుతాయి; కర్మలు ఒకదానికొకటి క్రమపద్ధతిలో అనుసరిస్తాయి.



ఒక విత్తనాన్ని భూమిలో నాటితే, అది కొద్దిగా కాండాన్ని పైకి పంపుతుంది. కాండం మీద ఆకులు పెరుగుతాయి. పువ్వులు వస్తాయి. ఆపైన పండ్లు వస్తాయి. పండ్లలో మళ్లీ విత్తనాలు ఉంటాయి. నాటిన ప్రతి ఒక్క విత్తనం మరలా వరుసగా కాండం, ఆకులు, పువ్వులు, పండ్లు, విత్తనాలను ఉత్పత్తి చేస్తుంది. ఒక రకానికి చెందిన విత్తనాలు అదే రకమైన మొక్కలను ఉత్పత్తి చేస్తాయి. వరి ధాన్యము వరిమొక్కలను ఉత్పత్తి చేస్తుంది; బార్లీ బార్లీని ఉత్పత్తి చేస్తుంది; గోధుమ గోధుమలను ఉత్పత్తి చేస్తుంది; కుసుమచెట్టు, (అనగా నిండా ముండ్లుకలిగిన ఒక చెట్టు, బ్రహ్మదండి అని మరొకపేరు. దీని పూలు పచ్చగా పెద్దవిగా ఉంటాయి) కుసుమచెట్టును ఉత్పత్తి చేస్తుంది; ముండ్ల జెముడు ముండ్లజెముడును ఉత్పత్తి చేస్తుంది. ఒక వ్యక్తి కుసుమచెట్టును విత్తినట్లయితే, అతను తీపి ద్రాక్ష పంటను ఆశించకూడదు; అతను ముళ్లు కలిగిన ముండ్లజెముడును నాటి, రసము కలిగిన యాపిల్‌పండ్లను దానినుండి సేకరించాలని ఆశించకూడదు. ఇది కర్మ, మనుష్యుల మధ్య ఉన్న సంబంధం. మనిషి ఈ బంధాన్ని తెలుసుకోవాలి. తాను ఫలితాన్ని ఆశించే దాని యొక్క విత్తనాన్ని మాత్రమే విత్తాలి. ఇది గుర్తుంచుకోవలసిన మొదటి విషయం.




తాడేపల్లి పతంజలి

ఒక చర్య మనకు కనిపించే విధంగా చాలా సులభంగా అర్థమయ్యే విషయం కాదు. ఈ విషయాన్ని ఉదాహరణతో ఇప్పుడు గమనిద్దాం. నేను ఒక వ్యక్తిని "మీరు పట్టణానికి ఎందుకు వెళుతున్నారు?" అని అడిగాననుకోండి. అతను ఇలా జవాబిస్తాడు: "నాకు ఒక జత బూట్లు కావాలి, నేను వాటిని అక్కడనుంచి తీసుకురావాలని అనుకొంటున్నాను;" లేదా: "నేను ఒక స్నేహితుడిని చూడాలనుకుంటున్నాను. అతను పట్టణంలో ఉన్నాడని నేను అనుకొంటున్నాను;" ఈ రకంగా అనేక విధాలుగా జవాబులు రావచ్చు. కానీ ఎల్లప్పుడూ: "నేను కోరుకుంటున్నాను, నేను అనుకొంటున్నాను కాబట్టి అలా నేను ప్రవర్తించాను." ఇలా ఈ మూడు భావాలు ఎప్పుడూ కలిసే ఉంటాయి.

ఇప్పుడు ఒక కోరికను విశ్లేషిద్దాం. దీనినే వాంఛ అని కూడా అంటారు; మనము ఏదైనా పొందాలని కోరుకుంటున్నాము - అది మొదటి దశ; అప్పుడు మనం దానిని ఎలా పొందాలో ఆలోచిస్తాము - అది రెండవ దశ; అప్పుడు మనం దానిని పొందే విధంగా వ్యవహరిస్తాము - అది మూడవ దశ. ఇది సాధారణ క్రమం; ప్రతి చర్య వెనుక ఒక ఆలోచన ఉంటుంది మరియు ప్రతి ఆలోచన వెనుక ఒక కోరిక ఉంటుంది.

చర్య, ఆలోచన, కోరిక అను ఈ మూడు విషయాలు - కర్మ అనే త్రాడులో మెలితిరిగిన మూడు దారాలు. వివిధ సందర్భాలలో మన చర్యలు మన చుట్టూ ఉన్న వ్యక్తులను సంతోషంగా లేదా సంతోషించకుండా ఉండేటట్లు చేస్తాయి; మన



చర్యలతో ఎదుటివారిని సంతోషపరిస్తే, మనమెప్పుడో ఆనందాన్ని ఒక విత్తనంలాగా నాటామని, అది మనకు ఇప్పుడు ఆనందాన్ని కల్పిస్తూ పెరుగుతున్నదని భావించాలి; ఒకవేళ మనం తోటి వారిని సంతోషపెట్టకపోతే, వారి విషయంలో ఎప్పుడో మనం దుఃఖాన్ని ఒక విత్తనంలాగా నాటామని, అందుకే అది మన ద్వారా వారికి అసంతృప్తిగా మారుతున్నదని భావించాలి. ఒకవేళ తోటివారిపట్ల మనం క్రూరమైన పనులు చేస్తే, ఎప్పుడో క్రూరత్వాన్ని ఒక విత్తనంలాగా నాటామని, అది ఇప్పుడు మనలో పట్ల క్రూరత్వంగా పెరుగుతున్నదని భావించాలి.

మనం మంచి పనులు చేస్తే, మనం దయను విత్తనంలా పూర్వ జన్మలో నాటితే, అది ఈ జన్మలో మన పట్ల దయగా పెరుగుతుంది. మన చర్యల ద్వారా మనం ఏమి నాటుతున్నామో అదే మనకు తిరిగి వస్తుంది. ఇది కర్మ.

అయితే ప్రతి కర్మ వెనుక ఆలోచన ఉంటుంది. ఆలోచన అంటే పనికి సంబంధించిన మన పాత్ర అని పిలువవచ్చు. మనలో ఉన్న స్వభావం మరియు మనస్సును ఈ పాత్ర తెలియ చేస్తుంది. మనం ఒక విషయం గురించి గొప్పగా ఆలోచించినప్పుడు, మన మనస్సు ఆ విషయంలా మారుతుంది. మనం దయతో ఆలోచిస్తే, మనం దయతో ఉంటాము; మనం క్రూరంగా ఆలోచిస్తే, మనం క్రూరంగా మారతాము; మనం మోసపూరితంగా ఆలోచిస్తే, మోసపూరితంగా మారతాము; మనం నిజాయితీగా ఆలోచిస్తే మనం నిజాయితీగా ఉంటాం.

ఈ విధంగా తదుపరి జన్మలోని మన పాత్ర ఈ జన్మలోని మన ఆలోచనల ద్వారా తయారవుతుంది. మనం మళ్ళీ జన్మ ఎత్తినప్పుడు, ఇప్పుడు మన ఆలోచనల ద్వారా తయారయిన పాత్రతో మనం పుడతాము. మన స్వభావం ప్రకారం మనం ప్రవర్తించినప్పుడు, దయగల వ్యక్తి దయగా ప్రవర్తించినప్పుడు, క్రూరమైన వ్యక్తి క్రూరంగా ప్రవర్తించినప్పుడు - ఇలా ఏ రకంగా ఉంటే ఆరకంగా - మన ప్రస్తుత జన్మలోని ఆలోచనలను అనుసరించి, మన తదుపరి జన్మలోని పుట్టుకల లేదా సంఘటనల ఫలితాలు ఉంటాయని సులభంగా చెప్పవచ్చు. ఇదే కర్మ.

కానీ ఆలోచన వెనుక కోరిక ఉంది. ఇప్పుడు మనం కోరుకునే కోరిక మనం కోరుకున్న వస్తువుని తరువాత జన్మలో తీసుకువస్తుంది. అయస్కాంతం మెత్తటి ఇనుమును ఆకర్షిస్తున్నట్లుగా, కోరిక వస్తువులను ఆకర్షిస్తుంది. మనం డబ్బును కోరుకుంటే, మరొక జీవితంలో మనం ధనవంతులమయ్యే అవకాశం ఉంటుంది. మనం విద్య నేర్చుకోవాలని కోరుకుంటే, మరొక జీవితంలో మనం బాగా నేర్చుకునే అవకాశం ఉంటుంది. మనం ప్రేమను కోరుకుంటే, మనం ప్రేమించబడే అవకాశం ఉంటుంది. మనం అధికారాన్ని కోరుకుంటే, తరువాత జన్మలో మనము అధికారికంగా శక్తిమంతమయ్యే అవకాశం ఉంటుంది. ఇదే కర్మ.



విద్యార్థి దీనిని పూర్తిగా అర్థం చేసుకునే వరకు మళ్లీ మళ్లీ ఆలోచించాలి. అతను దీనిని పూర్తిగా అర్థం చేసుకున్నప్పుడే, అతను కర్మ యొక్క మరింత క్లిష్టమైన సమస్యల గురించి బాగా ఆలోచించగలడు. కర్మను ఒకే వాక్యంలో ఇలా క్లుప్తంగా చెప్పవచ్చు: మనిషి ఈ జన్మలో ఏమి నాటుతాడో అదే ఫలితాన్ని తరువాతి జన్మలో పొందుతాము. (ఎవరు చేసిన కర్మ వారు తరువాతి జన్మలో అనుభవించక తప్పదు).

కానీ విద్యార్థి ఇలా అడగవచ్చు: "ఇప్పుడు నా చర్యలు నా గత ఆలోచనల ఫలితమైతే, నా గత ఆలోచనలు అంతకు ముందున్న నా గత కోరికల ఫలితమైతే, నేను నిస్సహాయంగా బంధించబడలేదా? నేను అనుకున్నట్లుగా ప్రవర్తించాలి. నేను కోరుకున్నట్లుగా నేను ఆలోచించగలగాలి. నన్ను ఏదీ బంధించ కూడదు. "ఈ భావన నిజం. కానీ కొంత వరకు మాత్రమే; ఎందుకంటే కొత్త అనుభవాలను పొందుతున్నప్పుడు మనం నిరంతరం మారుతూ ఉంటాము. జీవుడు మరింత జ్ఞానాన్ని పొందుతాడు. ఆ జ్ఞాన సహాయంతో తన కోరికల పద్ధతిని మార్చుకునే అవకాశం ఉన్నది. మరో మాటలో చెప్పాలంటే, మనం గతంలో ఒక నిర్దిష్ట మార్గంలో కోరుకుని ఆలోచించి ప్రవర్తించాము. ఆ మార్గం కాదనుకొని ఉత్తమమైన దానిని కోరుకునే కొత్త అవకాశం, వేరే విధంగా ఆలోచించే పద్ధతి కూడా ఆ గతంలో కూడా మనకు అందుబాటులో ఉంది; కొత్త అనుభవాల ద్వారా, మనం గతంలో చేసినట్లుగా వ్యవహరించడం వల్ల కలిగే చెడు పరిణామాలను మనం గ్రహించి ఆ పద్ధతులను మానేయకలగాలి. ఈ మార్పు తరువాతి జీవితంలో ఏ సమయంలోనైనా వాస్తవంగా మారవచ్చు. (అనగా మంచిచెడులను చూడకలిగే జ్ఞానం భగవంతుడు మనకు కల్పించాడు. ఆ జ్ఞానంతో ఈ జన్మలో మంచిని ఆచరించి తరువాత జీవితంలో ఉత్తమ ఫలితాలను పొందవచ్చని భావం). (సశేషం)




(గత సంచిక తరువాయి)

జీవన నిర్వహణమునకు ఖర్చు వెచ్చములు సరిపుచ్చుట మిక్కిలి కష్టమవుతున్నా, తమ దారిద్ర్యమును గూర్చి ఎక్కువగా చింతించి మనస్సంకోచము పొందేది కాదాతల్లి! ఈ ఇరువురూ ఉన్నదానితోనే తృప్తిపొందేవారు. వారి జీవనమే భగవత్కైంకర్యం అయింది. దారిద్ర్యము గాని సంపదలు గాని, చివరి వరకు శాశ్వతములా? విజ్ఞులైన ఆ దంపతులకీ విషయమున చింతలేదు. కాని జీవితములో ఎట్టివారికైనను ఏదో ఒక రీతి చింత ఉంటూనే ఉంటుంది. అలాగే వీరికీ ఒక కొరత ఉంది. సంతానం లేకపోవడమే ఆ కొరత. తమ వంశాంకురము లేకపోయెనే అని బాధపడుతుండేవారు. బిడ్డలు లేని ఇల్లు దేవుడు గుడి వంటిదే కదా!

వారి కసలు సంతానము కలుగకపోలేదు. బిడ్డలు పుట్టారు. కానీ పుట్టిన వారంతా అల్పాయుష్కులూ గృహంలో శూన్య మొనర్చిపోయారు. ఆ ఇల్లు బిడ్డలు లేక శూన్యముగా నున్నదన నేమి? బిడ్డలు కలిగి వారి వలన, వారి ఆటపాటల వలన ఇల్లు కళకళలాడుతూ సంతోషానికి నిలయమవుతుందని ఆశిస్తుండగా బందిపోటుగా అపమృత్యువు హరించేది. సంతోషాన్ని వెన్నంటే దుఃఖం వచ్చి అణచివేసేది. ఒకరా ఇద్దరా? పదముగ్గురు బిడ్డలను ఇచ్చినట్లే ఇచ్చి విధి వారికి దక్కనీయక శాస్త్రిగారి గృహాన్ని దుఃఖనిలయం చేసింది.

అయినా శాస్త్రిగారు తత్త్వవేత్తలు కావడంతో ప్రయత్నపూర్వ కంగా మనస్సును సమాధానపరచుకున్నారు. పూర్వజన్మములలో చేసిన కర్మలకు ఇక్కడ ఫలమనుభవించవలసిందే కదా! ప్రారబ్ధం అనుభవం వల్లనే నశించాల్సి ఉంది అని నిశ్చయిం చుకొని దుఃఖమనుభవించేవారు. జన్మాంతరాలలో చేసిన శు భాశుభకర్మఫలములను అనుభవింపక ఎలా తప్పుతుంది? రాదగినదెల్ల రానిమ్ము. వచ్చినవాని కన్నింటికీ ధైర్యముతో నెదయొడ్డి నిలవవలసినదే! శాస్త్రిగారి మనోభావన అది. బిడ్డల చావునే తలచుకొని ఆ దుఃఖమును పదేపదే మనస్సున నిలుపు కొనుట అనుచితమని శాస్త్రిగారి అభిప్రాయం. సుఖదుఃఖముల యెడల మనస్సును సమానంగా నిలిపిన శాస్త్రిగారు స్థితప్రజ్ఞులై ధర్మనిర్వహణ నిరతులై ఉండేవారు.

కాని ఆ తల్లి లక్ష్మమ్మ యెట్లుండెను? కనిపెంచిన తల్లి దుఃఖమున కంతుండునా; నవమాసములు మోసి, ఎన్నెన్నో కలలుగని ఉవ్విళ్లూరుచూ కల్పనారాజ్యమున విహరించెడి తల్లి మనస్సు తన ఆశావిశ్వాసములకాధారమై తన జీవనజ్యోతియైన శిశువును చూచుచుండగనే విధి యెత్తుకొనిపోయినప్పుడు ఎంతగా క్రుంగిపోవును? ఆ మాతృహృదయ మనుభవించెడి వేదనకు మితియుండునా? ఆ కడుపు దుఃఖమువలన కన్నీటిధారకు విశ్రాంతియుండునా? బిడ్డలే కలుగక బిడ్డలు లేరన్నచో మాతృత్వము నపేక్షించెడి స్త్రీ పొందెడి దుఃఖము వేరు అప్పుడు బిడ్డలు లేరన్న దొక్కటే దుఃఖము. అలా కాక కలుగుతూ వారు బతికి బట్టగట్టి తన్నుద్ధరింతురని నమ్ముచున్న తల్లి మనస్సునకు ఆ బిడ్డల చావువలని శోకమవర్ణనీయం. శాస్త్రిగారెంతగా సమాధానపరచుటకు ప్రయత్నించినా లక్ష్మమ్మకు దుఃఖ ముప్పొంగుచెండెడిది. మరల మరల స్మృతికి వచ్చి బాధించుచుండెడిది. శాస్త్రిగారు పురాణేతిహాసముల

యందలి నిదర్శనముల నెన్నింటినో వివరించి జీవ మశాశ్వత మనియు, పుట్టినవారి కందరకు ముందువెనుకలుగా చావు తప్పదనియు చెప్పగా చెప్పగా ఆమె మనస్సు కొంచెముగా కుదుటపడుచుండెడిది. ఆయన వెళ్లగానే ఆమె మనస్సు ఎటెటో తిరిగి తిరిగి ఏవేవో ఊహించుకొని చిట్టచివరకు దుఃఖమునకే నిలయమయ్యెడిది. ఏ విషయమును గూర్చి ఊహించినను విచిత్రముగా నాలోచనలన్నియు వచ్చి వచ్చి తమ దుఃఖము నందే నిలుచుచుండెడివి. ఆమె మనఃపటలముపై తమకైన ఈ దారుణ వేదన తమ బిడ్డలచావు, ఒకదాని వెంట నొకటిగా ఘటించిన దుఃఖపరంపర- ఇవియే నిలుచుచుండెడివి.

జీవితముగాని జీవితములో ననుభవమునకు వచ్చు కష్ట సుఖములు గాని కలకాలము నిలుచునవి కావని తెలిసి నిబ్బరముగా నుండవలదా? దుఃఖములలో క్రుంగక, సుఖములలో పొంగక మనస్సును సమముగా నిలిపియున్నచో కొంచెమైనను శాంతి లభించును గదా! తత్త్వ దృష్టితో ఆలోచించిన మనస్సు ఇట్టివానిని గూర్చి తనలో తానే చర్చించుకొని నిలకడ నందును. సరియైన దారిలో నడచుటకు ప్రయత్నించును. నిజమే! కాని అందరు ఆ దృష్టితో నాలోచింపగలరా? దుఃఖ సమయములలో మనస్సును స్వస్థతతో నుంచుకొనగలవారెంతమంది? భావనాప్రధాన మైన మనస్సు గలవారు సుఖదుఃఖములు కలిగినప్పుడు వానితో పారవశ్యము నందు




దురు. అట్టివారి మనస్సు స్వస్థతనందుట చాలా కష్టము. అభ్యాసవశమున పదేపదే మనస్సును నిగ్రహించుట వలన కొంతమటుకు స్వస్థత పొందవచ్చు. శాస్త్రిగారి మనస్సు ఆలో చించు స్వభావము కలదికాగా లక్ష్మమ్మ మనస్సు భావనాప్రధాన మైనది. ఆమెకు స్వస్థత లభింపవలెనన్న ఆమె మనస్సును తొలుచుచున్న తీవ్ర దుఃఖమునుండి అన్య విషయముల వైపు నకు మరలించాలి. అందుల కా ఇల్లు, ఆ పరిసరాలు, ఆ గ్రామం అన్నీ విడిచి దూరము పోయినచో ఏమైనా సాధ్యము కావచ్చును. ధర్మపత్ని మనస్సుకు తగిలిన తీవ్రా ఘాతము, ఆమె అనుభవించుచున్న దారుణ దుఃఖము ఇవి కొంచెమైనను తగ్గి ఆమెలో తిరిగి జీవితోత్సాహము కలుగవలెనన్న స్థానము మార్చుటొక్కటే మార్గమని శాస్త్రి నిశ్చయించుకొనిరి.

### 3

శృంగేరిని విడిచి మరెచ్చటనో దూరప్రదేశమున నివసింప వలెనని శాస్త్రిగారనుకొనలేదు. కొన్నాళ్లపాటు తీర్థయాత్ర చేసినచో స్థానము మార్పువలనను, కొత్త కొత్త జనులతో పరిచయము వలనను, ఈ విశాల జగత్తులో తనకంటె దుఃఖితులైన వారు కష్టములందున్నవారు కలరని తెలిసి భార్య దుఃఖమణగి పోవచ్చునని ఆశించిరి. పుణ్యస్థల దర్శనము వలన, భగవత్కృప వలన ఆమె మనస్సు తన సంక్షోభమును విడనాడి ఉత్సాహము పొందవచ్చును. ఎల్లప్పుడు కుంగిపోవుచున్న ఆమె శాంతి సమాధానములను పొందవచ్చును. ఈ విధముగా శాస్త్రిగారు కొన్నాళ్లు యోచించిరి. వారి యాలోచన బలపడిన వెంటనే పత్నితో నా విషయము ప్రస్తావించిరి. శాస్త్రిగారి మాటలు విని ఆమె కూడా ఉత్సాహితమయినది.

ఇంతలో కొందరు శాస్త్రిగారు నివసించుచున్న ఇంటిలో ఏదో వాస్తుదోషమున్నదని, ఆ కారణం వలనే వారి సంసారమునకు ఇట్టి కష్టపరంపరలు సంభవించు ఉండవచ్చునని అనుమానం ప్రకటించారు. ఆ ఇల్లు విడిచిపెట్టి మరొక ఇంటికి వెళ్లడం మంచిదని సూచించారు. తమ కష్టాలకన్నింటికీ తమ పూర్వజన్మ కర్మములే కారణమని నమ్మినవారు శాస్త్రిగారు. తమ హితమిత్రులు చేసిన ఈ సూచనను గురించి వారు ఆలోచించారు. తమ కష్టనష్టములకు ఈ ఇల్లు ఎలా కారణమవుతుంది? ఇల్లు విడిచి వేరే ఇంటికి పోయినంత మాత్రాన కష్టనష్ట ములు అంతమవుతాయనడానికి ఆధారమేము న్నది? ఇప్పుడు తాను అనుభవిస్తున్న దానికి పూర్వకర్మ కారణమైనచో ఈ జన్మము నందొ నర్చు సత్కర్మాచరణానికి సత్ఫలము కావల యును గదా! ఇలా ఆలోచించి శాస్త్రిగారు మనస్సును సమాధానపరుచుకున్నారు.

తీర్థయాత్రకి వెళ్లాలని మొట్టమొదట వారి మనస్సునకు తోచినప్పుడు మనోలక్షణాన్ని అనుసరించి చంచలమైన మనస్సులో ఉద్భవించే నూరారు తరంగములలో ఇది ఒకటని శాస్త్రిగారు ఊరకున్నారు. కాని అదే ఆలోచన పదేపదే మనస్సునకు వచ్చి నిలకడ పొందగా ఇది దైవప్రేరణయను దృఢవిశ్వాస మేర్పడింది. తాము తీర్థయాత్ర చేయాలన్నది భగవంతుని ఆజ్ఞ యని వారు నమ్మారు.

శాస్త్రిగారు తీర్థయాత్రను గూర్చి ప్రస్తావించిన మరునాటి నుంచే లక్ష్మమ్మ ప్రయాణ సన్నాహాలు చేయసాగింది. భావుకయైన ఆమె మనస్సునందే చిత్రవిచిత్ర సన్నివేశములను చిత్రించుకొనుచు సంతోషమును అనుభవించేది. ప్రయాణకాలా నికి అవసరమైన తినుబండారాలను ఉత్సాహంతో సమ కూర్చెడిది. (సశేషం)

**- చెఱుకుపల్లి జమదగ్ని శర్మ**

# శ్రీమద్దేవీభాగవతం

## నవమ స్కందం



(గత సంచిక తరువాయి)

రాధ ఆయన వక్షఃస్థలంపై ఉన్నది. తాంబూలాన్ని అందిస్తున్నది. ఆ సమయంలో బ్రహ్మ తన కుడివైపున విష్ణువు, ఎడమవైపున శివుడు ఉండగా, కృష్ణుని దగ్గఱకు వెళ్ళాడు. దగ్గఱగా వెళ్ళినపుడు రాధాకృష్ణులు తేజస్స్వరూపులుగా బ్రహ్మకు కనబడ్డారు. వారి దగ్గఱ ఉన్నవారందరూ, మగవారు కృష్ణులుగా, స్త్రీలు రాధలుగా బ్రహ్మకు దర్శనం ఇచ్చారు. రెండు చేతులు ధరించి, మురళీ ధరించి, వనమాలలు మెడలో వేసుకొని, నెమలి పింఛం ధరించి శాంతమూర్తులు, కౌస్తుభధారులు అయిన వారిలో ఎవరు కృష్ణుడో, ఎవరో పరిచరులో బ్రహ్మ గ్రహించలేకపోయాడు. హఠాత్తుగా అందరూ కృష్ణుని గా మారడం కూడా బ్రహ్మ చూచాడు.

అది చూచి బ్రహ్మ ఆశ్చర్యంతో కన్నులు మూసుకొని కృష్ణుని భక్తితో ధ్యానించాడు.

**శ్లో॥ దదర్శ కృష్ణమేకంచ రాధావక్షః స్థలస్థితమ్**
**స్వపార్షదైః పరిభృతం గోపీమండల మండితమ్**
**పునః ప్రణేముః తం దృష్ట్వా తుష్టువుః పరమేశ్వరమ్ ॥**

(నవమస్కంధం.అ.13.శ్లో.107.108)

ఆ సమయంలో కృష్ణుడు బ్రహ్మను కళ్ళు తెఱచి చూడమనగా ఆతడు చూసాడు. ఆ సమయంలో అతనికి ఒక్క కృష్ణుడు మాత్రమే కనిపించాడు. కృష్ణుని వక్షంపై రాధ కూర్చుని ఉన్నది. కృష్ణుని చుట్టూ పార్షదులు ఉన్నారు. గోపికలు ఆయనను చుట్టూ గుమిగూడి ఉండి ఆయన సౌందర్యాన్ని పెంచుతున్నారు. అప్పుడు బ్రహ్మాది దేవతలు కృష్ణుని స్తుతించారు.

శ్రీకృష్ణుడు వారితో ఇలా అన్నాడు - బ్రహ్మా! విష్ణూ! శివా! నా దగ్గఱకు రండి. మీకందఱకూ శుభం కలుగుగాక! మీరు గంగ కోసం వచ్చారని నాకు తెలుసు. గంగ రాధ తన జలాలను త్రాగివేస్తుందనే భయంతో నా పాదాలలో దాగి ఉంది. రాధా భయం ఆమెకు తొలగించేదాకా, ఆమెను మీకు నేను చూపించను. అప్పుడు బ్రహ్మ శ్రీకృష్ణ పూజిత అయిన రాధను ఆరాధించి, స్తోత్రం చేసాడు- "ఒకప్పుడు రాస మండలంలో శంకర సంగీతానికి పులకించిన రాధాకృష్ణుల శరీరావయవాల నుండి గంగ పుట్టింది. ఆమె మీకు ప్రియపుత్రిక వంటిది. గంగ నీ మంత్రాన్ని జపిస్తూ, నిన్ను పూజిస్తున్నది. ఆ మంత్రప్రభావం వల్ల చతుర్భుజాలు ధరించిన శ్రీహరి, వైకుంఠాధిపతి ఆమెను భరిస్తాడు. ఆమె తన ఒక కళాంశతో, భూమిపై ప్రవహిస్తుంది. సముద్రంలో కలసి సముద్రపత్ని అవుతుంది. అమ్మా! గోలోకంలో గల గంగ అన్ని లోకాలలోనూ ఉండుగాక! నీవు దేవతలకు ఈశ్వరివి. గంగ నీకు పుత్రిక" అని బ్రహ్మ ప్రార్థించగా రాధ విని నవ్వింది. నీ మాటలు నాకు అంగీకారాలే అన్నది. ఆమె అంగీకరించగానే శ్రీకృష్ణుని కాలి బొటన వ్రేలి నుండి గంగాదేవి ఆవిర్భవించింది. జలరూపంతో బాటుగా నిజరూపం ధరించి రాధాకృష్ణుల వద్ద వినయంగా, శాంతస్వరూపిణియై నిలబడింది. కృష్ణపాదోద్భవ అయిన గంగను శివుడు శిరస్సున ధరించాడు. బ్రహ్మ కమండలంలో ధరించాడు. బ్రహ్మ గంగకు రాధామంత్రాన్ని ఉపదేశించాడు. మంత్రంతో బాటుగా స్తోత్ర కవచ పూజావిధానాలు కూడా ఉపదేశించాడు. సామవేదంలో గల పురశ్చర్యా విధానాన్ని అందించాడు. గంగ రాధను స్తుతించి



డా॥ వద్దిపర్తి పద్మాకర్

వైకుంఠానికి వెళ్ళింది.

మునీ! లక్ష్మి, సరస్వతి, గంగ, తులసి, విశ్వపావని అయిన తులసి - వీరు నారాయణ భగవంతుని పత్నులు. అనగా ఆయన ద్వారా భరింపబడేవారు. అనంతరం శ్రీకృష్ణుడు అందరికీ అర్థం కానిది, తెలియనిది అయిన కాలవృత్తాంతం బ్రహ్మకు వివరించాడు - శ్రీకృష్ణుడు ఇలా అన్నాడు - "బ్రహ్మా! విష్ణూ! మహేశ్వరా! మీరంతా గంగను స్వీకరించండి. కాలవృత్తాంతం మీకు చెపుతాను. వినండి. మీరు, అన్య దేవతలు, మునులు, మనువులు, సిద్ధులు, యశస్సు కలవారు ఇక్కడకు వచ్చారు. మీరందరూ గోలోకంలో కాల ప్రభావానికి లోనుకాక, సుఖంగా జీవిస్తారు. విశ్వము ప్రస్తుతం జలమయ మైంది. కల్పం పూర్తి అయ్యింది. అనేక బ్రహ్మాండాలలో గల బ్రహ్మాది దేవతలు నాలో లీనమైపోయారు. వైకుంఠం తప్ప తక్కిన లోకాలన్నీ నీటిలో మునిగిపోయాయి. బ్రహ్మా! మరల బ్రహ్మాండాలను సృష్టించు. గంగ అన్ని లోకాలలోనూ ప్రవహిస్తుంది. ఇంకా అనేక బ్రహ్మలను, బ్రహ్మాండాలను నేను సృష్టిస్తాను. ఇక వెళ్ళిరండి." కృష్ణుడు ఇలా అనగానే దేవతలు తమ కార్యాలలో నిమగ్నులయ్యారు. గంగ అన్ని లోకాలలోనూ ప్రవహించసాగింది. విష్ణు పాదాల నుండి పుట్టిన గంగ 'విష్ణుపది' అని పిలవబడింది. ఇది గంగా చరిత్రం. నారదా! ఈ చరిత్ర విన్నవాడు సుఖాలను, మోక్షాన్ని కూడా పొందుతాడు, అని నారాయణుడు నారదునికి గంగా వృత్తాంతం వివరించాడు.

నారదుడు మరల నారాయణునితో ఇలా అన్నాడు- లక్ష్మి, సరస్వతి, గంగ, తులసి - ఈ నలుగురూ నారాయణప్రియలు అన్నావు. గంగ నారాయణప్రియ ఎలా అయ్యింది?

నారాయణుడు ఇలా అన్నాడు- రాధాకృష్ణాంగసంభూత గంగ. ద్రవరూపంలో ఉంటుంది. నిత్యం నవయౌవనంలో ఉంటుంది. సుశీలురాలు. పరమ సుందరి. కేవలం కృష్ణస్వరూపుడైన వాడిని మాత్రమే వరిస్తానని పలికింది. అప్పుడు రాధ, గంగా జలాలను త్రాగివేయాలని కోరగా, గంగ శ్రీకృష్ణుని పాదాలను శరణుజొచ్చింది. శ్రీకృష్ణుడు ఆమెను పాదాలలో దాచడంతో గోలోకంలో నీరు లేకపోయింది. అప్పుడు బ్రహ్మ గోలోకానికి వెళ్ళాడు.

(సశేషం)



# శ్రీ సాందీపని గురుకుల సేవాట్రస్ట్

Founded By:Maharanyam Sri Sri MuraliDhara Swamiji (Chennai)



Sri Hari

మన సనాతన ధర్మంలో మన జీవన ఆధారం వేదం, వేదం మన హిందూ ధర్మానికి భారతదేశానికి హృదయం వంటిది. ఎటువంటి సౌకర్యాలు లేని ప్రాచీన కాలంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని మహాత్ములు,ఋషులు చాలా కష్టపడి వేదాన్ని సంరక్షించి ఇప్పుడు మన తరానికి అందించారు. వాళ్ళు అందించిన వేదాన్ని కాపాడవలసిన బాధ్యత మన అందరి మీద ఉన్నది.

హైదరాబాద్ నగరంలో ECIL సాకేత్, కాప్రా నందు శ్రీ ప్రేమిక వేదాశ్రమం అను పేరుతో శ్రీ కృష్ణ యజుర్వేద పాఠశాల నిర్వహింపబడుతున్నది, కావున ఆస్తిక జనులందరూ ఈ వేద పాఠశాలకు ధన, వస్తు రూపేణ సహాయ సహకారములు అందించి ఆ వేదమాత యొక్క అనుగ్రహమునకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నాము.


ఈ వేద పాఠశాల యందు బ్రాహ్మణ సమారాధన తమ తమ గోత్ర నామములతో చేయించుకున్న వారికి ప్రసాదముగా కుంకుమ, మంత్రాక్షతలు తగు రసీదు పంపడం జరుగుతుంది.

ఆ వేదమాత యొక్క అనుగ్రహం అందరికీ లభించుగాక

Donation Type:One Day Samaradhana-Rs.5000/- One Vidhyarthi Expenses/Month-Rs.8000/- One Day Patasala Expenses-Rs.14000/-
Donations can be made by cheques favoring " SRI SANDEEPANI GURUKULA SEVA TRUST (A.P.)"
donation can be made by online fund transfer : IFSC Code : **SBIN0012739**
Account Number : **34134951509** Name : SRI SANDEEPANI GURUKULA SEVA TRUST (A.P.),
Branch : SAKETH (HYDERABAD) UPI:ssgsthyd@icici

**Donations are eligible for exemption U/S 80G of Income - Tax Act**

**Admin & Patasala Address : Door no.1-1-31/399A, Lane - 26,Phase-1 Saket nagar,Saket, Kapra, Hyderabad-62. cell:9440875114 - 8667000419**




# మహాభారతసారసంగ్రహము

148

(గత సంచిక తరువాయి)

**తదైవ నిహతో రాజన్ యదైవ నిరపత్రపః,**
**నిన్దితశ్చ మహారాజ! పృథివ్యాం సర్వరాజభిః.**
**ఈషత్కార్యో వధస్తస్య యస్య చారిత్రమీదృశమ్,**
**ప్రస్కన్దేన ప్రతిష్టబ్ధశ్ఛిన్నమూల ఇవ ద్రుమః.**

(ఉద్యోగపర్వం 73.26)

అందుచేత అలాంటివాళ్లని వధిస్తే పాపం ఏమీ లేదు. నేను శాంతిప్రయత్నాలు చేయడం చేస్తాను. నువ్వు మాత్రం యుద్ధానికి సిద్ధంగా ఉండు'' అన్నాడు కృష్ణుడు.

భీమసేనుడు శ్రీకృష్ణునకు తన అభిప్రాయం చెపుతూ- ''మధుసూదనా! భరతవంశం అంతా నాశం కాకుండా ఉండేటట్లు చూడు. దుష్టుడైన దుర్యోధనునితో శాంతి గూర్చియే మాటలాడు. పూర్వం ఆయా యుగాంతాలలో పద్దెనిమిది మంది దుష్టులైన రాజులు పుట్టి తమ బంధుమిత్రాదుల వినాశనానికి కారణమైనారని వింటున్నాం. ఈ యుగాంతంలో దుర్యోధనుడు అందుకే పుట్టినట్లు తోస్తూన్నది. అందుచేత భరతవంశం నశించకుండా శాంతి కోసమే ప్రయత్నం చెయ్యి'' అన్నాడు.

భీముని నోటి నుంచి ఆ మాటలు విన్న శ్రీకృష్ణుడు ఆశ్చర్యపోయాడు. పర్వతం తేలిక అయి పోయిందా? నిప్పు చల్లగా అయి పోయిందా అనుకొన్నాడు.



కీ.శే. ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు

భీమసేనా! ఎప్పుడు చూచినా యుద్ధం యుద్ధం అని కలవరించే నువ్వు కూడ ఈనాడు ఇలా మాట్లాడుతున్నావేమిటి? నువ్వు ఇలా దిగాలు చెందడం బాగులేదు. లే, యుద్ధానికి లే.

**ఉత్తిష్ఠస్వ విషాదం మా కృథా వీరో స్థిరో భవ,**
**న చైతదనురూపం తే యత్తే గ్లాని రరిందమ.**

(ఉద్యోగపర్వం 75.23)

అన్నాడు.

వాసుదేవుని మాటలు వినగానే భీమసేనుడు ఉత్తమాశ్వం ఒక్క కొరడాదెబ్బకు లేచినట్లు ఒక్క మాటున లేచాడు. ''కృష్ణా! నేను కేవలం కృపావశం చేత ఇలా మాటలాడుతున్నాను కాని నాకేమాత్రమూ విషాదం లేదు. చిన్నతనం నుంచీ నా విషయం తెలిసిన నువ్వు కూడ నన్నీ విధంగా ఎలా అనుకొన్నావో తెలియదు. యుద్ధరంగంలో నేనెలా విజృంభిస్తానో చూడు'' అన్నాడు.

"భీమసేనా! కేవలం నిన్ను రెచ్చగొట్టడం కోసం ఇలా అన్నాను. కానీ నీకు విషాదం అనేది లేదను విషయం తెలియక కాదు. వాళ్లు శాంతిని అంగీకరించారా- మంచిదే; లేకపోతే యుద్ధం తప్పదు" అన్నాడు కృష్ణుడు.

"చెప్పవలసిన మాటలన్నీ మా అన్నగారు చెప్పారు కదా. మీకు ఏది హితమో ఆలోచించి ఆ విధంగా చెయ్యి" అని అర్జునుడు కృష్ణునితో అన్నాడు.

అర్జునా! నా ప్రయత్నం నేను చేస్తాను. ఏమైనా యుధిష్ఠిరునికి ఐశ్వర్యం లభిస్తే దుర్యోధనుడేనాటికీ సహించలేడు. ఆ దుష్టులు ముగ్గురూ వానికి చెడు బోధిస్తూనే ఉంటారు.

నీ మధ్యా నా మధ్యా భేదం కల్పించాలని కూడ దుర్యోధనుడు అనేక సమయాలలో ప్రయత్నాలు చేశాడు. నేను అలా జరగనివ్వలేదు.

**అసకృచ్చాప్యహం తేన త్వత్కృతే పార్థ భేదితః,**
**న మబయా తద్ గృహీతం చ పాపం తస్య చికీర్షితమ్.**

(ఉద్యోగపర్వం 79.14)

శాంతికి వాళ్లెలాగా ఒప్పుకొనరు. ఏమైనా నేను ధర్మరాజు శాసనం ప్రకారం వెళ్లాలి కదా, వెళ్లి వస్తాను. దుర్యోధనుడు ఏమి చేయదలచాడో కూడ తెలుసుకోవాలి కదా?

**సర్వథా తు మయా కార్యం ధర్మరాజస్య శాసనమ్,**
**విభావ్యం తస్య భూయశ్చ కర్మ పాపం దురాత్మనః.**

(ఉద్యోగపర్వం 79.21)

అని అర్జునునితో శ్రీకృష్ణు డన్నాడు.

నకులు శ్రీకృష్ణునితో ఇలా అన్నాడు- మాధవా! మా అన్నగార్లు ముగ్గురూ తమ అభిప్రాయం చెప్పారు కదా? ఆ సమయానికి ఏమి చేస్తే బాగుంటుందో అది చెయ్యి.

మనం ఒకటి అనుకొంటే అది మరొక విధంగా అవుతుంది. లోకంలో మానవుల బుద్ధులు కూడా మారిపోతూంటాయి.

**అన్యథా చిన్తితో హ్యర్థః పునర్భవతి సో న్యథా,**
**అనిత్యమతయో లోకే నరాః పురుషసత్తమ.**

(ఉద్యోగపర్వం 80.6)

ఎందుచేతననగా - మేం వనంలో కనబడకుండా ఉన్నప్పుడు లోకుల ఆలోచనలు వేరుగా ఉండేవి. మేం తిరిగి రాగానే వాళ్ల ఆలోచనలలో కూడ మార్పు కనబడుతున్నది.

**అన్యథాబుద్ధయో హ్యాసన్నస్మాసు వనవాసిషు,**
**అదృశ్యేష్వన్యథా కృష్ణ! దృశ్యేషు పునరన్యథా.**

(ఉద్యోగపర్వం 80.7)

లోకుల మాటే కాదు - అరణ్యాల్లో తిరుగుతూన్న రోజులలో మాకు కూడ రాజ్యం విషయంలో అంత ఆసక్తి ఉండేది కాదు. ఇదే బాగుందిలే అనుకొనేవాళ్లం. మళ్లీ తిరిగి రాగానే రాజ్యం



మీద ఆసక్తి పెరిగింది.

**అస్మాకమపి వార్ష్ణేయ వనే విచరతా తదా,**
**న తథా ప్రణయో రాజ్యే యథా సంప్రతి వర్తతే.**

(ఉద్యోగపర్వం 80.8)

మేం వనవాసం నుంచి తిరిగి వచ్చామని తెలియగానే మా సహాయం కోసం, నీ దయచేత, ఏడు అక్షౌహిణుల సైన్యం వచ్చి చేరింది.

దీన్ని చూస్తే ఎవని మనస్సులో భయం పుట్టదు? అందుచేత ఏమి చేస్తే మంచిదో నువ్వే ఆలోచించి అలా చెయ్యి.

సహదేవుడు ఆ మాటలన్నీ విని కృష్ణునితో - "కృష్ణా! రాజు చెప్పినది సనాతన ధర్మం అయితే కావచ్చు. నువ్వు మాత్రం యుద్ధం ఎలా జరుగుతోందో అలాగే చెయ్యాలి. వాళ్లు శాంతిని కోరుతున్నా కూడ నువ్వు మాత్రం యుద్ధం జరిగేటట్లు చూడాలి. ఏ కారణం చేతనైనా అన్నలు నలుగురూ యుద్ధం వద్దన్నా, నేను ఒక్కడినే యుద్ధం చేస్తాను. ఆనాడు సభామధ్యంలో పాంచాలికి జరిగిన అవమానం చూడడం వల్ల నాకు కలిగిన కోపం వాళ్లందరినీ వధిస్తేనే కాని శాంతించదు" అన్నాడు.

ప్రక్కనే ఉన్న సాత్యకి సహదేవుని మాటలు సమర్థిస్తూ - "పురుషోత్తమా! ఆ వనంలో పాండవులందరూ నారచీరలె కట్టుకొని యుండగా చూడగానే నాకు కలిగిన క్రోధం దుర్యోధనుణ్ణి వధించకుండా ఎలా శాంతిస్తుంది? ఆ రోజున వీళ్లను వనంలో చూడగానే నీకు కూడ కోపం వచ్చింది కదా? రణకర్కశుడైన సహదేవుడు చెప్పిన మాటే సమస్త యోధులకు అంగీకార యోగ్యమైనది" అన్నాడు. ఆ మాటలు వినగానే అక్కడనున్న వీరులందరూ 'సాధు సాధు' అంటూ సాత్యకిని ప్రశంసించారు.

ద్రౌపది యుధిష్ఠిరుడన్న మాటలూ, భీమ-అర్జున-నకుల-సహదేవ-సాత్యకుల మాటలూ విన్న తరువాత సహదేవుణ్ణి, సాత్యకినీ ప్రశంసిస్తూ, శాంతికాముడు వలె ఉన్న భీముని విషయంలో కొంత వైమనస్యం చూపుతూ, కన్నీళ్లు నిండిన నేత్రాలతో ఇలా అంది. (సశేషం)




# తిరుమల చరితామృతం

143

(గత సంచిక తరువాయి)

ఈ గడబిడ చాలదన్నట్లు- అవే రోజులలో ఇంకొక దురదృష్టకర పరిణామం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం శ్రీకృష్ణదేవరాయల 500 సంవత్సర వేడుకలు అధికారికంగా జరిపింది. వాటిని తిరుపతిలో దేవస్థానం వారు కూడా పెద్దయెత్తున నిర్వహిస్తున్న సమయంలో, ఏడుసార్లు శ్రీకృష్ణదేవరాయలు తిరుమల ఆలయానికి వచ్చి, పెద్దయెత్తున కానుకలుగా శ్రీనివాసునికిచ్చిన నగలను "ఆలయ ప్రదర్శనశాలలో యాత్రికులు చూడడానికి ప్రదర్శిస్తారా?" అని మీడియావారు అడిగినప్పుడు ఆలయ అధికారులు అనాలోచితంగా "తప్పకుండా ప్రదర్శిస్తాం" అని వాగ్దానం చేశారు. కాని, తర్వాత ఆరా తీసి చూసుకున్నాక "కృష్ణదేవరాయలు ఇచ్చిన నగలు ఇప్పుడు దేవస్థానం రికార్డుల్లో లేవు" అని ప్రకటించడంతో పెద్ద దుమారం లేచింది. ఈ విషయం పరిశీలించడానికి ప్రభుత్వం పురావస్తు శాఖ అధికారులతో ఒక సంఘాన్ని నియమించి, ఆలయంలోని ఆభరణాలు తనిఖీ చేసి శిలాశాసనాల్లో చెక్కబడిన వివరాలు గల కృష్ణదేవరాయలు ఇచ్చిన ఆభరణాలను, ఆలయంలోను, ట్రెజరీలోను ఉన్న ఆభరణాలను పరిశీలించి నిర్ధారణ చేయవలసిందిగా ఆదేశించారు... ఒక డిప్యూటీ డైరెక్టరు (విజయకుమార్) ముగ్గుర సహాయ సంచాలకులతో కూడిన ఈ కమిటీ అన్ని నగలు పరిశీలించి, కృష్ణదేవరాయలు ఇచ్చినట్లు చెప్పబడిన ఆభరణాలు ఇప్పుడు ఆలయంలో లేవని నిర్ధారించారు. అక్కడ్నుంచి మీడియాలో ఎన్నో చర్చలు, కథలు ప్రచారం జరిగాయి. ఆలయంలో ఆభరణాలకు భద్రత లేదనీ, హుండీలోని నిధులకు, ఆభరణాలకు దోపిడి జరుగుతోందనీ, బంగారు డాలర్లు మాయమవుతున్నాయనీ, స్వామివారి సొమ్ముల్ని అర్చకులు తాకట్టు పెడుతున్నారనీ, ఎంతో విలువైన కృష్ణదేవరాయలిచ్చిన ఎన్నో నగలు మాయమైనాయనీ, ఇతర రాజులు, జమీందారులు, భక్తులిచ్చిన నగల విషయం కూడా ఇంతే కావచ్చనీ, ఇప్పుడు భక్తులు హుండీలో వేసే నగలు కూడా దుర్వినియోగం అయ్యే అవకాశాలే ఎక్కువ ఉంటాయనీ... ఇలా దేశమంతటా ప్రచారం జరిగి, తిరుమల తిరుపతి దేవస్థానాల పరిపాలనా వ్యవస్థపై భక్తులకు నమ్మకం సడలిపోయే పరిస్థితి వచ్చింది.



కీ.శే. పివిఆర్‌కె ప్రసాద్

### ఈ ఆరోపణలలో నిజం ఉందా?

నాలుగు సంవత్సరాలు కార్యనిర్వహణాధికారిగా, ఎన్నో సందర్భాలలో ఎన్నో కమిటీలకు అధ్యక్షుడుగా, దేవస్థానాల సలహాదారుగా ఆరు సంవత్సరాలు, ధార్మిక సలహామండలి అధ్యక్షుడుగా 3 సంవత్సరాలు దేవస్థాన వ్యవహారాలతో సన్నిహిత సంబంధం నాకు ఉంది. ఆలయ పరిపాలనా వ్యవస్థ చాలా కట్టుదిట్టమైనది. హుండీలో పడిన నిధులు, ఆభరణాలు, స్వామివారికి వినియోగించే నగలు, ఇతర విలువైన వస్తువులు అన్నీ సక్రమంగా దేవస్థానం వద్ద ఉన్నాయి. ఏదైనా పొరపాటు జరిగితే వ్యక్తి లోపం వల్ల (షరాపు కాజేయడం, అర్చకుడు

తాకట్టు పెట్టడం) జరిగినా, తనిఖీలలో విషయం బయటపడక తప్పదు. వారిపై చర్యలు తప్పవు.

న్యాయమూర్తి జగన్నాథరావు ఇచ్చిన నివేదికలో - పాలనావ్యవస్థ కట్టుదిట్టంగా ఉందనీ, అన్ని నగలూ, ఆభరణాలూ, ఇతరాలూ భద్రంగానే ఉన్నాయనీ, వ్యక్తులు దోషులు కావచ్చు కాని, వ్యవస్థ పటిష్ఠమేననీ చెప్పినా, ఆ నివేదికను ఒక సంవత్సర కాలం పాటు గోప్యంగా ఉంచి, ఆలయ ప్రతిష్ఠకు మచ్చ తెచ్చారు. కారణం- ఈ రిపోర్టు కొందరికి నచ్చకపోవటమే!

ఇదంతా జరుగుతున్నప్పుడు నేను దేవస్థానాలు సలహాదారుగా, ధార్మికమండలి అధ్యక్షుడుగా ఉన్నాను. సీనియరు అధికారులతో, పాలకమండలి సభ్యులతో ఈ విషయాలు చర్చించే అవకాశం ఉండేది. న్యాయమూర్తి జగన్నాథరావు నివేదిక బయటపెట్టాలని ప్రభుత్వానికి నేను చేసిన విన్నపాలు పట్టించుకున్నవారు లేరు... ఆయన ఇచ్చిన నివేదిక సరిగా వాడలేని దౌర్భాగ్యస్థితి అది. బయట రోజురోజుకీ విపరీతమవుతున్న విమర్శలు... దిగజారు తున్న దేవస్థానాలు పరపతి... సామాన్య యాత్రికులలో పెరుగుతున్న అనుమాన భూతాలు..!!



ఏదో ఒకటి చేసి, నిజాలు భక్తులకు తెలిపే ప్రక్రియ మొదలుపెట్టి, ఆలయ ప్రతిష్ఠ, ఆలయంపై భక్తులకు ఉండాల్సిన నమ్మకం పునరుద్ధరించాల్సిన అవసరంపై నేను జస్టిస్ జగన్నాథరావుగారితో, మా ధార్మిక మండలి సభ్యులు పొత్తూరి వెంకటేశ్వరరావుతో చర్చించాను. ఆలయ పాలనా విధానంపై భక్తుల విశ్వాసాన్ని పునరుద్ధరించే నమ్మకమైన ప్రక్రియ మొదలుపెట్టాలి...

ఆలోచించి, సమాజంలో పేరుప్రఖ్యాతులు గల వివిధ రంగాలలో నిష్ణాతులైన భక్తులను ఒక కమిటీగా ఏర్పాటుచేసి, ఆలయంలో ఆభరణాలను, రికార్డులు, హుండీ పరకామణి విధానాలు, వాడుకలో ఉన్న నియమ నిబంధనలు క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలు ప్రజల ముందుకు తెచ్చి, బయట జరుగుతున్న దుష్ప్రచారానికి అడ్డుకట్ట వేయాలన్నదే ఈ ప్రక్రియ ధ్యేయం. కార్యనిర్వహణాధికారి, పాలకమండలితో చర్చించి విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి (మన రాష్ట్రం వారు కాదు) వాధ్వా గారి అధ్యక్షతన ఒక కమిటీ నియామకమైంది. అందులో ఒక పూర్వ కార్యనిర్వహణాధికారి-విశ్రాంత ఐఏఎస్ అధికారి వేంకటపతిరాజు, ఒక విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్. ప్రభాకర రావు, ఒక ప్రఖ్యాత పాత్రికేయుడు పొత్తూరి వెంకటేశ్వరావు ఉన్నారు. ఈ కమిటీకి నన్ను సమన్వయకర్తగా నియమించారు. మేమందరం న్యాయమూర్తి జగన్నాథరావుగారిని సంప్రదించాం. స్వామివారి ఆలయంలో నిత్య అలంకారానికి, విశేష అలంకారాలకు వాడే నగలు, భద్రతా అరలలోని నగలు పరిశీలించడం, వాటిని వాడినప్పుడు, భద్రపరచినప్పుడు, భద్రతా అరలో నుండి తీసినప్పుడు, మళ్లీ పెట్టేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకొంటారు? ఎవరెవరు దీనికి బాధ్యులు? మరమ్మతులు ఎలా చేస్తారు? తరుగులు, విరుగులు ఎలా నిర్ధారిస్తారు? హుండీలో వచ్చిన అన్ని వస్తువులు వెండి/బంగారం, ఇతరాలు - ఎలా లెక్క కడతారు? ఎలా భద్రపరుస్తారు, ఎలా వేలం వేస్తారు? ఇప్పుడు అనుసరిస్తున్న విధానాలు సరిపోతాయా? కొత్తగా ఏమైనా చేయాలా? ఏయే నగల రక్షణకు ఎవరు బాధ్యులు? వీటి రక్షణకు ఎటువంటి భద్రతా ఏర్పాట్లు ఉన్నాయి? రికార్డులు ఎలా తయారు చేస్తున్నారు? వచ్చిన ఆభరణాలు, నగలకి ఎలా విలువ కడతారు? కొన్నింటిని వేలం వేసేటట్లయితే, పారదర్శకత ఉందా?... ఇంకా కట్టుదిట్టం చేయాలంటే ఏం మార్పులు చేయాలి?... ఇలాంటి అంశాలపై మా కమిటీ కూలంకషంగా అధ్యయనం చేపట్టింది.

ఈ వాధ్వా కమిటీ సమావేశాలు, వివిధ కార్యాలయాలకు వెళ్లి చేస్తున్న తనిఖీలు, పరిశీలించిన విషయాల వివరాలు సమన్వయం చేయడం- అన్నీ ఎప్పటికప్పుడు మీడియా ద్వారా ప్రజలకు సమాచారం అందేటట్లు కమిటీ సమన్వయకర్తగా నేను చేశాను. దీని ఉద్దేశ్యం - భక్తులలో, ప్రజలలో, మీడియాలో ఉత్సుకత పెరగాలనీ, అన్ని విషయాలపై కూలంకషంగా పారదర్శకతతో పరిశీలన జరుగుతోందనీ, నిజాలు తప్పక బయటకు వస్తాయనీ ప్రజలకు తెలియాలని.

మొత్తం 12 సార్లు - ఒక్కోసారి రెండు మూడు రోజులకు తక్కువ కాకుండా కమిటీ సమావేశాలు జరిపింది. సంబంధిత అన్ని కార్యాలయాలలో గంటల తరబడి, రికార్డులు, ఫైళ్లు, ఆభరణాలు, ట్రెజరీలోని భద్రతా గదులు, పరకామణి విధానం, తిరువాభరణం రిజిస్టర్లు, తిరువాభరణం భద్రతా బీరువాలు (ఆలయంలో స్నపన మండపంలో బంగారు వాకిలిలోంచి వెళ్లాలి), పాత రికార్డుల పరిశీలనకు రికార్డు రూం పరకామణి, తర్వాత, బ్యాంకులు తీసుకొని వివిధ దేశాలకు చెందిన నాణాల మూటలు... అన్నీ క్షుణ్ణంగా పరిశీలించడమైంది. (సశేషం)

అయోధ్య కాండ




'ఆంధ్ర వాల్మీకి'

**వాసుదాసస్వామి**

(వావిలికొలను సుబ్బారావు)

విరచిత

# 'మందర-మకరందం'




## సర్గ-116

(గత సంచిక తరువాయి)

వాడు నువ్వు ఇక్కడికి వచ్చినప్పటి నుంచీ మమ్మల్ని బాదిస్తున్నాడు. రామచంద్రా! నువ్వు ఇక్కడ వుండడం వాడికి ఇష్టం లేదు. మీరు వచ్చిన తరువాత మమ్మల్ని ఇంకా ఎక్కువ బాదిస్తున్నాడు. మమ్ము హింసిస్తున్నాదు. అపరిశుద్ధ వస్తువులను మామీద విసిరేస్తున్నారు. మునులను చంపుతున్నారు. హోమాలను నాశనం చేస్తున్నారు. అందుకే చావగా మిగిలిన వాళ్లం మరెక్కడికైనా పోయి బతుకుదామని అనుకుంటున్నాం. ఆ విషయమే నీకు చెప్పమని మిగతా మునులు అన్నారు. ఇక్కడికి చాలా దూరంగా వున్న పురాణాశ్రమానికి ప్రుదామని ఆలోచించాం. మీరెంత బలవంతులైనా, మీరు కూడా సీతతో ఇక్కడ వుండడం క్షేమం కాదు. ఖరుడు మనమీదికి రాకముందే బయల్దేరుదాం. వాడితో కలహం హానికరం''.

ఆ మునీశ్వరుడు అలా చెప్పగా రామచంద్రమూర్తి, తనకీ విషయం ఇంతకు ముందే ఎందుకు చెప్పలేదని అన్నాడు. చెప్తే దానికి ప్రతిక్రియ చేసేవాడిని కదా అంటాడు. ఇప్పుడు చెప్పారు కాబట్టి ఇక ముందు వాడు మునులను ఏం చేయకుండా రక్షిస్తానని అంటాడు. వారికొచ్చిన భయం ఏమీ లేదని ఎన్ని విధాల సమాధాన పరచినా వారు వినలేదు. వారి ఇష్టప్రకారం వెళ్లిపోయారు. రామచంద్రుడు కూడా అవారి వెంట కొంత దూరం పోయి మరలి వచ్చాడు.

◆◆◆



అనువక్త-వాచవి

**వనం జ్వాలా నరసింహారావు**

## సర్గ-117

## అత్రి ముని ఆశ్రమం చేరిన సీతారామలక్ష్మణులు

శ్రీరామచంద్రమూర్తి ఆ మునులంతా పోయిన తరువాత తాను ఇంకా అక్కడ వుండడానికి కారణం ఏముందని ఆలోచించాడు. భరతుడు పరివారంతో, తల్లులతో వచ్చి తనను చూసి దుఃఖపడిన విషయం ఆయనకు పలుమార్లు గుర్తుకు రాసాగాయి. మనసు అన్యాక్రాంతం అవుతున్నది. భరతుడు అక్కడికి సమీపంలోనే సేనతో సహా దిగాడు. ఆ సేనలోని ఏనుగుల, గుర్రాల లద్దె కంపుకొడుతున్నది. కాబట్టి అక్కడ వుండడం ఆరోగ్యం కాదనుకుంటాడు. ఈ కారణాన చిత్రకూటం వదిలి దూరంగా పోవడమే తగినపని అని ఆలోచించి సీతారామలక్ష్మణులు ముగ్గురూ బయల్దేరి అత్రి మహామిని ఆశ్రమానికి చేరుకుంటారు. ఆయనకు నమస్కారం చేశారు. ఆయన సంతోషంగా తన బిడ్డలను ఆదరించిన విధంగా వారిని ఆదరించి, సగౌరవంగా భోజనం పెట్టి, తన భార్య, పరమ పతివ్రత అనసూయాదేవిని సీతాదేవికి పరిచయం చేశాడు.

పరిచయం చేస్తూ అత్రి మహాముని సీతాదేవిని చూపిస్తూ అనసూయతో, "ఈ పతివ్రతా శిరోమణి భూదేవి కూతురు. ఈమెను నువ్వు గౌరవించు'' అని చెప్పాడు. తరువాత

అనసూయాదేవి గొప్పతనాన్ని అత్రి శ్రీరాముడితో ఇలా చెప్పాడు: "చినుకనేది కురవకుండా మనుష్యులు ఇతర జీవికోటులు మాడిపోతే, తన తపస్సుతో ఫలాలను, కందమూలాలను పది సంవత్సరాలుండేలా చేసింది. గంగానది ప్రవహించేదిగా చేసింది. పదివేల సంవత్సరాలు భర్త అనుమతితో విఘ్నం లేకుండా తీవ్ర నిష్ఠపూని తపస్సు చేసింది. దేవకార్యం నిర్వహించడానికి ఆమె పది దినాలు ఒక రాత్రిగా సూర్యోదయం అనేది లేకుండా చేసింది. వ్రతాలన్నీ సొంతం చేసి స్నాతక కర్మ జరిపింది. నువ్వు నీతల్లిలాగా ఈమెను పూజించు. నీపూజకు ఈమె యోగ్యురాలు. ఈమె సమస్త భూతాల నమస్కారాలకు యోగ్యురాలు. సత్కీర్తి కలది...కోపం లేనిది...తాను చేసిన పుణ్యకర్మల వల్ల అసూయలేనిది అనే పేరు సంపాదించింది. స్త్రీ ధర్మమైన పాతివ్రత్యానికి సంబంధించి ఇతరులకు సాధ్యంకాని కార్యాలు చేయడం వల్ల అసూయపడరానిదని కీర్తి పొందింది. నువ్వు సీతాదేవిని ఈమెకు నమస్కారం చేయమని చెప్పు". అని అత్రిమహాముని చెప్పగా శ్రీరామచంద్రమూర్తి సీతాదేవిని చూసి మునీంద్రుడు చెప్పినట్లు అనసూయను దర్శించమని చెప్పి అలా చేస్తే ఆమెకు మేలు కలుగుతుందని అంటాడు.

### సీతకు హితోపదేశం చేసిన అనసూయ

భర్త చెప్పినట్లే సీతాదేవి పోయి, దేహమంతా ముడుతలు పడి, నిండు ముసలితనంతో, తెల్లటి వెంట్రుకల జడలతో, గాలివీస్తే వణికే అరటి చెట్టులాగా వున్న వృద్ధురాలిని చూసింది. ఆమెను చూడగానే, పతివ్రతా ధర్మం ఈ రూపంలో వచ్చిందని అనే విధంగా వుందని అనిపించింది సీతకు. తన పేరు చెప్పి నమస్కారం చేసి రెండు చేతులు జోడించి నిలువబడి కుశలం అడిగింది అనసూయను. నిర్మలమైన మనసున్న అనసూయాదేవి సంతోషంతో ధర్మాత్మురాలైన సీతతో, "సీతా! నువ్వెంత పుణ్యచరిత్రవే! పాతివ్రత్యమే గొప్పదిగా భావించి చుట్టాలను, సంపదను, సౌఖ్యాన్ని వదిలి, మహారాజు కోడలినని కాని, మహారాజు కూతురునని కాని లక్ష్యపెట్టకుండా, తండ్రిని యదార్థవాడిని చేయాలన్న ఉద్దేశంతో అడవికి వస్తున్న భర్తతో వచ్చావు. ఇలాంటి స్త్రీలు కూడా లోకంలో వుంటారా? పతివ్రతైన స్త్రీకి, భర్త ఎలాంటివాడైనా...... భోగాలనుభవించె నాగారికుడైనా, అడవిలో కష్టాలనుభవించే వనచర ప్రాయుడైనా, గుణహీనుడైనా, దరిద్రుడైనా, దుష్టుడైనా, జారుడు-చోరుడు అయినా, అతడే పుణ్యగతులకు కారణం. అతడే ఆమె పాలిటి దైవం" అని చెప్పింది.

"జానకమ్మా! తాను చేసిన పుణ్యం తననెలా రక్షిస్తుందో, అలాగే, మగడి కంటే గొప్ప చుట్టం స్త్రీకి ఎవరూ లేరు. కామాతిశయంతో చెడునడవడి కల స్త్రీలు తప్పుడు మార్గంలో



పోతూ ధర్మం తెలుసుకోలేరు. భర్త అంటే లక్ష్యం లేక ఇష్టం వచ్చినట్లు తిరిగే స్త్రీలు, భర్తను తమ ఆజ్ఞలో వుంచే వారు, అపకీర్తితో చెడిపోతారు. చెడు గుణాలవల్ల సుఖం వుందా? కుల ధర్మం పాటిస్తూ, మంచి పనులు చేసే పతివ్రతా రత్నానికి ఆమె ఇంకేమీ చేయకపోయినా, ధర్మాలన్నీ చేసినవారికి లభించే స్వర్గం లభిస్తుంది. మంచి మనసు వుండి, పుట్టింటికి, మెట్టింటికీ, కీర్తి కలిగిస్తూ సుగుణాలు, సదాచారాలు కలిగిన స్త్రీ, స్వర్గ సుఖాన్ని పొందుతుంది" అని అంటుంది అనసూయ.

అసూయలేని అనసూయ చెప్పిన మాటలు విని తన మీద ఎంతో ప్రేమ వుండబట్టే ఇలా హితం బోధించిందని సీతాదేవి సంతోషించింది. అనసూయతో ఇలా అంది.

◆◆◆

## సర్గ-118

### అనసూయ మాటలకు సంతోషించిన సీత

సీత అనసూయతో, "తల్లీ! నీ లాంటి పతివ్రత ఇలా చెప్పడం వింతకాదు. పతివ్రతలకు భర్తే దైవం అనే విషయం నాకూ తెలుసు. తల్లీ! నా తండ్రి నన్ను ఎవరికీ ఇచ్చినా, వాడు గుణహీనుడైనా, వాడిలోనిగుణాలను తప్పుపట్టకుండా వాడే దైవమని నిశ్చల భక్తితో సేవించడం నా విధి. అలాంటప్పుడు ఇంద్రియాలను జయించి, పరిశుద్ధ గుణాలు కలిగి, దయా వంతుల్లో మేటివాడై, ధర్మం మీదే బుద్ధి నిలిపి, తల్లిలాగా-తండ్రిలాగా మేలెంచేవాడైన శ్రీరామచంద్రమూర్తి నాకు భారత్ అయినప్పుడు సేవించడంలో ఆశ్చర్యం ఏముంది? నన్ను తప్ప మిగిలిన రాజస్త్రీలందరినీ ఆయన కౌసల్యను చూసినట్లు చూస్తాడు. వీరంతా స్త్రీలేకదా? మాతల్లీ స్త్రీనే కదా? ఆమెకు, వీరికి భేదం ఏమిటి? కాబట్టి వీరు తల్లుల లాంటి వారని సమదృష్టితో చూస్తాడు. దశరథమహారాజు ఒకసారి చూసిన స్త్రీ అయినా తటాలున కనిపిస్తే సాక్షాత్తు తల్లే అని అహంకారం లేకుండా భావిస్తాడు. (సశేషం)

# అభినవ శంకర విజయం

(గత సంచిక తరువాయి)

ఆ బాలుడు నచికేతుడంతటివాడని శ్రీశ్రీశ్రీ వృద్ధనృసింహ భారతీస్వామివారు భావించారు. అతడి మేధాశక్తి, దైవీ గుణ సంపంద, భక్తి సామాన్య మానవులకు అరుదైన విషయాలుగా తమ మనస్సులో దర్శించి, భావించి, ఆ బాలుణ్ణి శిష్యుడిగా స్వీకరించాలని నిశ్చయించుకున్నారు.

మైసూరు మహారాజు ద్వారా నరసింహ శాస్త్రిగారికి కబురు పంపారు. పుత్రసమానుడైన చిన్న తమ్ముడిని విడిచి ఉండలేని నరసింహ శాస్త్రిగారికి శ్రీరాముణ్ణి అడవులకు పంపించే సమయంలో దశరథుడు పొందిన దుఃఖం మనస్సులో తోచింది. ఆనందమూ దుఃఖమూ ఒకేమారు పెల్లుబుకగా, ఆశ్చర్యంతో స్వామివారిని చేరి, నమస్కరించి, తన మనోగత భావాలను వెల్లడించారు.

'దయా సముద్రుడవైన స్వామీ! చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయిన నా తమ్ముడిని నేనే తండ్రినై ప్రేమతో పెంచాను. ఇప్పుడు హఠాత్తుగా అతడికి దూరంగా ఉండాలంటే, ఆ వియోగ బాధను ఓర్చుకోలేను. ఇతడు వేదవిద్యలు నేర్చి, గృహస్థాశ్రమం స్వీకరించి, సంతతిని పొంది, జనక మహారాజు వలె ప్రఖ్యాతి పొందుతాడని కన్నతల్లి ఆశిస్తోంది.

ఈ బాలుడు ఇంటిని విడిచి ఒక్కరోజైనా ఉన్నవాడు కాదు. రాత్రులలో ఒంటరిగా నిద్ర పోలేదు. పెట్టిన అన్నం తినటం తప్ప, వేరుగా అడిగి తినటం తెలియనివాడు. తన కేశపాశాన్ని తానే దువ్వుకోవటమైనా తెలియని పసివాడు. ఇతడు ఇంటికి దూరంగా ఎక్కడో కొండలమీద ఎలా నివసించ గలడు గురుదేవా!' అని వాపోయారు నరసింహ శాస్త్రిగారు.

**"పీడకలం గని బిడ్డండులికిపడ వాని నోదార్చెడి వారలేరి?**
**అతిదీర్ఘ దీక్షల నాకొన్నవానికి గోరుముద్దలు వెట్టు వారలేరి?**
**తలిదండ్రులను నన్నుఁ దలచిన వాని కన్నీరు కైదుడిచెడి వారలేరి?**
**అలసితి ననువెంట నవ్వాని నొడిలోనఁ జేరిచి జోకొట్టు వారలేరి?**
**కాలికిన్ ముల్లు గ్రుచ్చిన తాళలేని**
**యట్టి యీ పసికందుకా యతివరేణ్య!**
**ఖడ్గధారా సదృక్షమై కఠిన నియమ**
**మయముగానున్న తుర్యాశ్రమంబు నిడుట"**

అనే పద్యంలో నరసింహ శాస్త్రిగారి ఆవేదనను అక్షర రూపంలో ఆర్ద్రంగా వెల్లడించారు లలితాదిత్య కవి.

నరసింహ శాస్త్రిగారు ఇంకా తన మనస్సును వివరిస్తూ, ''ఇది





మల్లాప్రగడ
శ్రీమన్నారాయణ మూర్తి

మమకారానికి చోటిచ్చే సంగతి కాదనే మాట నిజమే. ఇతనికి అకాల మృత్యువని దైవజ్ఞులు తెలియచేశారు. తురీయాశ్రమ స్వీకారంచేత చిరకాలం జీవించే అవ కాశం ఉంటుందా స్వామీ!'' అని అడిగారు.

స్వామివారు దివ్య దృష్టితో చూసి, కారణజన్ములైన శివస్వామి జన్మకారణం తెలిసికొని, దయతో చిరునవ్వుతో నరసింహ శాస్త్రిగారి బాధను తొలగిస్తూ, ఓదారుస్తూ

''పండితోత్తమా! బాధపడవద్దు. ఈ పుత్రుడు సన్న్యాస దీక్షను స్వీకరిస్తే, జగద్వంద్యుడు కాగలడు. వేదాంతార్థ విచారణవల్ల త్రిగుణాతీతమైన స్థితిని అందుకోగలడు.

దేశాన్ని పరిపాలించే మహారాజు పొందే సుఖభోగాలకంటె వేయిరెట్లు గొప్పదైన బ్రహ్మానందం ఇతనికి లభిస్తుంది. కోరికలకు అతీతంగా పరతత్త్వ చింతన చేసే వారికి ఇంతటి దివ్యపదవి లభిస్తుందని తైత్తిరీయోపనిషత్ చెప్తోంది కదా! పరమహంస పరివ్రాజక పదవి అంటే అంటే రాజమార్గం సుమా! అత్యున్నతమైన సుఖం నీ తమ్ముడికి లభించగలదు. ఇతడు యతిదీక్షను స్వీకరించటం శుభప్రదం.

ఇతడు అల్పాయువన్న మాట కూడ నిలవదు. సన్యాసాశ్రమంలో చేసే యోగ సాధన కారణంగా ఇతడి దోషాలన్నీ పరిహారమవుతాయి. ఇతడు చిరాయు వవుతాడు. సందేహించకు. శోకించకు. సన్యాసదీక్ష మరుజన్మ వంటిది. తురీయాశ్రమ దండం ధరించిన ఇతణ్ణి యముడు తాకనైనా తాకడు సుమా!

**"దండధరు డంట బోవ డీ దండధరుని."**

సకల లోకాలనూ సంరక్షించే శారదాదేవి ఇతణ్ణి సంరక్షించ గలదు.''

నరసింహ శాస్త్రిగారు సమ్మతించటానికి తగిన విధంగా సన్యాసాశ్రమ ప్రశస్తిని వివరించారు స్వామివారు.

**"జ్ఞానార్థమైన నృజన్మంబు సర్వంబు విత్తార్జనార్థమై రిత్తవోవు**
**వీర్యంబునిడు బ్రహ్మచర్యంబు సడలి పుష్పశిలీముఖుని పాల**
**బడి నశించు నాత్మానుసంధాన మభ్యసింపగనీక**
**దారపుత్రాది చింతనముఁ దగులు సతతంబు వలసిన**
**శ్రవణంబునకుఁ గాలమరుదు కర్మచ్ఛిద్రమందు దూరుఁ**
**గాన సంసార మెఱిఁగిన క్రాంతదర్శి దానివీడ దానన్ దిగఁ**
**దలచఁ దగునె? యడుసు ద్రొక్కనేలా కాళ్ళు కడుగనేల?**
**శిష్యుడై వడుగు పరివ్రజించుగాత!"** (సశేషం)

---

# ధర్మజిజ్ఞాస


పి. భాస్కరయోగి

(గత సంచిక తరువాయి)

**అసలు రుద్రాక్ష - పరీక్ష :**

1. రుద్రాక్షను పాలలో వేస్తే మామూలుగా కన్నా ఎక్కువ కాలం విరిగిపోకుండా ఉంటాయి.

2. రెండు రాగి నాణాల మధ్యలో ఉంచితే నాణెం తిరుగుతుంది.

3. రుద్రాక్షను నీటిలో వేస్తే మునుగుతుంది.

**శ్లో ॥ రుద్రాక్ష ధారణా దేవముచ్యంతే సర్వపాతకై ।**
**దుష్టచిత్తా దురాచారా దుష్ప్రజ్ఞా అపి మానవా ॥**

**శ్లో ॥ రుద్రాక్ష ధారణాద్రుద్రో భవత్యేవ న సంశయ ।**
**రుద్రాక్ష ధారణా దేవ రుద్రో రుద్రత్వ మాప్నుయాత్ ॥**
**యో వా కో వా నరో భక్త్యా ధారయేల్లజ్జయాపివా**
**సర్వపాప వినిర్ముక్తస్సమ్య జ్ఞాన మవాప్నుయాత్ ॥**

తా : రుద్రాక్ష ధారణ వల్ల రుద్రత్వం సిద్ధిస్తుంది. రుద్రాక్ష ధారణ వల్లనే శివుడు రుద్రుడైనాడు. లక్ష్యం తో కాని, భక్తితో గాని రుద్రాక్షను ధరించినవాడు సర్వపాప విముక్తుడై ఆత్మజ్ఞానం పొందుతాడు.

ఉసిరిక పండంత రుద్రాక్షలు శ్రేష్ఠం. రేగి పండును పోలినవి మధ్యమ రకం. శనగగింజ ప్రమాణం కనిష్ఠ ఫలితం ఇస్తాయి. కావున వాటి ప్రమాణాన్ని అనుసరించి ధారణ చేయడం మంచిది. రుద్రాక్షలు సమంగా, దృఢమైనవిగా, నునుపుగా, స్థూలమైనవిగా ఉంటే సర్వ ఫలప్రదాయకములై వెలుగొందుతాయి.

**రుద్రాక్ష ధారణ :**

**రుద్రాక్ష ధారణం పుణ్యం కేన వా సదృశం భవేత్ ।**
**మహా వ్రతమిదం ప్రాహుర్మున యస్తత్వ దర్శినః ।**
**అభక్తోవా సభక్తోవా నీచో నీచతరోపి వా ।**
**రుద్రాక్ష ధారయేద్యస్తు ముచ్యతే సర్వపాతకై : ॥**

తా : పవిత్ర రుద్రాక్ష ధారణకు మించింది లేదు, అది పుణ్యప్రదం. తత్వవేత్తలగు మునులు దీనినే మహావ్రతంగా భావిస్తారు. భక్తుడైనా కాకపోయినా, నీచుడైనా, పరమనీచుడైనా, ఎవ్వరు రుద్రాక్ష ధరింతురో వారు సర్వపాతక వినిర్ముక్తులగుదురు.

**సహస్రం ధారయేద్యస్తు రుద్రాక్షాణాం దృఢవ్రతః ।**
**ప్రణమంతి సురాస్సర్వే యధారుద్రంత దేవతమ్ ।**

ఏ మానవుడు దృఢవ్రతుడై వేయి రుద్రాక్షలు ధరించునో అతణ్ణి దేవతలంతా రుద్రుడని భావించి నమస్కరిస్తారు.

కంఠమున ముప్పది రెండు, శిరస్సులో నలుబది, రెండు చెవులకు ఆరు, వక్షస్థలమున నూట ఎనిమిది. ఈ తీరుగా ఎవడు రుద్రాక్షలను ధరిస్తాడో వాణ్ణి రుద్రుడు కూడా పూజిస్తాడు.

ముత్యం, పగడం, స్ఫటికం, వెండి, వైఢూర్యం, బంగారం వీటితో కూడిన రుద్రాక్షలను ఎవడు ధరిస్తాడో వాడు ప్రత్యక్ష శివుడే అవుతాడు అంటుంది పురాణం.

**ధారణా ఫలము :**

జంతు భయముండదు. రుద్రాక్షలు ధరించిన వాళ్లకు విషబాధలుండవు. రోగాల్ని హరిస్తాయి రుద్రాక్షలు. వీటిని ధరించి స్నానం చేస్తే గుండెజబ్బులు దరికిరావని ప్రకృతి వైద్యులు చెబుతున్నారు.

**రుద్రాక్ష - రకాలు :**

1. ఏకముఖి : ఇది శివస్వరూపం. చాలా అరుదు. ఇది భాగ్యం, సుఖం, సంతోషం, పురోభివృద్ధి కలిగిస్తుంది. దైవచింతన, మానసిక బాధలు తొలగించి, ఆత్మానందం కలిగిస్తుంది. నాగసర్పం, త్రిశూలం, శివలింగం ఈ రుద్రాక్షపై పుట్టుకతోనే ఏర్పడి ఉంటాయి.

2. ద్విముఖి : అర్ధనారీశ్వర అవతార ప్రతీక. కోరికల అదుపు, కుండలినీ యోగసాధనకు ముఖ్యం. నాసికా సంబంధ వ్యాధులు, రక్తపోటు తగ్గిస్తుంది. ఇవి చాలా అరుదు. (సశేషం)

# అంబాష్టకమ్



(గత సంచిక తరువాయి)

**శ్లో॥ వందారు లోక వర సందాయినీ విమల కుందావదాత రదనా**
**బృందారబృంద మణిబృందారవింద మకరందాభిషిక్త చరణా ।**
**మందానిలా కలిత మందారదామభి రమందాభిరామ మకుటా**
**మందాకినీ జవన భిందాన వాచ మరవిందాసనా దిశతు మే ॥ 10**

**పద విభాగము:** వందారు, లోక, వర, సందాయినీ, విమల, కుందావదాత (కుంద + అవదాత), రదనా, బృందారబృంద (బృందార + బృంద), మణిబృంద (మణి + బృంద), అరవింద, మక రందాభిషిక్త (మకరంద + అభిషిక్త), చరణా, మందానిలా (మందానిల + ఆకలిత), ఆకలిత, మందారదామభిః (మందార + దామభిః), అమందాభిరామ (అమంద + అభిరామ), మకుటా, మందాకినీ, జవన, భిందాన, వాచమ్, అరవిందాసనా, దిశతు, మే.

**అన్వయము:** వందారు లోక వరసందాయినీ, విమల కుందావదాత రదనా, బృందారబృంద మణిబృందారవింద మకరందాభిషిక్త చరణా, మందానిలా కలిత మందారదామభిః అమందాభిరామ మకుటా అరవిందాసనా, మే మందాకినీ జవన భిందాన వాచం దిశతు.



తాడేపల్లి పతంజలి

**ప్రతి పదార్థము:** వందారు లోక = నమస్కరించే భక్త జనానికి, వరసందాయినీ = వరాలను ఇచ్చేది, విమల కుంద = నిర్మలమైన బొండు మల్లెల వంటి, అవదాత = తెల్లటి, రదనా = పలువరుస కలది, బృందార బృంద = దేవతా సమూహం యొక్క, మణిబృంద = (కిరీటాలలోని) రత్న సమూహంతో ఉన్న, అరవింద = పద్మాలలోని, మకరంద = పూదేనెలతో, అభిషిక్త చరణా = అభిషేకించబడిన పాదాలు గలది, మందానిల = పిల్ల గాలుల చేత, ఆకలిత = చక్కగా కూర్చిన, మందార = మందార పూల, దామభిః = మాలికలతో, అమంద = మిక్కిలి, అభిరామ = మనోహరమైన, మకుటా = కిరీటం గలది అయిన, అరవిందాసనా = పద్మం ఆసనంగా గల జగన్మాత (పార్వతీదేవి), మే = నాకు, మందాకినీ = ఆకాశ గంగానది యొక్క, జవన = వేగాన్ని, భిందాన = అతిక్రమించే, వాచం = వాక్కును, దిశతు = ఇచ్చు గాక!

**తాత్పర్యము:** నమస్కరించే భక్త జనానికి వరాలను ప్రసాదించేది, నిర్మలమైన బొండు మల్లెల వంటి తెల్లని పలువరుస గలది, దేవతా సమూహం యొక్క కిరీటాలలోని రత్న సమూహంలో ఉన్న పద్మాలలోని పూదేనెలతో అభిషేకించబడిన పాదాలు గలది, పిల్ల గాలులచే చక్కగా కూర్చిన మందార పూల మాలికలతో మిక్కిలి మనోహరమైన కిరీటం గలది అయిన పద్మాసనమున కొలువై ఉన్న జగన్మాత (పార్వతీదేవి), నాకు ఆకాశ గంగానది వేగాన్ని కూడా అతిక్రమించే వాక్ ధారను ప్రసాదించును గాక!

**విశేషములు:** ఈ శ్లోకంలో కవి పార్వతీదేవి యొక్క సౌందర్యం, ఆమె దివ్యత్వం, భక్తులకు వాగ్ధారను ప్రసాదించే ఆమె శక్తిని కీర్తించారు.

- వరదాయిని: వందారు లోక వర సందాయినీ అని వర్ణించడం ద్వారా ఆమె భక్తుల కోరికలను తీర్చే శక్తిని కలిగి ఉందని, కరుణామయి అని తెలియజేస్తుంది.
- దంత సౌందర్యం: విమల కుందావదాత రదనాఆమె దంతాలు నిర్మలమైన బొండు మల్లెల వలె తెల్లగా, సుందరంగా ఉన్నాయని వర్ణిస్తుంది.
- దివ్య పాదాలు: బృందారబృంద మణిబృందారవింద మకరందాభిషిక్త చరణా అనే అద్భుతమైన రూపకం దేవతా సమూహాలు తమ కిరీటాలలోని పద్మ రత్నాల ద్వారా ఆమె

పాదాలను అభిషేకించడం, ఆ పద్మాలలోని మకరందంతో ఆమె పాదాలు తడిసిపోవడం ఆమె దివ్యత్వాన్ని, సర్వోన్నత స్థానాన్ని సూచిస్తుంది. ఇది దేవతలు సైతం ఆమెకు శిరస్సు వంచి నమస్కరిస్తారని తెలియజేస్తుంది.

◆ కిరీట సౌందర్యం: మందానిలాకలిత మందారదామభిరమందాభిరామ మకుటా ఆమె కిరీటం పిల్ల గాలులచే కదిలే మందార పూల మాలికలతో అత్యంత మనోహరంగా ఉందని, ఇది ఆమె సౌందర్యాన్ని మరింత పెంచు తుందని వర్ణిస్తుంది.

◆ వాక్ శక్తి ప్రదానం: మందాకినీ జవన భిందాన వాచం దిశతు మేఅనే ప్రార్థన, కవికి ఆకాశగంగ ప్రవాహ వేగాన్ని మించిన వాగ్ధారను ప్రసాదించమని అమ్మవారిని వేడుకుంటున్నాడు. ఇది అమ్మవారి అనుగ్రహం ద్వారా అద్భుతమైన కవితా శక్తిని, ధారాళమైన ప్రసంగ కౌశలాన్ని పొందవచ్చని సూచిస్తుంది. 'అరవిందా సనా' అనే విశేషణం సరస్వతీ స్వరూపిణిగా కూడా ఆమెను సూచిస్తుంది, తద్వారా వాగ్ధార ప్రదానం ఆమె లక్షణాలలో ఒకటిగా చెప్పబడినది.

ఈ శ్లోకం పార్వతీదేవిని ఒక సర్వశక్తి మంతమైన, సౌందర్యరాశియైన దేవతగా, భక్తుల కోరికలను తీర్చే తల్లిగా, ప్రత్యేకించి వాగ్ధారను ప్రసాదించే శక్తిగా కీర్తిస్తుంది.



**శ్లో॥ యత్రాశయో లగతి తత్రాగజా వసతు కుత్రాపి నిస్తుల శుకా**
**సుత్రామ కాల ముఖ సత్రాసకప్రకర సుత్రాణ కారి చరణా ।**
**ఛత్రానిలాతిరయ పత్రాభిరామ గుణ మిత్రామరీ సమ వధూః**
**కు త్రాసహీన మణి చిత్రాకృతి స్ఫురిత పుత్రాది దాన నిపుణా ॥ 11**

**పద విభాగము:** యత్ర, ఆశయః, లగతి, తత్ర, అగజా, వసతు, కుత్రాపి, నిస్తుల, శుకా, సుత్రామ, కాల, ముఖ, సత్రాసక, ప్రకర, సుత్రాణకారి, చరణా, ఛత్రానిలాతిరయ (ఛత్ర + అనిల + అతిరయ), పత్రాభిరామ (పత్ర + అభిరామ), గుణ, మిత్రామరీసమ (మిత్ర + అమరీసమ), వధూః, కుత్రాసహీన (కుత్రాస + హీన), మణి, చిత్రాకృతి, స్ఫురిత, పుత్రాది (పుత్ర + ఆది), దాన, నిపుణా.

**అన్వయము:** సుత్రామ కాల ముఖ సత్రాసక ప్రకర సుత్రాణకారి చరణా, ఛత్రానిలాతిరయ పత్రాభిరామ గుణ మిత్రామరీసమ వధూః, కుత్రాసహీన మణి చిత్రాకృతి స్ఫురిత పుత్రాది దాన నిపుణా, నిస్తుల శుకా అగజా, యత్ర ఆశయః లగతి, తత్ర కుత్రాపి వసతు.

**ప్రతి పదార్థము:** సుత్రామ = ఇంద్రుడు, కాల = యముడు, ముఖ = మొదలైన, సత్రాసక = భయపడి ఉన్నవారి, ప్రకర = సమూహాన్ని, సుత్రాణకారి = సమర్థంగా రక్షించే, చరణా = పాదాలు గలది, ఛత్ర = గొడుగు యొక్క, అనిల = గాలిచేత, అతిరయ = పెరిగిన వేగం గల, పత్ర = వాహనం (లేదా రెక్కలు/వేగం) గలది, అభిరామ గుణ = మనోజ్ఞమైన లక్షణాలు గల, మిత్ర = చెలులైన, అమరీసమ = దేవతా స్త్రీలతో సమానమైన, వధూః = వనితలు గలది, కుత్రాస-హీన = నింద్యమైన భయం లేని, మణి చిత్రాకృతి = రత్నాల బొమ్మల వంటి ఆకృతి గల (లేదా, కుత్రాస = చెడ్డదైన భయాన్ని, హన్ = ధ్వంసంచేసే, మణి = ఉత్తములైన, విచిత్రాకృతి = చిత్రమైన స్వరూపంతో, స్ఫురిత = ముద్దులొలికే), పుత్ర+ఆది = పుత్ర సంతానాన్నీ, ఇంకా ఇతర సంపదలను, దాన నిపుణా = ప్రసాదించటంలో సామర్థ్యం గలది అయిన, నిస్తుల = సాటిలేని, శుకా = చిలుకతో కూడిన, అగజా = పార్వతీదేవి, యత్ర = ఎచ్చటైతే, ఆశయః = ఆమె హృదయం, లగతి = లగ్నమౌతుందో, తత్ర = అక్కడ, కుత్ర+అపి = మరెక్కడైనా, వసతు = ఉండుగాక!

**తాత్పర్యము:** ఇంద్రుడు, యముడు మొదలైన భయపడిన దేవతా సమూహాన్ని సమర్థంగా రక్షించే పాదాలు గలది, గొడుగు నుండి వచ్చే గాలి చేత వేగం పెరిగిన వాహనం గలది, మనోజ్ఞమైన లక్షణాలు గల దేవతా స్త్రీలతో సమానమైన చెలికత్తెలు గలది, నింద్యమైన భయం లేని, రత్నాల బొమ్మల వంటి ఆకృతితో ప్రకాశించే పుత్ర సంతానాన్నీ, ఇతర సంపదలను ప్రసాదించడంలో సమర్థురాలు అయిన, సాటిలేని చిలుకతో కూడిన పార్వతీదేవి, ఆమె హృదయం ఎక్కడ లగ్నమౌతుందో, అక్కడే ఆమె నివసించుగాక! (భక్తుల హృదయాలలో నివసించాలని విన్నపం.)

**విశేషములు:** ఈ శ్లోకంలో కవి పార్వతీదేవి యొక్క రక్షణా శక్తిని, ఆమె పరివారాన్ని, మరియు భక్తులకు పుత్రాది సంపదలను ప్రసాదించే ఆమె దయను వర్ణించారు.

◆ రక్షణ శక్తి: సుత్రామ కాల ముఖ సత్రాసకప్రకర సుత్రాణకారి చరణాఅనే వర్ణన ఆమె పాదాలు ఇంద్రుడు, యముడు వంటి దేవతలు సైతం భయపడినప్పుడు వారిని రక్షించగలవని, ఆమె సర్వశక్తిమత్వాన్ని చాటుతుంది.

◆ పరివారం, సౌందర్యం: ఛత్రానిలాతిరయ పత్రాభిరామ గుణ మిత్రామరీ సమ వధూఃఆమె దేవతా స్త్రీలతో సమానమైన, సుగుణాలతో కూడిన చెలికత్తెలు కలిగినదని, ఆమె పరివార వైభవాన్ని సూచిస్తుంది. 'ఛత్రానిలాతిరయ పత్రాభిరామ' అన్నది ఆమె వాహనం యొక్క వేగాన్ని లేదా ఆమె శక్తి సామర్థ్యాలను

సూచించేది కావచ్చు.

◆ పుత్ర, సంపద ప్రదానం: కుత్రాసహీన మణి చిత్రాకృతి స్ఫురిత పుత్రాది దాన నిపుణాఅనే వర్ణన ఆమె పుత్రసంతానాన్ని, ఇతర సంపదలను ప్రసాదించడంలో నేర్పరి అని, ఆ సంతానం భయం లేని ఉత్తమ గుణాలు కలిగి, రత్నాల వలె ప్రకాశిస్తారని సూచిస్తుంది. ఇది ఆమె మాతృత్వాన్ని, వరదాయినిత్వాన్ని తెలియజేస్తుంది.

◆ ప్రియమైన శుకం (చిలుక): నిస్తుల శుకా అని పేర్కొనడం ద్వారా ఆమెకు ఒక సాటిలేని, అందమైన చిలుక తోడుగా ఉందని, అది ఆమెకు ఎంతో ప్రీతిపాత్రమైనదని సూచిస్తుంది.

◆ భక్తుని ఆకాంక్ష: 'యత్ర ఆశయో లగతి తత్రాగజా వసతు కుత్రాపి' అనే వాక్యం భక్తుడి మనస్సు అమ్మవారి పట్ల లగ్నమైతే, ఆమె ఎక్కడ ఉన్నా సరే అక్కడకు రాగలదని, భక్తుడి భక్తిని బట్టి ఆమె అనుగ్రహం ఉంటుందని సూచిస్తుంది. ఇది భక్తుని చిత్త ఏకాగ్రతను, అచంచలమైన భక్తిని తెలియజేస్తుంది.



ఈ శ్లోకం పార్వతీదేవిని ఒక రక్షకురాలిగా, అనుగ్రహశాలినిగా, మరియు భక్తులకు సర్వ శుభాలను ప్రసాదించే శక్తిగా కీర్తిస్తుంది.

**శ్లో॥ కూలాతిగామి భయ తూలావళిజ్వలనకీలా నిజస్తుతి విధా**
**కోలాహలక్షపిత కాలామరీ కుశల కీలాల పోషణ నభా ।**
**స్థూలాకుచే జలద నీలాకచే కలిత లీలా కదంబ విపినే**
**శూలాయుధప్రణతి శీలా విభాతు హృది శైలాధి రాజ తనయా ॥ 12**

**పద విభాగము:** కూల-అతిగామి, భయ-తూల-ఆవళి-జ్వలన-కీలా (కూల + అతిగామి + భయ + తూల + ఆవళి + జ్వలన + కీలా), నిజస్తుతి, విధా, కోలాహల, క్షపిత, కాల, అమరీ, కుశల, కీలాల, పోషణ, నభా, స్థూలాకుచే (స్థూల + కుచే), జలద, నీలాకచే (నీల + కచే), కలిత, లీలా, కదంబ, విపినే, శూలాయుధ, ప్రణతిశీలా, విభాతు, హృది, శైలాధి, రాజ, తనయా.

**అన్వయము:** కూలాతిగామి భయతూలావళిజ్వలనకీలా నిజస్తుతివిధా, కోలాహలక్షపిత కాలామరీ కుశల కీలాల పోషణ నభా, స్థూలాకుచే, జలద నీలాకచే, కదంబవిపినే కలిత లీలా, శూలాయుధ ప్రణతిశీలా శైలాధిరాజ తనయా, హృది విభాతు.

**ప్రతి పదార్థము:** కూల-అతిగామి = హద్దు మీరిన, మిక్కిలి, భయ-తూల-ఆవళి = భయమనే దూది రాశికి, జ్వలన కీలా = అగ్నిశిఖ వంటిదైన, నిజస్తుతి విధా = తన యొక్క స్తోత్ర పద్ధతి గలది, కోలాహల = కష్టాల కలకలముతో, క్షపిత కాల = కాలం గడిపిన, అమరీ = దేవతా స్త్రీలకు, కుశలీ = క్షేమమనే, కీలాల = నీటిని, పోషణ = వృద్ధిపరచే, నభా = శ్రావణ మేఘం లాంటిది, కుచే = స్తన విషయంలో, స్థూలా = భారం కలది (పెద్ద స్తనాలు కలది), కచే = కురుల విషయంలో, జలద నీలా = మేఘాలవలె నల్లనైనది, కదంబవిపినే = కడిమి చెట్లతోపులో, కలిత లీలా = విహారం కలది, శూలాయుధ = శూలాన్ని ఆయుధంగా ధరించే శివుడికి, ప్రణతిశీలా = నమస్కరించే మంచి నడవడి గలది అయిన, శైలాధిరాజ తనయా = హిమవంతుడి కూతురైన పార్వతి, హృది = నా హృదయంలో, విభాతు = వెలుగొందు గాక!

**తాత్పర్యము:** హద్దు మీరిన భయమనే దూదిరాశులకు అగ్నిశిఖ వంటి తన స్తోత్ర పద్ధతి గలది, కష్టాల కలకలముతో కాలం గడిపిన దేవతా స్త్రీలకు క్షేమమనే నీటిని వృద్ధిపరచే శ్రావణ మేఘం వంటిది, పెద్ద స్తనాలు కలది, మేఘాల వలె నల్లని కురులు కలది, కడిమి చెట్లతోపులో విహారం కలది, శూలాన్ని ఆయుధంగా ధరించే శివుడికి నమస్కరించే మంచి నడవడి గలది అయిన హిమవంతుడి కూతురు పార్వతీదేవి, నా హృదయంలో ప్రకాశించు గాక!

**విశేషములు:** ఈ శ్లోకంలో పార్వతీదేవి భక్తుల భయాలను పోగొట్టే శక్తి, దేవతలకు ఆశ్రయమిచ్చే కరుణ, ఆమె సౌందర్యం, మరియు శివ భక్తి వంటి గుణాలు వర్ణించబడ్డాయి.

◆ భయ నాశిని: కూలాతిగామి భయతూలావళిజ్వలనకీలా నిజస్తుతి విధాఅనే ఉపమానం అత్యంత శక్తివంతమైనది. భయం అనేది దూదిరాశి వలె సులభంగా అంటుకొని వ్యాపించేది. అలాంటి భయరాశులను అమ్మవారి స్తోత్ర పద్ధతి, అంటే ఆమె నామాన్ని స్మరించడం లేదా ఆమెను కీర్తించడం, అగ్నిశిఖ వలె దహించివేస్తుందని సూచిస్తుంది.

◆ కరుణామయి, పోషకురాలు: కోలాహలక్షపిత కాలామరీ కుశల కీలాల పోషణ నభాఅని వర్ణించడం ద్వారా, దేవతలు కష్టాలతో కాలం గడిపినప్పుడు, వారికి క్షేమమనే జలాన్ని వర్షించి, పోషించే శ్రావణ మేఘం వలె ఆమె ఉంటుందని తెలుపుతుంది. ఇది ఆమె కరుణను, రక్షణా స్వభావాన్ని తెలియజేస్తుంది.

◆ సౌందర్య వర్ణన: స్థూలాకుచే జలద నీలాకచే కలిత లీలా కదంబ విపినేఅనే వర్ణన ఆమె సౌందర్యాన్ని, ముఖ్యంగా ఆమె స్తనాలను, కురుల రంగును వర్ణిస్తుంది. కడిమి వనంలో ఆమె విహారం ఆమె లీలావినోదాన్ని సూచిస్తుంది.

◆ శివ భక్తి: శూలాయుధప్రణతి శీలాఆమె శివుని పట్ల అత్యంత

భక్తిని, వినయాన్ని కలిగి ఉందని, అది ఆమె సద్గుణాలలో ఒకటి అని తెలియజేస్తుంది.

◆ హృదయ నివాసి: చివరగా, హృది విభాతు శైలాధిరాజ తనయాఅనే ప్రార్థన భక్తుడు అమ్మవారి దివ్య రూపాన్ని, ఆమె గుణాలను తన హృదయంలో స్థిరంగా నిలుపుకోవాలని, ఆమె అక్కడ ప్రకాశించాలని కోరుకుంటున్నాడు. ఇది నిరంతర ధ్యానాన్ని, భక్తిని సూచిస్తుంది.

**శ్లో॥ ఇంధాన కీరమణిబద్ధా భవే హృదయబన్ధా వతీవ రసికా ।**
**సనావతీ భువన సన్ధారణే ప్యమృత సిన్ధా వుదార నిలయా ।**
**గన్ధానుభావ ముహురన్ధాలి పీత కచబగ్ధా సమర్పయతు మే ।**
**శం ధామభాను మపి రున్ధాన మాశు పద సన్ధాన మప్యనుగతా ॥ 13**

**పద విభాగము:** ఇంధాన, కీర, మణిబద్ధా, భవే, హృదయబద్ధా (హృదయ + బద్ధా), అతీవ, రసికా, సన్ధావతీ, భువన, సంధారణే, అపి, అమృత, సింధౌ, ఉదార, నిలయా, గన్ధ (గంధ), అనుభావ, ముహుః, అంధాలి (అంధ + అళి), పీత, కచబంధా (కచ + బంధా), సమర్పయతు, మే, శం, ధామభానుమ్ (ధామ + భానుమ్), అపి, రుంధానం, ఆశు, పద, సంధానమ్, అపి, అనుగతా.



**అన్వయము:** ఇంధాన కీరమణిబద్ధా, భవే హృదయబద్ధా అతీవ రసికా, అమృతసింధౌ ఉదారనిలయా అపి భువన సంధారణే సన్ధావతీ, గంధానుభావ ముహురంధాలి పీత కచబంధా, ధామభానుమపి రుంధానం, ఆశు పద సంధానం అప్యనుగతా, మే శం సమర్పయతు.

**ప్రతి పదార్థము:** ఇంధాన = ముచ్చటైన, కీర = చిలుక, మణిబంధా = ముంజేతి మీద ఉన్నది, భవే = ప్రేమపాత్రుడైన శివుడి పట్ల, హృదయబద్ధా = హృదయం లగ్నమై ఉన్నది, అతీవ = మిక్కిలి, రసికా = ప్రేమానురాగాలు కలది, అమృతసింధౌ = అమృత సముద్రంలో, ఉదార నిలయా అపి = ఉత్తమ నివాసం ఉన్నప్పటికీ, భువన = (భక్త) లోకం యొక్క, సంధారణే = చిత్తాన్ని ఈశ్వరాయత్తం చేయటంలో, సన్ధావతీ = సన్నిహిత సంబంధం కలది, గంధ = సుగంధ పరిమళాల, అనుభావ = ప్రభావం వల్ల, ముహుః = మాటిమాటికీ, అంధ = కళ్లు మూతలుపడిన, అళి = తుమ్మెదల వల్ల, పీత = పచ్చబడిన, కచబంధా = గొప్ప కొప్పు గలది, ధామః = తేజః ప్రభావం చేత, భానుం అపి = సూర్యుణ్ణి కూడ, రుంధానం = అడ్డగించేది, ఆశు పద = ఆశుకవితను, సంధానం అపి = ప్రసాదించటంలో కూడ, అనుగతా = తగిన (సామర్థ్యం కలది) అయిన పార్వతి, మే = నాకు, శం = శుభాన్నీ, సామర్థ్యాన్ని, సమర్పయతు = అనుగ్రహించును గాక!

**తాత్పర్యము:** ముంజేతిపై ముచ్చటైన చిలుకను ధరించినది, ప్రేమపాత్రుడైన శివుడి పట్ల మిక్కిలి అనురాగం కలది, అమృత సముద్రంలో ఉత్తమ నివాసం ఉన్నప్పటికీ, భక్తలోకం యొక్క చిత్తాన్ని ఈశ్వరాయత్తం చేయటంలో సన్నిహిత సంబంధం కలది, సుగంధ పరిమళాల ప్రభావం వల్ల మాటిమాటికీ కళ్లు మూతలుపడిన తుమ్మెదల వల్ల పచ్చబడిన గొప్ప కొప్పు గలది, తన తేజస్సుతో సూర్యుణ్ణి కూడా అడ్డగించేది, ఆశుకవితను ప్రసాదించడంలో కూడా సామర్థ్యం కలది అయిన పార్వతీదేవి, నాకు శుభాన్నీ, సామర్థ్యాన్ని అనుగ్రహించును గాక!

**విశేషములు:** ఈ శ్లోకంలో కవి పార్వతీదేవి యొక్క సౌందర్యం, శివుని పట్ల ఆమెకున్న అనురాగం, ఆమె దివ్యత్వం, మరియు భక్తులకు శుభాన్ని, ఆశుకవిత్వ సామర్థ్యాన్ని ప్రసాదించే శక్తిని వర్ణించారు.

◆ చిలుకతో అనుబంధం: ఇంధాన కీరమణిబద్ధా ఆమె ముంజేతిపై ముచ్చటైన చిలుకను కలిగి ఉండటం, ఆమె లీలావినోదాన్ని, ప్రకృతితో ఆమెకున్న అనుబంధాన్ని సూచిస్తుంది.

◆ శివ ప్రేమ: భవే హృదయబద్ధా అతీవ రసికాఅనే వర్ణన శివుని పట్ల ఆమెకున్న అపారమైన ప్రేమను, అనురాగాన్ని స్పష్టం చేస్తుంది.

◆ భువన సంధారణ శక్తి: అమృత సింధౌ ఉదారనిలయా అపి భువన సంధారణే సనావతీ ఆమె అమృత సముద్రంలో నివసించినప్పటికీ, భక్తుల చిత్తాన్ని భగవంతునిపై నిలపడంలో కీలక పాత్ర పోషిస్తుందని, వారికి మార్గదర్శకత్వం వహిస్తుందని సూచిస్తుంది.

◆ కేశ సౌందర్యం: గంధానుభావ ముహురంధాలి పీత కచబంధాఆమె కేశబంధంలోని సుగంధ పరిమళాల వల్ల తుమ్మెదలు కళ్లు మూతలుపడి వాలిపోతున్నాయని, ఆమె కేశాల సౌందర్యం, సువాసన అద్భుతమైనవని తెలియజేస్తుంది.

◆ తేజస్సు మరియు వాక్ శక్తి: ధామభానుమపి రుంధానంఆమె తేజస్సు సూర్యుణ్ణి కూడా మించిపోతుందని, ఆమె దివ్య కాంతికి ప్రతీక.ఆశు పద సంధానం అప్యనుగతాఆమె ఆశుకవిత్వ సామర్థ్యాన్ని ప్రసాదించగలదని, వాగ్దేవతా స్వరూపిణి అని సూచిస్తుంది.

◆ ప్రార్థన: మే శం సమర్పయతుఅనే ప్రార్థన భక్తుడికి సర్వ శుభాలను, సామర్థ్యాన్ని ప్రసాదించమని అమ్మవారిని వేడుకుంటున్నాడు. ఈ శ్లోకం పార్వతీదేవిని సౌందర్యవతిగా, శివ ప్రియురాలిగా, భక్తులకు వరాలు ప్రసాదించే తల్లిగా, మరియు జ్ఞానం, వాగ్ధారలను అనుగ్రహించే శక్తిగా కీర్తిస్తుంది.

**(అంబాష్టకము సంపూర్ణమయినది)**

(గత సంచిక తరువాయి)

### ధార్మిక మండలి సేవలు

ధర్మాచార్యుల సదస్సు ఒకటి టిటిడి ఆధ్వర్యవంలో జరగాలని కోరుకుంటున్నట్టు టిటిడి పూర్వ ఈవో పి.వి.ఆర్.కె. ప్రసాద్ గారు, రమణాచారి గారిని అడగడం ఒక గొప్ప కార్యక్రమానికి నాంది అయింది. ముఖ్య ధర్మాచార్యులు, పీఠాధిపతులు, మఠాధిపతులు, ఆధ్యాత్మిక గురువులు ప్రవచన కర్తలు.. ఇట్లా అనేక ఆధ్యాత్మిక పరిరక్షకులకు ఆహ్వానాలు పంపారు. జూన్ 5, 2008న 'ధార్మికసభ' అంగరంగ వైభవంగా జరిగింది. వివిధ ప్రాంతాలు, వివిధ ఆహారపుటలవాట్లు గలవారు అయినప్పటికీ ఆ బాధ్యతను రమణాచారి గారు ఎంతో సమన్వయంగా, సమర్థంగా నిర్వహించారు.

ధార్మిక మండలిలో హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ఆందోళన చెందుతూ ధార్మికసభ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. టిటిడి ఆధ్వర్యవంలో రాష్ట్రస్థాయి 'ధార్మిక సలహా మండలి' ఏర్పాటు జరిగింది.

ఆధ్యాత్మిక గురుకులాల ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయంగా పిల్లలలో ధార్మిక భావాలను అంకురింపజేయడానికి 'పుస్తక ప్రసాదం' అనే మరొక బాధ్యతను చేపట్టారు రమణాచారి గారు. 'శ్రీనివాస బాల భారతి' పేరుతో జేబులో పట్టేంత చిరు పుస్తకాలను తయారు చేయించారు. పాఠశాలల గ్రంథాలయాలకు పంచిపెట్టారు. శ్రీ మదాంధ్ర మహాభారతానికి సరళమైన తెలుగులో వ్యాఖ్యానాన్ని రాయించి తక్కువ ధరకు అందించారు. ఉషశ్రీ రామాయణ, భారతాలను ఉచితంగా పంపిణీ చేశారు. 'శ్రీ పద్మావతీ అమ్మవారి పుస్తక ప్రసాదం' పేరుతో ఇంటర్మీడియట్ చదివే పేద ఆడపిల్లలకు ధర్మకర్తల మండలి తరపున ఉచితంగా ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా పాఠ్య పుస్తకాలను ఇప్పించారు.

డిసెంబరు 31 వ తేదీ అర్ధరాత్రి వేళలో వచ్చే భక్తుల కోసం మహాద్వారానికి ముందున్న విశాల ప్రాంగణంలో ''సామూహిక భజగోవిందా'' కార్యక్రమాన్ని ప్రారంభించారు. భజగోవిందం పుస్తకాలు పంపిణీ చేశారు.

# ధార్మిక దిగ్గజానికి ప్రతిబింబం హరే శ్రీనివాస

తరువాత జిల్లాల వారిగా ధార్మిక మండలులు ఏర్పడ్డాయి. ఇందులో భాగంగా కళ్యాణోత్సవాలతో పాటు భజగోవిందం, ధార్మికత, సంప్రదాయం, యోగాభ్యాసం, సంధ్యావందనం, సూర్యోపాసన మొదలగు బోధనాంశాలు చేర్చారు.

వీటితో పాటు ఆధ్యాత్మిక గురుకులాల ప్రస్తావన చేస్తూ ఈ అంశాన్ని సి.ఎం. దృష్టికి తీసుకువెళ్లారు. అయితే ప్రభుత్వం గురుకులాలను నిర్వహిస్తుంది కానీ ఖర్చు టిటిడి భరించాలని ముఖ్యమంత్రి గారు అభిప్రాయపడ్డారు. ఈ అంశం విద్యారంగానికి చెందినది కాబట్టి ప్రభుత్వమే వాటి ఖర్చు భరించాలని, అట్లా కాని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదిస్తే టిటిడి గురుకులాలను నేరుగా నిర్వహిస్తుందని టిటిడి తన కచ్చితమైన నిర్ణయాన్ని చెప్పడం ముఖ్యమంత్రి గారికి ఆగ్రహం తెప్పించింది. రమణాచారి గారు ప్రసాద్ గారితో చర్చించగా ఆయన రమణాచారి గారిని సమర్థిస్తూ మాట్లాడడం కొంత ఊరట నిచ్చినా ఆ ప్రతిపాదన అంతటితో ఆగిపోయింది.




### సంకీర్తనాచార్యుని జయంత్యుత్సవాలు

శాస్త్రీయ సంగీత జగత్తుకు అందని కీర్తనలు రాసి శ్రీ వేంకటేశ్వరుని పాదాంబుజములకు అర్పించి జన్మ సార్థకతను పొందిన మహానుభావుడు అన్నమాచార్యుడు. 95 ఏళ్ల జీవితంలో ఆ జగన్నాథుని ప్రత్యక్షంగా మూడు సార్లు దర్శనం చేసుకున్న పరమ భక్తాగ్రేసరుడు. అన్నమయ్య 600 సంవత్సరాల జయంత్యుత్సవాలు నిర్వహించే అవకాశం రమణాచారి గారు పదవిలో ఉండగా రావడం మహద్భాగ్యంగా భావించారాయన.

సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో అన్నమాచార్య సంకీర్తనలతో 'లక్ష గళార్చన' నిర్వహించడం విశేష విషయం. మన దేశంలోని ప్రముఖ పట్టణాలలోనే కాక విదేశాలలో కూడా అన్నమయ్య సంకీర్తనామృతోత్సవాలను అత్యద్భుతంగా నిర్వహించారు.

2008 మే 22 వైశాఖ పౌర్ణమి నాడు జయంత్యుత్సవాలు ప్రారంభమై మూడు రోజులు ఘనంగా నిర్వహించబడ్డాయి. కేవలం తిరుపతిలోనే కాకుండా అన్నమయ్య

ఊరు తాళ్ళపాకలో కూడా చేద్దామని, ఆ గ్రామాన్ని దత్తత తీసుకుందామని టిటిడి ఛైర్మన్ గారు చెప్పడంతో రమణాచారి గారి ఒళ్ళంతా పులకించింది. 1993-94 మధ్య కడప జిల్లా కలెక్టరుగా ఉన్నప్పుడు ఆ గ్రామ అభివృద్ధి చేయాలని ఆయనకు కోరిక మొలకెత్తినప్పటికీ సంవత్సర కాలం మాత్రమే అక్కడ ఉండడం వల్ల అది సాధ్యం కాలేదు. ఇప్పుడు ఆ కోరిక నెరవేరే అవకాశం ఈ రకంగా రావడం ఆ లీలామానుష విలాసుని అనుగ్రహమే కదా! అనుకొని తన్మయులయ్యారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తాళ్లపాకలో అన్నమాచార్యుని 108 అడుగుల విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. ఒక్కసారిగా 1116 పైగా సంగీత కళాకారుల గాన మాధుర్యం వీనుల విందు చేసింది. వివిధ కళాకారుల ప్రదర్శనలతో తాళ్ళపాక గ్రామం కళకళ లాడింది.

### అమృతోత్సవం

టిటిడి నిర్వహించే 'సప్తగిరి' పత్రిక చిత్రకారుడు శివప్రసాద్ గారు రాసిన ఒక లేఖ రమణాచారి గారిలో మరో బృహత్తర సంకల్పానికి బీజం వేసింది. అదే తిరుమల తిరుపతి దేవస్థానాల వ్యవస్థకు 75 ఏళ్ళు నిండడం. లేఖ రాయడంతోనే సరిపెట్టక దానికొరకు ఆయన అద్భుతమైన 'లోగో' కూడా చేశారు. 1933లో మొట్టమొదటి 'ధర్మకర్తల మండలి' ఏర్పడింది. ఇన్ని సంవత్సరాల కాలంలో ఈవోలుగా ఎంతోమంది స్వామికి తమ సేవలు అందించారు. కానీ ఇటువంటి మహత్కార్యం నిర్వహించే అవకాశం తనకు కదా వచ్చింది! ఆ భావన ఆయన హృదంతరాళంలో అవ్యక్తమైన ఆనందాన్ని నింపింది.

గురుతరమైన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించే ఏర్పాట్లు చేయడానికి సమయం కూడా ఎక్కువగా లేదు. అయినప్పటికీ ఎక్కడా రాజీ పడలేదు. ఇందులో భాగంగా ఉత్సవాలకు ప్రతీకగా ఒక శాశ్వత స్థూపాన్ని నెలకొల్పారు. నిర్మాణం పూర్తయిన 125 సంవత్సరాల శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యవిద్యా కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించారు. ఇదే సమయంలో టిటిడి ఉద్యోగుల ఎన్నికలు జరిగి కొన్ని రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నప్పటికీ సంయమనంతో వాటిని ఛేదించి ఘనంగా అమృతోత్సవాన్ని నిర్వహించారు రమణాచారి గారు. ఈ సందర్భంగా టిటిడి ఉద్యోగులందరికీ 'స్వామి వారి బంగారు డాలర్'లను బహూకరించడం గొప్ప అనుభవంగా ఆయన భావించారు.

### దివ్యభారతి

భక్తుల సంఖ్య పెరుగుతున్న కొద్దీ సమస్యలు పెరగడం, గంటల కొలది నిరీక్షణ. ఇవన్నీ చూసి ఆయన మనసు 'దివ్యభారతి'కి సంకేతాలిచ్చింది. దీని ద్వారా తిరుమల కొండకు



కాలిదారి మొదలయ్యే అలిపిరి దగ్గర పన్నెండు మార్గాలు ఏర్పాటయ్యాయి. భక్తుల తాకిడి మరీ ఎక్కువగా ఉంటే కొండ పైకి అనుమతినివ్వకుండా విజ్ఞాన వినోద కేంద్రాలు ఏర్పాటుచేసి భక్తుల కొరకు 108 దివ్య వైకుంఠ ధామాలను నిర్మించాలనుకున్న ఆయన కోరిక నెరవేరలేదు. తిరుమల దర్శనానికి వచ్చే ఏ యాత్రికుడూ బయట పడుకోకుండా ఇరవై నాలుగు గంటల నివాస వసతి (Piligrims Amenities Complexes) ని ఏర్పరిచారు.

### కరిగిన కల

2008లో టిటిడి ఛైర్మన్ ఆదికేశవులు గారు ఒకనాడు సతీ సమేతంగా రమణాచారి గారి వద్దకు వచ్చి స్వామి వారి ఆనంద నిలయం గర్భాలయాన్ని మొత్తం స్వర్ణంగా మార్చాలని ఉన్నట్టు చెప్పారు. ఊహించడానికి కూడా శక్యం కానట్టి విషయం. అయినా ఆలోచనకు అంకురార్పణ జరిగింది కాబట్టి సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయి. అయితే గర్భగుడి లోపల వెలుపల గోడలపై ఉన్న శాసనాలు మరుగున పడిపోతాయి. అట్లా కాకుండా శాసనాలను ముందుగా ఫోటోలు తీసుకొని శాసనాలు ఉన్నంతవరకు గోడ పైన తాపడం చేయడానికి బదులు బంగారు రేకును తయారుచేసి నాలుగు వైపులా స్క్రూలు బిగించి అవసరం వచ్చినప్పుడు తీసుకునేలా వెసులుబాటు కల్పించాలనుకున్నారు.

బంగారు రేకుల తయారీ జరుగుతున్నప్పుడే అర్థాంతరంగా రమణాచారి గారికి బదిలీ కావడం అత్యంతాశ్చర్యకరం. అంతకుముందు నాలుగు రోజుల క్రితమే ఆయన సేవలను గుర్తించి ఆయన పదవీ కాలాన్ని పొడిగిస్తున్నట్టు వచ్చిన సమాచారానికి ఈ బదిలీకి మధ్య జరిగిన రాజకీయ పరిణామాలు ఎంత బలమైనవో సులభంగానే ఊహించుకోవచ్చు.

''కర్మణ్యే వాధి కారస్తే మా ఫలేషు కదాచన'' అన్న

గీతావాక్యాన్ని స్మరించుకుంటూ అధికారుల ఆదేశాన్ని అనుసరించడానికి సంసిద్ధులయ్యారు.

అప్పటి పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి శామ్యూల్ గారు తిరుపతిలోని రెండు కొండలు మాత్రమే దేవస్థానానికి చెందుతాయని, మిగతా అయిదు ఆ పరిధిలోకి రావని ఒక ఉత్తర్వు జారీ చేశారు. రమణాచారి గారు ముఖ్యమంత్రి గారిని కలిసి సప్తగిరుల విషయాన్ని కూలంకషంగా వివరించారు. వెంటనే ఆయన ఆ జీవోను ఉపసంహరించుకుంటున్నట్టు అధికారపూర్వకంగా ప్రకటించారు. అయినా కొంతమంది జీవో రాకుండా అడ్డుకొనలేక పోయాడని అపప్రథను ఆపాదించారు. తాను చేసిన ఏ పనినైనా స్వామి సంకల్పంగా భావించి అందరి క్షేమాన్ని ఆశించే ఆయన కూడా ఇలాంటివి ఎదుర్కొనక తప్పలేదు. ఎవరికి తెలిసినా తెలియక పోయినా సర్వాంతర్యామి అయిన శ్రీనివాసుడు అన్నింటికీ సాక్షుడు కదా! ఆయన పదవీ కాలంలో ఉన్నంతవరకు తిరుమలకు చేసిన సేవలు మాత్రం అమోఘం, అనితరసాధ్యం.

**"సుఖ దుఃఖే భయ క్రోధౌ లాభాలాభౌ భవాభవౌ**
**యచ్చ కించిత్తథా భూతం నను దైవస్య కర్మతత్"**

(రామాయణం)

"మన జీవితంలో ఏ చిన్న పరిణామమైనా విధి నడిపించేదే" అంటూ తండ్రి ముఖతః పదే పదే తాము విన్న శ్లోకాన్ని గుర్తుకు చేసుకుంటూ...

"స్వామి సేవకునిగా 'ప్రాప్తం' ఇక్కడివరకే" అనుకొని

తమ బాధ్యతను మరొకరికి అప్పగించారు. బహుశా దురాలోచనా సమూహాల నుండి తనకు పరమ భక్తుడైన రమణాచారి గారిని తప్పించడానికి శ్రీనివాసుడు చేసిన లీల కావచ్చు!

తిరుమలేశునికి ప్రథమ సేవకునిగా చివరిసారిగా ఆయన స్వామిని కన్నులారా దర్శించుకున్నారు. తిరు వెంకటాద్రిని దిగి, వందలాది వాహనాల్లో అసంఖ్యాకులైన అభిమానులు, ఆత్మీయులు, కళాకారులు బాధాతప్త హృదయాలతో ఊరేగింపుగా వెన్నంటి రాగా, గుండె లోతుల్లోంచి పొంగుకొస్తున్న అదుపు లేని ఉద్వేగంతో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ ఎక్కి హైదరాబాదుకు ప్రయాణమయ్యారు. అభిమాన సందోహం నుండి ఆయనను రైలు ఎక్కించడానికి రైల్వే అధికారులు వెంకటాద్రి రైలు ప్లాట్ ఫారమ్‌నే మార్చవలసి వచ్చిందంటే ప్రజల హృదయాలలో ఆయనకున్న స్థానమేమిటో స్పష్టమవుతుంది.

ఏ దేవదేవుని సేవను నిరంతరం శ్వాసించి ఆ స్వామి పదపద్మ రేణువుగా గాఢమైన అనుభూతి పారవశ్యంలో మమేకమయ్యారో ఆ సేవకు దూరం కావడానికి నిమిత్తం ఏదైనా



ఇది కేవలం భౌతికమే. తిరుమలేశుని దివ్యమంగళ రూపాన్ని అణువణువునా నిబిడీకృతం చేసుకున్న ఆయన అంతరంగంలో స్వామి సుస్థిరంగా నిలిచేవుంటాడు. ఆత్మగతమైన ఈ సంబంధాన్ని ఏ అధికారమూ దూరం చేయలేదు. దాన్ని గుర్తించకపోవడం ఈ పరిణామానికి కారకులైనవారి అవివేకమని చెప్పవచ్చు. ఏ పరిస్థితులు ఎటు మళ్లినా త్రికరణశుద్ధిగా ఆయన శ్వాస, ధ్యాస ఒక్కటే! 'హరే శ్రీనివాసా!'.

**- ధూళిపాళ అరుణ**



# వేదాల్లో విజ్ఞానాంశాలు



పోలిశెట్టి బ్రదర్స్

(గత సంచిక తరువాయి)

సూర్యుని ఉష్ణోగ్రత సరిపడిన చోట ప్రకృతీ, జీవరాశులు పుట్టడం, కోట్ల సంవత్సరాల తర్వాత ఉష్ణోగ్రతా లోపం వల్ల అవి క్రమంగా నశించడం, అనంతరం మళ్లీ ఎక్కడయితే సూర్యుని ఉష్ణోగ్రత సరిపడుతుందో అక్కడ ప్రకృతీ జీవరాశులు ఉద్భవించడం... ఇదంతా కాలగమనంలో అతి సహజం. సూర్యుని ఉష్ణోగ్రత మరికొన్ని కోట్ల సంవత్సరాలకు ఇంకా తగ్గడం ద్వారా ధ్రువప్రాంతాల వలే మొత్తం భూమి అంతా మంచుగోళంగా మారి, ప్రాణికోటి అంతరిస్తుంది. ప్రకృతి నశిస్తుంది. ఒక కల్పకం ముగియడమంటే అదే! అనంతరం అనేక కోట్ల సంవత్సరాల (బ్రహ్మదేవుని నిద్ర) తర్వాత సూర్యుని ఉష్ణోగ్రత శుక్రగ్రహానికి అనుకూలంగా మారుతుంది. అప్పుడు శుక్రునిపై ప్రకృతీ, జీవరాశీ ఉద్భవిస్తాయి. అలా శుక్రునిపై మరో కల్పకం ప్రారంభమౌతుంది. 'పురాణపరంగా సాగుతున్న ఈ కల్పకాల సిద్ధాంతం నిజమేనా?' అని మీకు సందేహం రావచ్చు. అయితే ఆధునిక శాస్త్రవేత్తల అభిప్రాయాలు కూడా దీన్నే బలపరుస్తున్నాయి.

ప్రాణికోటి ముందుగా కుజగ్రహంపై ఉండేదనీ, ఆ తర్వాత భూమి మీదకు మారిందనీ, అనంతరం శుక్రుని మీదకు బదిలీ చెందుతుందనీ మనం చెప్పుకున్నాం. నేటి ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్తల అభిప్రాయాలు, ఇందుకు అనుకూలంగానే ఉన్నాయి. వాటిని గూర్చి తెలుసుకుందాం.

కుజ, శుక్ర గ్రహాల పరిశీలన : వివిధ అంతరిక్ష నౌకల ద్వారా అమెరికా, రష్యా దేశాలకు చెందిన ఖగోళ శాస్త్రవేత్తలు, ఇటు శుక్రుడి మీదా, అటు కుజుడి మీదా అనేక పరిశోధనలు జరిపారు. వాటి ఫలితాలు ఇలా ఉన్నాయి.

కుజ గ్రహంపై ఇప్పటికీ స్వల్ప వాతావరణం ఉందట. ఆ గ్రహంపై కొంత నీటి ఆవిరి, మంచు నాచుజాతి మొక్కలు ఉన్నట్లు కనుగొనబడింది. కుజగ్రహ వాతావరణంలో మెథేన్, అమ్మోనియా వాయువులున్నాయని అమెరికా అంతరిక్ష నౌక 'మారినర్-7' తెలిపింది. ఈ రెండు వాయువులూ జీవోత్పత్తికి ముఖ్యమైన మూలపదార్థాలట. ఒకనాడు వాతావరణం, ప్రకృతీ, జీవరాశి విలసిల్లి - తిరిగి అంతమవుతున్న దశలో కుజుని పరిస్థితి ఉన్నట్లుగా శాస్త్రవేత్తలు తేల్చి చెబుతున్నారు.

ఇక శుక్రుని పరిస్థితిని తెలుసుకుందాం. వ్యాసం, ద్రవ్యరాశీ, పరిమాణం, గురుత్వాకర్షణశక్తీ, పలాయన వేగం - వీటన్నింటిలో శుక్రుడు సుమారుగా భూమిని పోలి ఉన్నాడు. శుక్రునిపై దట్టమైన వాతావరణం ఉంది. అయితే ప్రకృతీ, జీవరాశి పరిస్థితులు మాత్రం ఇంకా కలగలేదట. ప్రకృతి ఏర్పడక ముందు కొన్ని కోట్ల సంవత్సరాల క్రితం మన భూమి ఎలా ఉండేదో, ప్రస్తుత శుక్రగ్రహం ఆ దశలో ఉందట. అంటే మరిన్ని కోట్ల సంవత్సరాలకు... ప్రకృతీ, జీవరాశులు భూమిపై నశించే సమయానికి, శుక్రగ్రహం ప్రకృతికి అనుకూలంగా మారుతుందన్నమాట.

మన పురాణాలు చెప్తున్న కల్పకాల సిద్ధాంతంపై 'ఆధునిక సైన్సు' పైవిధంగా సమర్థిస్తోంది.

◆◆◆

## 4. రాశిచక్రం

రాశి చక్రానికి ఖగోళ శాస్త్రంలో చాలా ప్రముఖ స్థానం ఉంది. ఈ రాశి చక్రాన్ని ప్రపంచంలో మొట్టమొదటిసారిగా కనుగొన్నవారు హైందవ ప్రాచీనులే! కాలమానానికీ, జ్యోతిష శాస్త్రానికీ ఈ రాశిచక్రం ఉపయోగం ఎంతో ఉంది. ఇంతకూ రాశిచక్రం అంటే ఏమిటో తెలుసుకుందాం.

సూర్యుని చుట్టూ గ్రహాలు తిరిగే మార్గంలో స్పష్టంగా కనిపించే 27 అతిపెద్ద నక్షత్రాలను (అశ్విని మొదలు రేవతీ నక్షత్రం వరకూ) యుగయుగాల క్రితమే మనవారు గుర్తించారు. సూర్యుని చుట్టూ గ్రహాలు తిరిగే బాటను 12 రాశులుగా విభజించారు. ఒక్కొక్క రాశిలోని నక్షత్ర సముదాయాన్ని ఒక్కొక్క రూపంలో ఉన్నట్లు ఊహించి, ఆ రాశులకు 'ఆయా రూపాల పేర్లను' పెట్టారు. 'మేక' ఆకారంలో అమరియున్న నక్షత్రరాశికి 'మేషరాశి' అనీ, అలాగే 'ఎద్దు' ఆకారంలో అమరియున్న నక్షత్రరాశికి 'వృషభరాశి' అనీ... ఇలా మొత్తం 12 రాశులకూ, పేర్లను ఏర్పరిచారు. సూర్య కుటుంబంలోని గ్రహాలు, ఈ 12 రాశుల మీదుగానే సంచారం చేస్తుంటాయి. అందువల్లనే ఈ 12 రాశులను బట్టీ, భూమిపై ఉన్న మనకు 'జ్యోతిషాలు' గణించబడతాయి. అందువల్లనే రాశిచక్రాన్ని 'జ్యోతిష చక్రం' అని కూడా అంటారు. మన భూమి ఈ 12 రాశులనూ చుట్టి రావాలంటే, ఒక సంవత్సరకాలం పడుతుంది. (సశేషం)

# ఆర్ష ధర్మంపై అన్యుల విషం

## భరతజాతిని మేల్కొల్పే 'అరవిందుని' కలం

(గత సంచిక తరువాయి)

క్రైస్తవంలో కూడా పాత నిబంధన (old testament) లోని కొన్ని భాగాల్లో ఇలాంటి మాటలే కనిపిస్తాయి. Deuteronomy అనే అధ్యాయం ఓడిపోయిన శత్రువుల ఆస్తిపై అన్ని హక్కులు ఉంటాయని చెపుతుంది. The Darkening Age అనే పుస్తకంలో కేథరిన్ నిక్సీ (Catherine Nixey) అనే రచయిత్రి క్రైస్తవం చేసిన హత్యా కాండల్ని అత్యాచారాల్ని వర్ణించింది. ఈమె ఇంటర్వ్యూను యూ ట్యూబ్‌లో చూడగలం. ప్రాచీన గ్రీకు, రోమన్ సంస్కృతుల్ని ఎలా నాశనం చేసారో ఈ రచయిత్రి వివరించారు.

హిందూమత వ్యాప్తికై ఇలాంటి వాగ్దానాలేమి లేవు. అసలు వ్యాప్తి చేయాలనే బాధ్యత కూడా లేదు. నిజానికి దీన్ని అర్థం చేసుకునేవాడికే చెప్పాలని, అజ్ఞానులకు చెపితే హాస్యం చేస్తారని కావున ఎవరూ ఎలాంటి ఆరాధన చేస్తున్నా అది వారి మంచికే కావున దాన్ని అనుమతించమని శ్రీకృష్ణుడు గీతలో చెపుతాడు. మంచి పనులు చేస్తే స్వర్గం వస్తుందని ధర్మశాస్త్రాలు చెపుతాయి కానీ మతవ్యాప్తి చేయమని ఏ పుస్తకమూ చెప్పదు. ఇది ఒక మౌలికమైన భేదం.

ఓడిపోయిన శత్రువుతో ఎలా వ్యవహరించాలో వ్యాసభారతం శాంతిపర్వంలో రాజధర్మపర్వం అనే భాగంలో చెప్పబడింది. అందులోని 95, 96 అధ్యాయాల్లో ఓడిపోయిన శత్రువుతో ఎలా వ్యవహరించాలో భీష్ముడు ధర్మరాజుతో చెపుతాడు. ధర్మ యుద్ధాన్నే చేయాలి, శత్రువు గాయపడితే అతన్ని ఇంటికి పంపాలి, లేకుంటే తానే చికిత్స చేయించాలి (95-13). ఓడిపోయిన వానిని వదిలివేయాలి (95-14). లొంగిపోయిన వానిని హింసించరాదు (96-3). ఆయుధం వదిలినవాణ్ణి, వాహనం లేని వాణ్ణి చంపకూడదు. కానీ శత్రువు అధర్మంగా యుద్ధం చేస్తే తాను కూడా ఆత్మ రక్షణార్థం అధర్మంగా పోరాడవచ్చు (95-9). యుద్ధంలో మరణించినవానికి స్వర్గం వస్తుందని చెప్పబడింది కానీ శత్రువును మతవ్యాప్తి కోసం చంపాలనే కోణమే లేదు. పైగా అధర్మంగా చంపితే నరకం వస్తుందని కూడా భారతం చెపుతోంది. ఇదే నీతిని తరువాతి గ్రంథాల్లో కూడా చూడగలం. దీనికన్నా ముందు రామాయణంలో కూడా ఇదే కనిపిస్తుంది. యుద్ధంలో రావణాసురుడు అలసిపోయి శస్త్రాలన్నీ భగ్నమై నిల్చుకుని ఉండగా రాముడు అతణ్ణి చూసి విశ్రాంతి తీసుకొని మరుసటిరోజు యుద్ధానికి రమ్మని చెపుతాడు. ఈ నీతినే తరువాతి కాలంలో క్షత్రియ రాజులు పాటించినట్లు చరిత్రలో చూడగలం.

### బ్రాహ్మణుల్ని బలి పశువుగా చేయడం

ఈ పుస్తకం ప్రారంభంలో చెప్పినట్లు అబ్రహామిక్ మతాలు రెండింటికి భారత్ ఒక యుద్ధభూమిగా ఉంది. ఒకప్పటి ఇస్లాం ఆధిపత్యాన్ని క్రైస్తవం తొలగించింది. స్వతంత్ర పోరాటం అనంతరం క్రైస్తవ ప్రభుత్వం కూడా దేశాన్ని విడిచింది. కానీ ఈ రెండు మతాల అనుయాయులు దేశంలో అనేకులున్నారు. ఇస్లాం అధిక సంఖ్యలోనూ క్రైస్తవం తక్కువ సంఖ్యలోనూ ఉన్నాయి. ఒకరికి సంఖ్యాబలం, సంఘ బలం ఉంది. మరొకరికి పశ్చిమదేశాల ధనబలం వ్యూహరచనా బలం, ప్రచార బలం (propoganda) ఎక్కువగా ఉన్నాయి. ఈ రెండు మతాలమధ్య భారత్‌ను ఆక్రమించుకోవడంలో పోటీ ఉంది. రెండు వర్గాలు ఒకే వస్తువుకై పోట్లాడుతున్నప్పుడు ఆ ఇద్దరూ తాత్కాలికంగా రాజీపడి తాము లక్ష్యంగా చేసుకున్న మూడవ పార్టీపై ఇద్దరూ కలిసి దాడి చేస్తారని సామాజిక శాస్త్రవేత్తలు పలు సందర్భాల్లో గమనించారు. Rene Girard అనే సామాజిక శాస్త్రవేత్త ఇలాంటి పరిస్థితిని Scapegoating అన్నాడు. తెలుగులో బలిపశువును చేయడం అనవచ్చు. ప్రస్తుతం భారత్‌లో ఇదే పరిస్థితి. పై రెండు శక్తులు కూడా భారతీయ సమాజంలో తమ వ్యాప్తికి అడ్డుపడుతున్నారనే ఆరోపణతో బ్రాహ్మణవర్గాన్ని శత్రువుగా ఎంచుకున్నారు. ఈ వర్గాన్ని పూర్తిగా నాశనం చేసినప్పుడు ఈ దేశాన్ని సులభంగా ఆక్రమించుకోగలమని వీరి ఆలోచన. అందుకై సమాజంలో ఉన్న దోషాలన్నిటికీ బ్రాహ్మణుల్ని బాధ్యులుగా చూపారు. బ్రాహ్మణులు కులాన్ని నిర్మించారనే అసత్య వాదనను చేశారు. ప్రజల దృష్టిలో బ్రాహ్మణుల్ని విలన్‌లుగా చూపగలిగితే మిగతా సమాజాన్ని చిరునవ్వుతో స్వాధీనం చేసుకోగలమని వీరి వ్యూహం. ఇస్లామిక్ తీవ్రవాదులు పలుసార్లు లడ్‌కే లియే పాకిస్తాన్. హస్ కే లెంగే హిందూస్తాన్ అనే నినాదాన్ని ఇస్తుంటారని పైన చెప్పుకున్నాం. ఇలా చిరునవ్వుతో భారత్‌ను ఆక్రమించడం కోసం బ్రాహ్మణుల గూర్చి అనేక కల్పనల్ని చేస్తారు. వీరి దురదృష్టవశాత్తు బ్రాహ్మణులు ఏ హత్య



కేసులోనూ, అత్యాచారం కేసులోనూ దళితుల హత్యకేసులోనూ పాల్గొనరు కావున అబ్రహామిక్ మతాలకు వీరిని తుడిచిపెట్టడం కష్టంగా ఉంది.

తమిళనాడులో మాత్రం సమాజంలో కొన్ని వర్గాల్లో మాత్రం బ్రాహ్మణ ద్వేషాన్ని పెంచడంలో బ్రిటీషువారు విజయం సాధించారు. ద్రవిడ కజగం (DK) ఉద్యమాన్ని ప్రోత్సహించారు. దురదృష్టవశాత్తు అగ్రవర్ణాల ఆచారాలు, ముఖ్యంగా బ్రాహ్మ ణుల ఆచారాలు ఇతరుల్ని ఇబ్బంది పెట్టేవిగా ఉండేవి. బ్రాహ్మ ణుడు తెల్లవారుఝామునే నదీ స్నానం చేసి సూర్యుణ్ణి ఉపాసిం చాలని ధర్మశాస్త్రం చెపుతుంది. నదులున్న చోట అంతా ఇలా వెళ్లేవారు కూడా. సీతారాములు అరణ్యవాసం చేసినప్పుడు ప్రతిరోజు ఇలా చేశారని రామాయణంలో చదువుతాం. ఈ విధంగా గ్రామంలోని చెరువు వద్ద గానీ నదీ రేవు వద్ద గానీ అగ్రవర్ణాల పెత్తనం ఉండేది. ఈ ఆచా రాన్ని దాదాపు 100 సంవత్సరాల క్రితం వరకూ బ్రాహ్మణులు పలుచోట్ల పాటించే వారు. క్రమేణా జనాభా పెరగడంతో నీటివనరులపై ఒత్తిడి పెరిగింది. దాని ఫలితంగా అగ్రవర్ణాలకు, దళితులకు అగాధం పెరిగింది. ఇస్లాం, క్రైస్తవ మతం లోకి మార్పిడులు సులభతరమయ్యాయి. తమిళనాడులో ఇలాంటి సంఘటనలు అనేకం కావడంతో బ్రిటీషు వారు దీన్ని ఒక రాజకీయ ఉద్యమంగా మలచగలిగారు.



తమిళనాడులో బ్రాహ్మణద్వేషాన్ని అమలులో పెట్టినవారు దళితులు కారు. అగ్ర, మధ్యతరగతి కులాల వారు కావడమే విశేషం. మధురైని పాలించిన నాయక రాజుల కులంవాడు రామస్వామి నాయకర్. ఆయన సహచరులు చెట్టియార్‌లు. రాజ్యాధికారాన్ని పొందడం, ప్రభుత్వ శాఖల్లో ఉన్న బ్రాహ్మణుల్ని తొలగించడం సామాజిక న్యాయమని వీరు చెప్పారు. జస్టిస్ పార్టీగా ప్రారంభమైన సామాజిక ఉద్యమం క్రమేణా ద్రవిడ కజగంగా మారింది. నిజమైన దళితులకు ఎలాంటి మేలు జరగలేదని గమనించి అంబేద్కర్ ఈ ఉద్యమానికి సహకరించ లేదు. అయినా స్వాతంత్ర్యానికి ముందు, ఆ తరువాత కూడా ద్రవిడ వేర్పాటు ఉద్యమాన్ని పోషిస్తున్నవి పాశ్చాత్య శక్తులు. శ్రీలంకలో జరిగిన రీతిలో మారణకాండ జరిపించాలనేది వారి ఆశ.

ఒకదేశాన్ని అంతర్గతంగా విచ్ఛిన్నం చేసి దాన్ని ఆక్రమించాలనే రాజనీతి కొత్తదేం కాదు. అనాదిగా ఉన్నదే. కౌటిల్యుని అర్థశాస్త్రం, కామందక నీతిశాస్త్రం, భారతంలోని రాజనీతి ధర్మపర్వం మొదలైనవాటిలో విస్తారంగా చెప్పబడి ఉంటుంది. శత్రుదేశంలోని వివిధ వ్యవస్థల్లో మనకు అనుకూలురైన వారిని ఎలా ప్రవేశపెట్టాలి, ఎలా అసత్యకథనాలు ప్రచారం చేయాలి, దేశవ్యతిరేకశక్తుల్ని ఎలా ప్రోత్సహించాలి, శత్రువర్గంలో ఎలా చీలికలు తేవాలి మొదలైనవన్నీ పాత పుస్తకాల్లో ఉన్నవే. వాటిని దేశవ్యతిరేక శక్తులు చాలా సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఆందోళనల సందర్భంగా ఎవరు ఏ సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలి, వివిధ వర్గాలతో ఎలా సమన్వయం చేసి పనులు చేయాలి అనే tool kit (ప్రణాళిక)లను తయారుచేసి మన ఆందోళన కారులకు పంపుతుంటారు.

'తమసో మా జ్యోతిర్గమయ' - చీకటి నుండి వెలుగుకు తీసుకువెళ్లు - అంటే అజ్ఞానమనే చీకటినుండి జ్ఞానమనే వెలుగుకి తీసుకువెళ్లు అని మన ప్రార్థన. ఇందుకు వ్యతిరేకంగా భారతీయ సంస్కృతి లాంటి ఉదారవాద సంస్కృతిని వదిలి మత విశ్వాసం అనే చీకట్లోకి తీసుకువెళ్లాలని అబ్రహామిక్ మతాల అజెండా.

◆◆◆

## 5. హిందూమత వ్యతిరేక ఆయుధం -కులం

ఒక్క హిందూమతాన్ని నిర్మూలిస్తే మిగిలిన బౌద్ధం, జైనం అనే సాత్విక మతాలు వాటంతటే అవి నశిస్తాయి అని ఇదివరలో పేర్కొనడం జరిగింది. బౌద్ధాన్ని అంబేద్కర్ అవలంబించినా ఆయన అనుచరులు మాత్రం బౌద్ధానికి గౌరవవీడ్కోలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు కనపడుతోంది. ఒక జైన మతానికే విదేశీ మతాల్ని ప్రతిఘటించే శక్తి లేదు. అలాగే సిఖ్ఖు మతం కూడా. అందువల్ల ఈ అధ్యాయంలో హిందూమతాన్ని ముఖ్యంగా పేర్కొనడం జరిగింది.

హిందూమతాన్ని నిర్మూలించడానికి వాడుతున్న ఆయుధా లేమిటి?

- బ్రాహ్మణులు కులాన్ని నిర్మించారనీ, సమాజంలో అసమాన తను సృష్టించారనీ నిందమోపడం.
- హిందువులు బహుదేవతారాధకులు, విగ్రహారాధకులు అని.
- ఇతిహాసాలు, పురాణాలపై అసత్య, అసభ్య వ్యాఖ్యలు.

ఈ అధ్యాయంలో కులం అనే అంశాన్నే చర్చిద్దాం. మిగతా అంశాల్ని ఇతర అధ్యాయాల్లో చూడగలం.

(సశేషం)

### నువ్వు సుమంగళివి
(గత సంచిక తరువాయి)

ఆనందంతో కౌగిలించేసుకొని, కాళ్ళమీద పడిపోయి ఎక్కడున్నారు?, యుద్ధరంగంలో మీరు చనిపోయారని నాకు టెలిగ్రామ్ వచ్చింది. ఎంత ఏడ్చానో!. మహానుభావుడు మహాస్వామి మీరున్నారని చెప్పారు. లేకపోతే ఉత్తరక్రియలు కూడా అయిపోను. అంటే, లేదు. నేను చనిపోయినట్టుగా పడిపోయాను. లేకపోతే శత్రువులు తీసుకెళ్ళిపోతారని. నేను చనిపోయాననుకొని లోయలోకి విసిరేశారు. అదృష్టవశాత్తు ఆటవికులు నన్ను కాపాడి, వైద్యం చేసి విడిచిపెడితే నేను తిరిగొచ్చాను. నేను చనిపోయానని అందరూ అనుకున్నారు. చనిపోలేదు. బ్రతికాను. మరి ఎలా తెలిసింది మహాస్వామికి? ఆవిడ ముఖం చూసి చెప్పారు, "నీవు సుమంగళివి, నీ భర్త వస్తాడమ్మా, బ్రతికున్నాడు" అన్నారు.

### మరొక సంఘటన

నేను ఇందాక మీతో మనవిచేసా కదూ! ఆయన నోటి మాట, ఆయన "త్రికాలవేది" అని. వస్తున్న ఆపదని తప్పించగలరు. కాబట్టి మన జన్మ తరించాలన్నాఆయనే. మనకి రక్షణ కలగాలన్నా ఆయనే. "అపర శంకరుడు". శివావతారులు, మహానుభావులు.అన్నిటికన్నా ముఖ్యం... ఆయన చేసిన ఉపదేశం. ఆయన చేసినటువంటి ప్రవచనం. ఆయన చేసిన అనుగ్రహభాషణం. ఆయన ఆర్తి.



తూములూరి మోహన్ కుమార్

అంతటి వృద్ధాప్యంలో ధర్మం విడిచిపెట్టకుండా, ధర్మం నోటితో చెప్పడం వేరు, ధర్మం ఆచరించడం వేరు. ధర్మం తప్పకుండా రిక్షా నడుస్తుంటే రిక్షాని ఇలా కుడిచేత్తో పట్టుకుని, ఎడంచేత్తో సత్యదండం పట్టుకుని తొంభై ఐదుసంవత్సరాల వయస్సులో నడిచి వెడుతుంటే, అవతలవైపు నుంచి బస్సుల్లో వస్తున్నవాళ్ళు బస్సుల్లో చెప్పులు, బూట్లు విప్పి రోడ్డుకి రెండుపక్కలా ఆగి, రెండు పక్కలా నేలమీద పడిపోతే మధ్యలో నడిచెళ్ళారు. ఆస్థాయి పొందిన జగద్గురువు పుట్టినటువంటి గడ్డ. ఆయన జీవితంలో ఆయన చేసిన ధర్మ ప్రబోధాన్ని జ్ఞాపకం చేసుకోవాలి. ఆ ధర్మాన్ని పట్టుకొనే ప్రయత్నం చెయ్యాలి.

# కంచిస్వామి దివ్య చరిత్ర 'గని - అద్వైత గని'

నేను ఎన్నని చెప్పగలను? ఆయన్ని నమ్ముకున్నవాడికి లోటేమిటి? అందుకుగదూ... వాళ్ళనాన్నగారన్నారు, నీకు ఆయన పాదాలు అప్పజెప్పానురా అని. మహాస్వామివారు ఎక్కడో సంచారంలో ఉండగా, ఓ కుటుంబం ఆయనదగ్గరికి వెళ్ళింది. ఆయన పిల్లవాడిని పిలిచి ప్రత్యేకంగా మాట్లాడి పటికిబెల్లం ముక్కలు చేతిలోపెట్టి ప్రసాదం జాగ్రత్తగా పట్టుకో అన్నారు. వాడు గట్టిగా పట్టుకున్నాడు. వాడినే బాగా అడిగారు, అడిగి వాడికే గట్టిగా ఇచ్చారు. గట్టిగా పట్టుకున్నాడు చేతిలో. పట్టుకుని, పిల్లవాడుకదూ! పెద్దవాళ్ళు మాట్లాడుతుంటే అలా వెళ్ళి దిగుడుబావిలో పడిపోయాడు. పడిపోయినవాడూ, అలా ఇలా ఏదో కొట్టుకొని కొట్టుకొని మెట్లదగ్గరికి చేరాడు. చేరి ఆ దిగుడుబావి మెట్టుపట్టుకొని గట్టిగా ఏడుస్తున్నాడు.

అందరూ చూసి పరుగెత్తుకొచ్చి పిల్లాడ్ని పైకి తీసుకొచ్చారు. తీసుకొచ్చి వాడి పొట్ట నొక్కితే నీళ్ళు బయటకొచ్చాయి, కానీ చెయ్యి ఇలాగే ఉంది. ఏమిటని విప్పిచూసారు. మహాస్వామి వారిచ్చిన ప్రసాదం పటికబెల్లం ముక్కలు చేతిలో ఉన్నాయి. ఇది గట్టిగా పట్టుకో. రాబోవు ఉపద్రవాన్ని లెక్కగట్టి ప్రసాదం చేతిలోపెట్టి కాపాడారు. ఆయన్ని నమ్ముకున్న కుటుంబంలో ఓ పిల్లవాడ్ని కాపాడిన స్వామీ, మనం ఆయన పాదాలు నమ్మి ఉండగా మన ఆపదలని ఆయన చూడరా? మనల్ని కాపాడరా? దీనికన్నా కూడా అదే గొప్పది. వారి జీవిత సారమంతా కూడా ఆ ప్రబోధమే. ఆయన ప్రబోధాన్ని, ధర్మాన్ని పట్టుకోవడంలో మనకి పూనికనిచ్చి, మనందరం తరించడానికి కావలిసినటువంటి అధ్యవసాయంతో కూడుకున్నటువంటి బుద్ధిని కూడా ఆ స్వామివారే తనయొక్క దివ్యమైన, నిర్హేతుకమైన కృపాకటాక్ష వీక్షణములచేత విభూతిగా మనని అనుగ్రహించాలని, ఆ స్వామి పాదారవిందములకు నా శిరస్సు తాటించి సాంజలిబంధకంగా మనందరి తరపునా నమస్కరిస్తున్నాను.

### మహాస్వామి వారి తెలుగు ఉపన్యాసం

(మహాస్వామి వారి తెలుగు ఉపన్యాసమును యథాతథంగా ప్రచురించడం జరిగినది)

త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం చ త్రియాయుధం
త్రిజన్మ పాపసంహారమ్ ఏకబిల్వం శివార్పణమ్

మనం ఈశ్వరునికి ఒక బిల్వదళం అర్పణం చేయవలసింది, పరమేశ్వరుడు మనకు మోక్షపురియందు సకల సామ్రాజ్యమును ఇచ్చువాడు. ఈ ప్రజలందరూ ఈశ్వరునియొక్క బిడ్డలు. మనకందరికీ ఈశ్వరుడే తల్లి తండ్రి. ఈశ్వరుని యొక్క శరీరంలో అర్ధభాగం తల్లి, అర్ధభాగం పరమేశ్వరుడు. అయితే తల్లి తండ్రి ఇద్దరూ కూడా ఒక స్వరూపంలో ఏకస్థరూపంగా ఉంటున్నారు. వారియొక్క బిడ్డలు మనమందరమును. బిడ్డలు,

వారియొక్క సేవకులును. ఆ ఈశ్వరుడే మనకు జ్ఞానం ఉపదేశించవలసిన వాడు. అందువల్ల అతని యొక్క శిష్యులు మనం. బిడ్డలు, సేవకులు, శిష్యులు.

మనమంతా, ఈ ప్రపంచమంతా కూడా అతని సొమ్ము. అందుచేత అతనికి స్వామీ అని పేరు. స్వామివారు స్వామివారు అనడం ఎవరి సొమ్మో, అతనికి స్వామీ అని పేరు. అందుచేత స్వామి అంటే...ఈశ్వరుడే స్వామీ. ఈశ్వరుడే ప్రపంచానికంతటికి కూడా గురువు. ప్రపంచానికంతటికి కూడా తల్లి, ప్రపంచానికంతటికి కూడా తండ్రి. దీన్నే ఆదిశంకరులవారు దక్షిణామూర్తి స్వరూపమైన పరమేశ్వరుడిని స్తోత్రం చేసినపుడు చిట్టచివర ఒక శ్లోకం ఒక పద్యంతో ప్రార్థించారు పరమేశ్వరుడిని.

**విశ్వం పశ్యతి కార్యకారణతయా స్వస్వామిసంబంధతః**
**శిష్యచార్యతయా తథైవ పితృ పుత్రాద్యాత్మనా భేదతః ।**
**స్వప్నే జాగ్రతి వా య ఏష పురుషో మాయా పరిభ్రామితః**
**తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే ॥**

"విశ్వం పశ్యతి కార్యకారణతయా" విశ్వమంటేనూ ప్రపంచమని అర్థం. అందుచేతనే కాశీలో ఉండే పరమేశ్వరునకు విశ్వనాధుడని పేరు. విశ్వం అంటే ప్రపంచం, అన్నిటికీ కూడా నాధుడు విశ్వనాథుడు. అతనికి, ఈశ్వరునికి ఈ విశ్వానికి, ప్రపంచానికి, విశ్వం అంటే మనమంతా కలిసి అదీ విశ్వమని పేరు మనకి. ప్రపంచమంటే మనమంతా కూడా అందులో చేరినవారము. విశ్వం ఈ ప్రపంచానికిని, సాక్షాత్తు దక్షిణామూర్తి స్వరూపమైన పరమేశ్వరునికిని ఏ విధమైన బాంధవ్యం, ఏమి సంబంధము అంటే!... అది ఒక సంబంధమని చెప్పటానికిలేదు. అంతులేని సంబంధాలు. ఒక రెండు మూడు సంబంధాలు మాత్రం ఈ శ్లోకంలో చెప్పారు.




"విశ్వం పశ్యతి కార్యకారణతయా" ఈ ప్రపంచం అన్నిటికి కూడా కారణం పరమేశ్వరుడు. ఆ పరమేశ్వరుడే ప్రపంచం అంతా కూడా చేసాడు. (సశేషం)

('గిని..అద్వైతగని' పుస్తకం నుంచి)





# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక

## దర్శనమ్ శ్రేయోభిలాషులకు నమస్కారం... సవినయ విన్నపం

సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యంగా 21 సంవత్సరాలుగా 'దర్శనమ్' ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక ధర్మనిష్ఠతో కృషిచేస్తోంది.. చతురామ్నాయ పీఠాల జగద్గురువులు సహా ధర్మాచార్యులకు, పీఠాధీశ్వరులకు గురువందనమ్, ధార్మికవేత్తలు, మహాత్ములకు గురుసత్కారం కార్యక్రమాలను సభక్తికంగా నిర్వహిస్తోంది. వేద, శ్రౌత, శాస్త్ర, ఆర్ష ధర్మాన్ని పునరుజ్జీవింపజేసే ఎన్నో ధార్మిక కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తోంది. సంస్కృత, తెలుగు భాషా వికాస కార్యక్రమాలను, అవధానాలను విరివిగా నిర్వహిస్తోంది. జీర్ణదేవాలయాల పునరుద్ధరణ, గోసంరక్షణ, లోక కళ్యాణం కోసం ఎన్నో యాగాలు, ధార్మిక కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తోంది. దర్శనమ్ పత్రిక ప్రతి నెల 25వ తేదీన మార్కెట్లోకి, 1వ తేదీన పాఠకుల ముంగిట్లోకి అందేలా క్రమశిక్షణ, సమయపాలన, నిబద్ధతతో కృషిచేస్తోంది. ఒక సామాన్యుడి ధార్మికోద్యమ అక్షరాయుధం 'దర్శనమ్' ఆర్షధర్మ పరిరక్షణ, సంస్కార సమాజం కోసం అహరహం ధర్మనిష్ఠతో పనిచేస్తోంది. ఈ ధార్మికోద్యమానికి మీరు అనేక సందర్భాల్లో అందించిన చేయూత.. వదాన్యత అమోఘం.. మీ సహకారం నాలో ఆత్మస్థైర్యాన్ని మరింత పెంచుతోంది. ప్రస్తుతం ఎన్నో క్లిష్టపరిస్థితులను, అవరోధాలను అధిగమించి ముందుకు సాగుతూ 22వ వసంతంలోకి పత్రిక అడుగిడింది. ఈ ధార్మికోద్యమ పత్రిక ఎల్లకాలం ముందుకు సాగాలని, తెలుగునాట పాఠకదేవుళ్లకు ఆత్మీయ నేస్తంగా ధర్మప్రబోధం అందించాలని నా ఆకాంక్ష... ఇందుకోసం పత్రిక మూలనిధి(ధర్మనిధి)ని ఏర్పాటు చేయాలని నిశ్చయించాను. మీరు మీకు తోచినంత ఈ మూలనిధికి భాగస్వామ్యం అందించి సాయపడాలని, ఈ ధార్మికోద్యమంలో భాగస్వాములు కావాలని మనఃస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.

**- మరుమాముల వెంకటరమణ శర్మ**

## 'దర్శనమ్' చందా వివరములు

| | | |
|---|---|---|
| మూడు సంవత్సరాలకు | రూ. | 2000 |
| ఆరు సంవత్సరాలకు | రూ. | 4000 |
| జీవిత చందా (12 సం॥లు) | రూ. | 8000 |
| రాజపోషకులు | రూ. | 15000 |
| మహారాజ పోషకులు | రూ. | 25000 |
| విశిష్ట మహారాజ పోషకులు | రూ. | 100000 |

**విదేశీయులకు...**

| | | |
|---|---|---|
| మూడు సంవత్సరాలకు | రూ. | 12000 |
| ఆరు సంవత్సరాలకు | రూ. | 24000 |
| జీవిత చందా (12 సం॥లు) | రూ. | 48000 |
| విశిష్ట చందాదారులు | రూ. | 60000 |
| రాజపోషకులు | రూ. | 80000 |
| మహారాజ పోషకులు | రూ. | 100000 |

BHIM UPI
Scan using any BHIM UPI enabled APP
DARSHANAM

**దర్శనమ్** ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక
ఇ.నెం. 29-105/4/1, శ్రీరామ సిద్ధాంతి భవనం,
న్యూ విద్యానగర్ కాలనీ, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్ - 500 056.
సెల్ : 94410 15469
darshanameditordesk@gmail.com

A/C NAME : DARSHANAM
BANK: CANARA BANK
ACCOUNT NO : 120001974779
IFSC CODE : CNRB0013063
MICR : 500015150
BRANCH CODE : 13063
SWIFT CODE: CNRBINBBBFD

# అన్వేషణ

## పునర్జన్మలు
(గత సంచిక తరువాయి)

ఆలోచనలు, మాయ వల్ల లేదా శక్తి వల్ల వస్తాయని నువ్వుఇదివరకే గుర్తించావుకదా? అవే కదా ఎవరిలోనయినా వాసనలు ఏర్పడటానికి కారణం. నీ వాసనలు, ఒక స్థాయి లోనూ, అతని వాసనలు ఒక స్థాయి లోనూ ఉండడం వల్ల సత్యాన్ని గుర్తించడం లో వెనక ముందు అవవచ్చు. అది నీ లోపమూ కాదు, ఆల్బర్ట్ గొప్పతనము కాదు, ఎందుకంటే వ్యక్తులుగా, విమల, ఆల్బర్ట్ వేరే లేరు. ఇద్దరూ పరా శక్తి అధీనం లోనే కదా ఉంట? అదే ఇంకోలా చెప్పాలంటే నిర్ధారితమయిన ప్రోగ్రాం బట్టే అది జరుగుతుంది" అన్నారు.

"పరా శక్తి అంటే?" అడిగింది విమల.

"అనంత చైతన్యంలో విడదీయలేని అనంతశక్తినే పరాశక్తి అంటాము. అది ఒకవ్యక్తికి పరిమితంకాదు. అన్నింటి కంటే ముఖ్యం, నీ 'నేను' అనే జ్ఞానం మీదే దృష్టి పెట్టి తీక్షణంగా విచారణ చెయ్యి. మిగతా విషయాలకి వెళ్లకుండా. దానికి సంబంధించిన సందేహాలు ఉంటె ఆల్బర్ట్‌ని అడుగు" అన్నారుస్వామి.

స్వామికి నమస్కరించి విమల గెస్ట్ హౌస్‌కి వచ్చింది.

## ఆశీర్వచనములు

ఆ వేళ ప్రొద్దుటే బ్రేక్ ఫాస్ట్ తరవాత విమల, ఆల్బర్ట్ మెల్లిగా నడుచుకుంటూ గోదావరి ఒడ్డు చేరి అక్కడ కొబ్బరి చెట్ల నీడలో కూర్చున్నారు. ఆల్బర్ట్ పరంగా తాము వచ్చిన పని అయినట్టేనని గ్రహించింది విమల.

తన విషయంలో కూడా, స్వామి ఎలా విచారణ చేయాలో చెప్పి, ఆల్బర్ట్ సహాయం కూడా తీసుకోమన్నారు కాబట్టి, ప్రేమ్ స్వరూప్ ఆశ్రమానికి వెనక్కి వెళ్ళడానికి సన్నాహాలు కూడా చేయాలని అనుకుంది. తన 'నేను' అనే జ్ఞానం ఆధారంగానే పరమాత్మని గుర్తించాలని స్పష్టమయినా? ఏమి జరిగితే లేదా ఏమిచేస్తే అది సాధ్యమవుతుంది? ఆల్బర్ట్‌కి అది ఎలా సాధ్యమయింది? అది, తనకి అతను అందివ్వ లేడా? అనుకుని, అదే విషయం అతనిని అడిగింది.

"చాలా మంచి ప్రశ్న వేశావు విమలా" అన్నాడు ఆల్బర్ట్.

"ఫరవాలేదు నువ్వు కూడా గురువు అయిపోవచ్చు. అచ్చు స్వామి లాగే కామెంట్ చేశావు" అంది నవ్వుతూ విమల అతని మాటలకి.

అతను పెద్దగా నవ్వి "నీ ప్రశ్నకి సమాధానం చెప్పే ముందు, దానికి సంబంధించిందే ఒక విషయం చెప్పాలి. ప్రేమ్ స్వరూప్‌ని కలిసినప్పుడు, మన స్వామిని కలిసినప్పుడు, నాకు ఒక సందేహం కలిగింది. అనేకమంది ప్రశ్నలు వేస్తోంటే, అంత ఓపికగా వాళ్ళు ఎందుకు జవాబులు చెబుతారు? అనిపించేది. కానీ స్వరూపాన్ని గుర్తించిన తరువాత పొందే ఆనందం మాటలలో చెప్పలేం. అలాంటి వాళ్ళు తమ ఆనందాన్ని ఎంత మందితో వీలయితే అంత మందితో పంచుకోవాలనిపిస్తుంది. కానీ ఆసక్తిలేని వాళ్ళతో పంచుకోవడం వీలుపడదు కదా? అందుచేత, ఆసక్తి చూపి తెలుసుకోవాలన్న తపనతో ప్రశ్నించే వాళ్లకి ఎంత శ్రమ అయినా జవాబులు ఇవ్వాలనిపిస్తుంది. కొన్ని ప్రశ్నలు మనం వేసినప్పుడు స్వామి చాలా ఆనందపడటం అందుకే ననిపించింది.

ఇప్పుడు నువ్వు అడిగిన ప్రశ్నకి వద్దాము. ఎంత ప్రియ శిష్యుడికయినా గురువు దానిని ఏదో వస్తువుని అందించినట్టు ఇవ్వడం వీలు పడదు. గురువు సహాయంతో, సత్యాన్ని ఎవరి మటుకు వాళ్ళు గుర్తించవలిసిందే. ఏమి జరిగితే, ఏమిచేస్తే అది అందుతుందని అడిగావు. 'నేను' అనే జ్ఞానాన్ని ఫీల్ అవుతున్నావు కదా? అందులో సందేహం లేదు కదా? దానిమీదే దృష్టి పెట్టి అది వ్యాపించి ఉండడం ఫీల్ అవ్వాలి. అనుకోవడం కాదు, జస్ట్ ఇంట్యూయేటివ్ ఫీలింగ్(ఊహాత్మక అనుభవం). అందులో చేసేది ఏమీలేదు. కొత్తగా జరిగేది కూడా ఏదీ లేదు. ఎప్పుడూ, నువ్వు వ్యాపించే ఉన్నావు అన్నది దృఢ పడిపోతుంది. చిన్న షిఫ్ట్. అంతే. పైకి లేచిన బిందువు సముద్రంలో జారి పడినట్టు అది ఎప్పుడో అప్పుడు తప్పకుండా పరాశక్తి ప్రేరణ వల్ల జరుగుతుంది." వివరించాడు ఆల్బర్ట్.

గురువు అందివ్వలేడు అన్నావు. సరే. కానీ గురువు పాత్ర ఎంతవరకు?" అడిగింది విమల.


"గుర్తించేది నువ్వే అయినా గురువు పాత్ర, ఎంత అంటే, గురువుది 90 శాతం అయితే, శిష్యుడిది పది శాతం అని చెప్పాలి, మొత్తం నూరు శాతం పరాశక్తిదే అయినా." అన్నాడు ఆల్బర్ట్.

"అర్థం కాలేదు వివరణ కావాలేమో" అంది విమల.

"గురువు లభించడం, నువ్వు ప్రయత్నం చేయాలని అనిపించడం, రెండూ మన ఎక్సెప్టెన్స్ / శరణాగతి సిద్ధాంతానికి సరిపోయేదే కదా? అంటే చేసేవాడు లేడనే కదా మనం అంగీకరించింది. అంటే, నీకు గురువు లభించడం, నిన్ను నువ్వు తెలుసుకోవాలని అనుకోవడం ఇవన్నీ పరాశక్తి అనుగ్రహం. అది పక్కనపెడితే, నువ్వు, 'నేను' అనుకుంటున్న నీ జ్ఞానం, ఆ అనంత చైతన్యం ఒక్కటే తప్ప వేరుకాదు అని, అనుభవ పూర్వకమయిన నిశ్చయంతో గురువు చెప్పడం, దానికి మనం ఎప్పుడూ ఎంత దగ్గరగా ఉన్నామో కూడా గురువు చెప్పిన

విధానం అమోఘం. అది ఒక భాగం అయితే, ఇంకో భాగంలో నువ్వు గుర్తించినది సరి అయినదో కాదో గురువు చెప్పడంలో చాలా ఉంది.

నీకు గుర్తు ఉందా, మొదట నేను విస్తరించి ఉన్న జ్ఞానాన్ని గుర్తించిన విషయం చెప్పినప్పుడు, "ఇంకేమీ సాధన అక్కర లేదు, కొన్ని విషయాలు వాటంతట అవే నీకు విదితమవుతాయి" అని చెప్పారు స్వామి, అంతా ఆయన చెప్పినట్టే జరిగింది కదా! అసలు గురువు అంటే, అనుభవ పూర్వకంగా సత్యాన్ని దర్శించిన వాడే కానీ మతం పరిధిలో పుస్తకాలలో విషయాలు ఏకరువు పెట్టే వాళ్ళు అందరూ గురువులు కాలేరు. వాళ్ళు దైవాన్ని దర్శించకుండానే నిన్ను నమ్మమంటారు. మీ దేశంలో నాకు తెలియదు కానీ, మా బైబిల్ చదివి ఉపన్యాసాలు దంచే వారంతా, వాక్చాతుర్యం తప్ప అసలు సత్యాన్ని దర్శించిన వారు నాకు తారస పడలేదు." అన్నాడు.



"పరమాత్మని గుర్తించావు కదా? ఆ గుర్తింపు మాటలలో చెప్పడం కష్టమే అయినా, మనసుకు తెచ్చుకోవడానికి కొన్ని లక్షణాలు ఏమన్నా చెప్పగలవా?" అడిగింది విమల.

"అనంతంగా ఉండే ఆత్మని వివరించడానికి వాడిన పదాలు నిత్యం, శుద్ధం, బుద్ధం, ముక్తం. అవి నీకు అర్థం అవ్వాలంటే ముందు ఆకాశంని ఊహించు. వ్యావహారికంగా ఆకాశం ఎప్పుడూ ఉంటుంది, అది ఉండకుండా పోవడం జరగదు. అలాగ ఆత్మ నిత్యం. అలాగే ఆకాశాన్ని నువ్వు ఏమి చేసినా అది ఎప్పుడూ శుద్ధమే . నువ్వు ఎన్ని రంగులు చిమ్మినా ఆకాశాన్ని అంటవు. దాన్ని ఏవిధంగానూ కలుషితం చేయలేవు. అందుచేత శుద్ధం. అది అనంతం కాబట్టి ఎప్పుడూ ముక్తమే. దానికి ఎటువంటి పరిమితులూ లేవు కాబట్టి అది ముక్తం. ఇంతవరకూ ఆకాశానికి ఆత్మకి తేడా లేదు. కాని ఆకాశం ఆత్మ అనిపించుకోవడానికి, నీకు నువ్వు ఉన్నట్టు ఎలా తెలుస్తోందో, అనంతమయిన ఆకాశానికి తాను ఉన్నట్టు తెలిస్తే అది పరమాత్మే. బుద్ధం అంటే తెలియడం. ఆత్మ గురించి ఇంకోలా కూడా చెప్పవచ్చు, ఆత్మలో స్వజాతి, విజాతి భేదం కానీ, స్వజాతి భేదం కానీ, స్వగత భేదం కానీ ఉండవు" అన్నాడు.

"ఏమిటి ఈ భేదాలు? వివరించాలేమో" అడిగింది విమల.

"స్వజాతి, విజాతి అంటే, చెట్ల జాతి వేరు, జంతువుల జాతి వేరు అవునా?

స్వజాతిలో భేదం అంటే, చెట్లలోనే మామిడి చెట్టు వేరు, వేప చెట్టు వేరు అవునా?

స్వగత భేదం అంటే, ఒకే చెట్టులో మాను వేరు, కొమ్మలు వేరు, ఆకులు వేరు అవునా? ఆత్మలో ఇలాంటి ఏ భేదాలు ఉండవు. అది ప్రజ్ఞాన ఘనం. ఒక బంగారం ముద్దలో ప్రతి అణువు ఎలా బంగారమో, జ్ఞానం ఒక అనంత చైతన్య ఘనం. అంటే సత్ చిత్ తప్ప ఇంకేమీ లేదు అందులో. అవి రెండూ కూడా విడతీయలేని ద్వయం అని నీకు తెలుసు. పూర్తిగా అర్థం అయేదాకా వాటి గురించి ఆలోచించు" అన్నాడు ఆల్బర్ట్.

"స్వరూపం గుర్తించడానికి ముందు ఎలా ఉండేది? గుర్తించిన తరవాత ఎలావుంది? నీ అనుభూతిలో తేడా ఏమన్నా ఉందా?" అడిగింది విమల.

"గుర్తించక ముందు ఇప్పుడు నువ్వు ఎలాంటి అనుభూతిలో ఉన్నావో, నాకూ అలాగే ఉండేది. గుర్తించిన తరవాత అనుభూతి అంటావా? అన్ని వ్యవహారాలు నువ్వు ఎలా చేస్తావో, నేనూ అలాగే చేస్తాను. కానీ ఆల్బర్ట్ అనే వ్యక్తి వేరే ఉన్నాడనే భావన ఉండదు. అలా అని ప్రతి క్షణం సెల్ఫ్ డిక్లరేషన్ ఏమీ ఉండదు. అది అంతర్గతంగా జీర్ణించుకుపోయిన భావన. ఆలా అని వ్యవహారానికి మాత్రం 'ఆల్బర్ట్' అని ఎవరయినా పిలిస్తే పలుకుతాను. అంటే 'ఇగో' వ్యవహారానికి మాత్రమే ఉంటుంది." వివరించాడు ఆల్బర్ట్.

ఇంకేమన్నా ప్రత్యేక అనుభూతి ఉంటుందా?" మళ్ళీ అడిగింది విమల.

"ఉంది అది నీకు ఎలా చెప్పాలన్నది కొంచెం కష్టమే. ప్రపంచ వ్యవహారానికి సంబంధించిన చర్యలలోఉన్నప్పుడు కాకుండా నాకు నేనుగా ఉన్నప్పుడు ఒక విచిత్రమయిన అనుభూతిలో ఉంటాను. ఒక అనంత చైతన్య సాగరంలో నేను ఒక్కడినీ, అంటే వ్యక్తిగా కాదు, తేలుతూ ఆనందిస్తున్నట్టు ఉంటుంది. నీకు అది అర్థం అవ్వాలంటే, కృషానంద మఠంలో చూసిన ఒక చిత్రం గురించి చెప్పాలి. మనకి ఆయన ఇంటర్వ్యూ ఇచ్చిన హాలులో ఒక పెద్ద చిత్రం ఉంది గుర్తు ఉందా? అందులో పాల సముద్రంలో ఒక పెద్దపాము మీద పడుకుని విష్ణువు విశ్రాంతి తీసుకున్నట్టు చిత్రించారు. పాల సముద్రంలో విష్ణువు అని అక్కడ ఉండే రామాచారి చెప్పారు. పరమాత్మని గుర్తించిన వాడి స్థితి అలా ఉంటుందని అప్పుడు నాకు తెలియలేదు. ఆ తరవాత, ఇప్పుడు నీకు చెప్పిన అనుభూతి కలిగిన తరువాత, ఆ చిత్రం, భావం, గొప్పతనం తెలిశాయి. అనంత చైతన్యంలో తనను తాను గుర్తిస్తూ ఉన్న ఆనంద స్థితి అది." ఒక రకమైన తన్మయత్వం అనుభవిస్తూ చెప్పాడు ఆల్బర్ట్. (సశేషం)

**- పోడూరి వెంకటరమణ శర్మ**

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక



బ్ర॥శ్రీ దివ్యజ్ఞాన సిద్ధాంతి గారు, పుత్రులు బ్ర॥శ్రీ గౌరీభట్ల రామకృష్ణశర్మ సిద్ధాంతి, శ్రీ సిద్ధకుంజికా పీఠము

శ్రీ మహాకాల మందిరము, విశ్వం విహార్, మేడిపల్లి (ఔదుంబరపురి), బోడుప్పల్ బస్‌డిపో, హైదరాబాద్, ఫోన్ : 94403 50868, 8008513203


శ్రీవిశ్వావసుదక్షిణా/ఉత్తరాయణం
హేమంత/శిశిరఋతువు
పుష్య శు.త్రయోదశి-మాఘ శు.చతుర్దశి

## జనవరి JANUARY 2026

ఉ: ఉదయం, మ: మధ్యాహ్నం, సా: సాయంత్రం, రా: రాత్రి, తె: తెల్లవారుఝామున, వ: వర్జ్యము, శే.వ.: శేషవర్జ్యము, ల: నుండి

### పండుగలు

1 ఆంగ్లసంవత్సరాది
3 ఆర్ద్రాదర్శనోత్సవం
6 సంకష్టహరచతుర్థి
7 త్యాగరాజస్వామి ఆరాధన
11 ఉత్తరాషాఢకార్తి
12 స్వామివివేకానంద జయంతి
14 భోగిపండుగ మకరసంక్రమణం (రా.8.47) సర్వేషాంఏకాదశి
15 ఉ.పుణ్యకాలం సంక్రాంతిపండుగ
16 కనుమపండుగ
17 మాసశివరాత్రి
18 చొల్లంగిఅమావాస్య
23 వసంతపంచమి
24 శ్రవణకార్తి
25 రథసప్తమి
26 గణతంత్రదినోత్సవం భీష్మాష్టమి
27 మధ్వనవమి
29 సర్వేషాం భీష్మఏకాదశి

| | | | | | |
|---|---|---|---|---|---|
| S U N ఆది — రాహు కాలం సా. 4.30 మొ 6.00, యమగండ కాలం మ. 12.00 మొ 1.30, వారదుర్ముహూర్తం సా. 4.24 మొ 5.12 | | **4** బ.పాడ్యమి మ.2.15 పునర్వసు సా.5.25 వ.ఉ.7.34 తి.రా.1.02ల2.34 | **11** అష్టమి మ.12.09 చిత్త రా.8.06 వ.రా.2.08ల3.53 | **18** అమావాస్య రా.1.15 పూర్వాషాఢఉ.10.31 వ.సా.6.59ల8.42 | **25** సప్తమి రా.9.05 రేవతి మ.12.16 వర్జ్యంలేదు |
| M O N సోమ — రాహు కాలం ఉ. 7.30 మొ 9.00, యమగండ కాలం ఉ. 10.30 మొ 12.00, వారదుర్ముహూర్తం మ. 12.24 మొ 1.12, మ. 2.48 మొ 3.36 | | **5** విదియ మ.12.38 పుష్యమి సా.4.31 వ.రా.తె.4.56ల6.30 | **12** నవమి మ.1.47 స్వాతి రా.10.19 వర్జ్యంలేదు | **19** శు.పాడ్యమి రా.2.07 ఉత్తరాషాఢమ.12.09 వ.సా.4.26ల6.07 | **26** అష్టమి రా.7.01 అశ్విని ఉ.10.51 వ.ఉ.7.01ల8.31 |
| T U E మంగ — రాహు కాలం మ. 3.00 మొ 4.30, యమగండ కాలం ఉ. 9.00 మొ 10.30, వారదుర్ముహూర్తం ఉ. 8.24 మొ 9.12, రా. 10.48 మొ 11.36 | | **6** తదియ ఉ.11.25 ఆశ్లేష మ.3.57 వ.రా.3.53ల5.28 | **13** దశమి మ.3.44 విశాఖ రా.12.48 వ.రా.10.53ల11.03 తి.రా.తె.5.20ల | **20** విదియ రా.2.28 శ్రవణం మ.1.19 వ.సా.5.30ల7.09 | **27** నవమి సా.4.44 భరణి ఉ.9.19 వ.ఉ.7.50ల9.20 తి.రా.8.30ల9.59 |
| W E D బుధ — రాహు కాలం మ. 12.00 మొ 1.30, యమగండ కాలం ఉ. 7.30 మొ 9.00, వారదుర్ముహూర్తం ఉ. 11.36 మొ 12.24 | | **7** చవితి ఉ.10.35 మఖ మ.3.49 వ.రా.11.51ల1.28 | **14** ఏకాదశి సా.5.52 అనూరాధ రా.3.26 శే.వ.ఉ.7.07 | **21** తదియ రా.2.16 ధనిష్ఠ మ.1.57 వ.రా.9.12ల10.49 | **28** దశమి మ.2.23 కృత్తిక ఉ.7.41 త.రోహిణి రా.తె.5.59 వ.రా.10.37ల12.09 |
| T H U గురు — రాహు కాలం మ. 1.30 మొ 3.00, యమగండ కాలం ఉ. 6.00 మొ 7.30, వారదుర్ముహూర్తం ఉ. 10.00 మొ 10.48, మ. 2.48 మొ 3.36 | **1** శు.త్రయోదశిరా.8.35 రోహిణి రా.9.42 వ.మ.2.20ల3.49 | **8** పంచమి ఉ.10.14 పుబ్బ సా.4.11 వ.రా.11.38ల1.17 | **15** ద్వాదశి రా.8.04 జ్యేష్ఠ ఉ.6.04 ఉ.9.34ల11.21 | **22** చవితి రా.1.36 శతభిషం మ.2.08 వ.రా.8.32ల10.07 | **29** ఏకాదశి మ.12.03 మృగశిర రా.తె.4.21 వ.ఉ.11.08ల12.37 |
| F R I శుక్ర — రాహు కాలం ఉ. 10.30 మొ 12.00, యమగండ కాలం మ. 3.00 మొ 4.30, వారదుర్ముహూర్తం ఉ. 8.24 మొ 9.12, మ. 12.24 మొ 1.12 | **2** చతుర్దశి సా.6.21 మృగశిర రా.8.07 వ.మ.2.51ల4.21 తి.రా.తె.4.01ల5.31 | **9** షష్ఠి ఉ.10.24 ఉత్తర సా.5.02 వ.రా.1.53ల3.34 | **16** త్రయోదశిరా.10.07 మూల పూర్తి వర్జ్యంలేదు | **23** పంచమి రా.12.28 పూర్వాభాద్ర మ.1.50 వ.రా.11.09ల12.42 | **30** ద్వాదశి ఉ.9.44 ఆరుద్ర రా.2.50 వ.మ.12.13ల1.43 |
| S A T శని — రాహు కాలం ఉ. 9.00 మొ 10.30, యమగండ కాలం మ. 1.30 మొ 3.00, వారదుర్ముహూర్తం ఉ. 6.00 మొ 7.36 | **3** పూర్ణిమ సా.4.13 ఆరుద్ర సా.6.41 వ.ఉ.6.03ల | **10** సప్తమి ఉ.11.03 హస్త సా.6.20 వ.రా.2.50ల4.33 | **17** చతుర్దశి రా.11.54 మూల ఉ.8.29 వ.ఉ.6.54ల8.29 | **24** షష్ఠి రా.10.56 ఉత్తరాభాద్ర మ.1.08 వ.రా.12.42ల2.15 | **31** త్రయోదశి ఉ.7.36 త.చతుర్దశిరా.తె.5.25 పునర్వసు రా.1.32 వ.మ.2.11ల3.42 |

| తేది | సూ.ఉ. | సూ.అ. |
|---|---|---|
| 1 | 6.46 | 5.51 |
| 5 | 6.48 | 5.54 |
| 10 | 6.49 | 5.59 |
| 15 | 6.50 | 6.03 |
| 20 | 6.50 | 6.05 |
| 25 | 6.50 | 6.07 |
| 30 | 6.49 | 6.10 |

### మీ కోసం...

1
2
3
4
5
6
7
8
9
10
11
12
13
14
15
16
17
18
19
20
21
22
23
24
25
26
27
28
29
30
31

# లలితా సహస్రనామ స్తోత్రం (సరళ వ్యాఖ్య)



ఆచార్య కుప్పా విజయశ్రీ

(గత సంచిక తరువాయి)

**275. సర్వోపాధి వినిర్ముక్తా సదాశివ పతివ్రతా**

ఏ ఉపాధి లేని పరబ్రహ్మ స్వరూపిణి అయిన శ్రీమాత సదాశివునితో అవినాభావ సంబంధం కలిగినది.

ఈ నామపారాయణతో శివశక్తుల అనుగ్రహం లభిస్తుంది.

**276. సంప్రదాయేశ్వరీ సాధ్వీ గురుమండల రూపిణీ**

శ్రీవిద్యా సంప్రదాయానికి ఈశ్వరి శ్రీమాత. అన్ని యుగాలు, అన్ని కల్పాలలోనూ ప్రతీ సృష్టిలోనూ, భూత భవిష్యత్ వర్తమానాలలో సదాశివునితో అనుసరించి ఉండేది శ్రీమాత. శ్రీచక్రములో ఉండే గురుమండలమంతా శ్రీమాత స్వరూపమే.

ఈ నామ పారాయణతో గురుముఖంగా సంప్రదాయ విద్యలు అబ్బుతాయి.

**277. కులోత్తీర్ణా భగారాధ్యా మాయా మధుమతీ మహీ**

ఇంద్రియాలను జయింప జేసే శక్తినిచ్చే శ్రీమాత కులోత్తీర్ణ. ఈ జగత్తును అంతా తన మాయతో నడిపిస్తుంది. మధురమైన స్వభావం గల శ్రీమాత పృథ్వి స్వరూపిణి. సూర్యుని చేత అరాధింప బడినది.

ఈ నామపారాయణతో మధురమైన స్వభావం అలవడుతుంది.

**278. గణాంబా గుహ్యకారాధ్యా కోమలాంగీ గురుప్రియా**

ప్రమథాది గణాలకు తల్లి అయిన శ్రీమాతని గుహ్యకులు అనే బ్రహ్మాది దేవతలు ఆరాధిస్తారు. కోమలమైన శరీరము గల శ్రీమాత మొట్టమొదట శ్రీవిద్యా మంత్రోపదేశం చేసిన పరమే శ్వరుని యందు ప్రీతి కలది. ఈ నామ పారాయణతో గురుకటాక్షం కలుగుతుంది.



**279. స్వతంత్రా సర్వతంత్రేశీ దక్షిణామూర్తి రూపిణీ**

శ్రీమాత తంత్రం శ్రీవిద్య సర్వ తంత్ర ములలో సర్వోత్తమమైనది. 64 తంత్రా లకి ఈశ్వరి అయిన శ్రీమాత దక్షిణా మూర్తి రూపంలో శ్రీవిద్యని ప్రవర్తింప జేసింది. ఈ నామపారాయణతో తంత్రోపాసన అబ్బుతుంది.

**280. సనకాది సమారాధ్యా శివజ్ఞాన ప్రదాయినీ**

బ్రహ్మ మానస పుత్రులైన సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాతులచే ఆరాధింపబడింది శ్రీమాత. పరమాత్మయైన శివుడిని తెలుసుకునే జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది.

ఈ నామపారాయణతో శివజ్ఞానం కలుగుతుంది.

**281. చిత్కళానందకళికా ప్రేమరూపా ప్రియంకరీ**

సృష్టిలోని చైతన్యము, జ్ఞానము కళగా కలిగినది శ్రీమాత. ప్రేమ స్వరూపిణి అయిన శ్రీమాత భక్తులకి ప్రియమైనది ఇస్తూ మొగ్గగా ఉన్న ఆనందాన్ని వికాసింపజేస్తుంది.

ఈ నామ పారాయణతో ఆనందంగా ఉంటారు.

**282. నామపారాయణ ప్రీతా నందివిద్యా నటేశ్వరీ**

శ్రీమాతకి అనంతకోటినామాలు. వాటిని పారాయణ చేస్తే చాలు ప్రీతి చెందుతుంది. నాట్యానికి అధినేత్రి అయిన శ్రీమాతని నందీశ్వరుడు ఆరాధించాడు.

ఈ నామపారాయణతో నాట్యం అబ్బుతుంది.

**283. మిథ్యాజగదధిష్ఠానా ముక్తిదా ముక్తిరూపిణీ**

మాయతో కప్పబడిన జగత్తుకు శ్రీమాత అధిష్ఠాన దేవత. ఈ మాయా జగత్తులో ఉండే జీవులకి ముక్తిని ఇచ్చే మోక్ష రూపిణి.

ఈ నామపారాయణతో భ్రమలు తొలిగి ముక్తిని పొందుతారు.

**284. లాస్యప్రియా లయకరీ లజ్జా రంభాది వందితా**

సున్నితమైన హావభావాలతో సుకు మార నృత్యమైన లాస్యం అంటే శ్రీమాతకి ప్రీతి. నృత్య, వాద్య, తాళ, గీత సమ్మేళన మైన లయ ద్వారా ఆత్మానందం లభి స్తుంది. లజ్జ అంటే నమ్రత. శ్రీమాత భక్తులు నమ్రత కలిగి ఉండాలి. రంభ, ఊర్వశి మొదలైన అప్సరస స్త్రీలచే పూజిం పబడేది శ్రీమాత. ఈ నామపారాయణతో సుకుమారమైన నృత్యం అబ్బుతుంది.

**285. భవదావ సుధావృష్టిః పాపారణ్య దవానలా**

**286. దౌర్భాగ్య తూల వాతూలా జరాధ్వాంత రవిప్రభా**

**287. భాగ్యాబ్ధి చంద్రికా భక్త చిత్త కేకి ఘనాఘనా**

**288. రోగ పర్వత దంభోళి ర్మృత్యు దారు కుఠారికా**

శ్రీమాత సంసారమనే అగ్ని మీద అమృత వర్షం కురిపించి శమింపజేస్తుంది. భక్తుల పాపాలనే అరణ్యాన్ని దహించివేసే దావానల శక్తి శ్రీమాత. భక్తుల దౌర్భాగ్యాన్ని తన ప్రభంజన శక్తితో దూదిపింజల్లా ఎగరకొడుతుంది. భక్తుల మునలితనమనే చీకటిని సూర్యకాంతిలా పారద్రోలుతుంది. భాగ్యమనే సముద్రానికి వెన్నెల వంటిది శ్రీమాత. భక్తుల యొక్క మనస్సనే నెమళ్లకు ఆహ్లాదపరిచే మేఘగర్జన వంటిది శ్రీమాత. రోగమనే పర్వతాన్ని బద్దలుచేసే వజ్రాయుధం శ్రీమాత. మృత్యువనే కొయ్యను గొడ్డలిలా నరికివేస్తుంది శ్రీమాత.

ఈ నామాల పారాయణతో సంసార దుఖాలు తొలగి, రోగాలు లేని సుఖమైన జీవితం లభించి సకలభాగ్యాలతో ఆహ్లాదకరమైన జీవితం అనుభవిస్తారు.

**289. మహేశ్వరీ మహాకాళీ మహాగ్రాసా మహాశనా**

మహేశ్వరుని ఐశ్వర్యమే మహేశ్వరి. ప్రళయకాలంలో మహాకాళీ స్వరూపంతో సృష్టినంతా ఆహారంగా తన లోపలకి గ్రహించుకుంటుంది శ్రీమాత.

ఈ నామంలో మహాకాళీ మంత్రం ఉంది.

**290. అపర్ణా చండికా చండ ముండాసుర నిషూదినీ**

ఆకులు కూడా భుజించకుండా శివుని కోసం తపస్సు చేసిన పార్వతీదేవి రూపమే శ్రీమాత. చండుడు, ముండుడు అనే రాక్షసులని సంహరించిన శ్రీమాతకి చండికా అని పేరు.

ఈ నామంలో చండీ మంత్రం ఉంది.

**291. క్షరాక్షరాత్మికా సర్వలోకేశీ విశ్వధారిణీ**

శరీరము క్షరము, ఆత్మ అక్షరము. ఈ రెంటిలో శ్రీమాత ఉంటుంది. సమస్త విశ్వాన్ని ధరించే శ్రీమాత పద్నాలుగు లోకాలను శాసించే ఈశ్వరి.

ఈ నామ పారాయణలో నృసింహ మంత్రం ఉంది.

**292. త్రివర్గదాత్రీ సుభగా త్ర్యంబకా త్రిగుణాత్మికా**

ఉపాసన చేసే వారికి వారి యోగ్యతను బట్టి ధర్మ, అర్థ, కామాలు అనే త్రివర్గాలు ప్రసాదిస్తుంది. భగములు ఆరు - ఐశ్వర్యము, మహిమ, జ్ఞానము, వైరాగ్యము, తేజస్సు, కీర్తి. భక్తులకు వీటన్నింటినీ ప్రసాదించేది శ్రీమాత. సత్త్వ,రజ,తమో గుణ ప్రతీకలైన మహాలక్ష్మి, మహాసరస్వతి, మహాకాళీ స్వరూపమే శ్రీమాత.

ఈ నామ పారాయణతో ఐశ్వర్యము, మహిమ, జ్ఞానము, వైరాగ్యము, తేజస్సు, కీర్తి లభిస్తాయి. (సశేషం)



# ధర్మరాజు అశ్వమేధయాగం సంకల్పం

**అర్జునుడి రక్షణలో దేశ సంచారం చేస్తున్న యజ్ఞాశ్వం మగధ, దశార్ణ దేశాలను దాటి గాంధార దేశాన్ని చేరింది. ఈ దేశాలలో అడ్డుకున్న వారిని అర్జునుడు జయించాడు. ఆ తరువాత యజ్ఞాశ్వం హస్తినాపురం వైపునకు వెళ్లటం మొదలుపెట్టింది. ఇక చదవండి.**

తన సోదరుడైన అర్జునుడు ఆయా దేశాలలో తిరిగి రాజులను వశపరచుకొన్న తీరంతా గూఢచారుల ద్వారా విన్న ధర్మరాజు- అర్జునుడు ధర్మప్రకారంగా యజ్ఞాశ్వాన్ని సంరక్షణ చేసినందుకు పరమానందం పొందాడు.

ఆ రోజు మాఘపూర్ణిమ. యజ్ఞం నిర్వహించడానికి కార్యక్రమాన్ని నిర్ధారణ చేసే శుభదినం. ఆ రోజు వైభవోపేతంగా ధర్మరాజు కొలువుదీరి మహదానందంతో తమ్ములను సగౌరవంగా పిలువనంపాడు. వచ్చిన వారిలో భీముడిని చూచి ఇలా అన్నాడు- "సోదరా! నీ తమ్ముడు అర్జునుడు యజ్ఞాశ్వంతో పాటు విజయవంతంగా తిరిగి వస్తున్నాడని తెలిసింది. చైత్రమాసం (యజ్ఞం చేయవలసింది చైత్రపూర్ణిమ) సమీపిస్తోంది. దానికి మునులను, రాజులను సముచితంగా ఆహ్వానించడానికి రాజపురుషులను పంపాలి. ఆయా పనులు చేసే శిల్పులను రప్పించి, యజ్ఞగృహాన్ని ఏర్పాటు చేయించు. వచ్చిన అతిథులు ఉండడానికి తగిన విధంగా అనేక రకాల ఇండ్లను కట్టించు".

ధర్మరాజు చెప్పినట్లుగానే భీముడు నిపుణులైన శిల్పులను రప్పించి యజ్ఞశాలలను, అతిథులు విడిది చేయదగిన గృహాలను స్వర్ణమయాలుగా, మణిమయాలుగా నిర్మింపజేశాడు. వాస్తు తెలిసినవారు వచ్చి పరిశీలించి వాస్తుకు అనుగుణంగా ఉన్నాయని మెచ్చుకొన్నారు. యజ్ఞానికి రావలసిందిగా భూమండలంలోని మునులను, రాజులను ఆహ్వానించడానికి భీముడు బ్రాహ్మణులను నాలుగు దిక్కులకూ పంపాడు. వెళ్లిన బ్రాహ్మణులు కూడా ఎంతో గౌరవంగా, సద్భక్తితో ఆహ్వానించగా భూమండలం అంతా ఉన్న మునులు, రాజులు ఆనందంతో యజ్ఞం చూడడానికి విచ్చేశారు. మునులు శిష్యులతోను, రాజులు సపరివారంగానూ రావడంతో ధర్మరాజు మనస్సులో ఎంతో సంతోషించాడు. ఎదురుగా వెళ్లి, స్వాగతం పలికి వారి వారి విడిది గృహాలకు వెళ్లే ఏర్పాటు చేశాడు.



డా. ఎమ్వీఎస్ సత్యనారాయణ

తేజస్వంతుడైన ధర్మరాజు వచ్చిన రాజులందరినీ, వారి వారి హోదాలకు తగ్గట్లు భోజనాలు, శయ్యలు, ఆసనాలు సమృద్ధిగా పంపేవాడు. మునులను ఆత్మీయంగా పలుకరిస్తూ దుంపలు, వేరులు, పలురకాల పండ్లు విశేషంగా సమర్పించేవాడు. ఆవిధంగా ఏర్పాట్లలో ఏవిధమైన లోపాలు లేకుండా జాగ్రత్త వహించేవాడు. వాస్తుకు అనుగుణంగా యజ్ఞశాలలనూ, వసతి గృహాలను నిర్మించిన శిల్పులందరికీ మహదానందం కలిగేటట్లుగా బహుమానాలతో సత్కరించాడు. రాజులు తమకు జరిగిన ఏర్పాట్లకు ఆశ్చర్యపడ్డారు. చంద్రవంశోద్ధారకుడైన ధర్మరాజు ఆజ్ఞతో నిపుణులైన సేవకులు దోషంకాని వివిధ జాతుల జంతువులను తీసికొని వచ్చారు. అన్నం రాసులు కొండలను తలపించాయి. నేయి నదుల్లాగా ప్రవహించింది. బ్రాహ్మణులు ఎడతెగకుండా భోజనాలు చేశారు. యజ్ఞం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. భూమండలం లోని జనమంతా వచ్చారు. రాజులు నేనంటే నేనని ముందుకు వచ్చి శక్తియుక్తులతో పనులు చేసేవారు. పోటాపోటీగా పనులు చేస్తున్న సమయంలో తొలగిపోతున్న కిరీటాలను, నగలనూ చక్కగా సర్దుకొంటున్న రాజులను చూచి ధర్మరాజు ఎంతో సంతోషించి, భీముడిని పిలిచి వెంటనే ఆ రాజులందరినీ వారి వారి హోదాకు తగ్గట్లు బహుమాన పురస్సరంగా పూజించాడు.

అదే సమయంలో ప్రసన్నముఖుడైన శ్రీకృష్ణుడు సాత్యకి, బలరామాది యాదవ ప్రముఖులతో కూడి అక్కడికి విచ్చేశాడు. ఆనందంతో ధర్మరాజు వారిని పూజించాడు. శ్రీకృష్ణుడు అర్జునుడి ద్వారకానగర సమీపంలో వెళుతుండగా చూచానని చెప్పాడు. యుద్ధాల వలన అర్జునుడి శరీరం చిక్కిపోయిందని చెప్పాడు. విజయుడు త్వరలో ఇక్కడకు రాబోతున్నాడు. కాబట్టి అతనికి ఉచితమైన పనులను ఆలోచించు"- అని ధర్మరాజుతో చెప్పగా, ధర్మరాజు ఇలా అన్నాడు. "కృష్ణా! అర్జునుడు నీ ఆజ్ఞానుసారం యజ్ఞాశ్వంతో వెళ్లడం వల్లనే బల, ధైర్య, తేజస్వంతుడయ్యాడు. కాబట్టి అతని స్థితికి తగ్గట్లు చేయదగిన పనులన్నీ నీవే చేయించు." ఆవిధంగా పలికిన ధర్మరాజుతో శ్రీకృష్ణుడు "రాజా! ద్వారక నుండి వచ్చిన ఆ వ్యక్తి "అర్జునుడు

నాతో ఈవిధంగా చెప్పాడు'' అని నాకు తెల్పిన మాటలు నీకు తెలియజేస్తాను, విను. ''నా మనవిగా ప్రభువునకు విజ్ఞప్తి చేయుము. రాజులందరూ కుతూహలంతో యజ్ఞానికి వస్తున్నారు. వారు పూర్వం ఎటువంటి వారైనప్పటికీ (పూర్వం మనతో పగపూనిన వారయినప్పటికీ వారిని పూజించడం మన ధర్మం. మణిపూర పురాధిపతి, సకల సద్గుణాల చేత ప్రకాశించే వాడు, గొప్ప మేలు చేసేవాడు, వివేకశాలీ, దేనియందూ అణువంత కూడా దోషం లేనట్టివాడు అయిన నా కుమారుడు బభ్రువాహనుడు మీ పాదపద్మాలు దర్శించాలని ఎన్నాళ్ల నుంచో వేచి ఉన్నాడు. ఈ యజ్ఞాన్ని చూడడానికి వస్తున్నాడు. అతడు దయాయుక్తమైన మీ మన్ననకు తగినవాడు.''

ఆ మాటలు విన్న ధర్మరాజు కృష్ణుడితో ఇలా అన్నాడు. ''అర్జునుడు అనేక యుద్ధాలలో క్లేశపడ్డాడని విన్నాను. ఇప్పుడే కాదు, ఆనాడు భీష్మద్రోణాది వీరులతో చేసిన భయంకర యుద్ధంలో కూడా చాలా కష్టాలు పొందాడు. ఉత్తమోత్తమమైన సుఖాలకు యోగ్యమైన శరీరం కలిగిన అర్జునుడు ఈ విధంగా నా కొరకే పడరాని పాట్లు పడుతున్నాడు. నిన్ను ఒక మాట అడుగుతాను నాకు చెప్పదగినదైతే దయతో తెలియజెప్పు. అతడి శరీరం ఉత్తమ లక్షణాలతో కూడినదైనా, ఈవిధంగా అనేక కష్టాలు పడుతూ దుఃఖాన్ని పొందుతున్న ఆతడి అవయవాలలో ఏమైనా దోషం ఉందా? నీవు సూక్ష్మం చూపుపెట్టి కనుగొన్నది ఏదైనా ఉంటే దయతో తెలియజెప్పు.'' అనగానే శ్రీకృష్ణుడు ''రాజాగ్రణీ నీకు తెలియజేయడంలో దాపరికం ఏముంటుంది? తెలియజెప్పటం నా విధి కూడా. యథార్థం చెపుతా విను. అర్జునుడి సర్వావయవాలు శుభ లక్షణాలతో కూడి ఉన్నాయే గాని, శరీరంలో ఒకే ఒక్క దోషం ఉంది. అది పిక్కలు అతడి ఒడ్డు, పొడవులను మించి ఉండడం. ఈ లోపం వల్లే శరీరం మొత్తం శుభలక్షణాలతో ఉన్నా, ఇప్పుడు కష్టాలు కలుగుతున్నాయేమో కాని, నీవు నిశ్చింతగా ఉండు. ఇకపై ఏ అరిష్టమూ సంభవించదు. శ్రీకృష్ణుని మాటలు విన్న ధర్మరాజు ఆనందంతో ఆయన ముఖంలోకి చూస్తూ 'సరే' అన్నాడు. అదే సమయానికి ద్రౌపది అక్కడే ఉంది. ఆమె ఆనందంతో శ్రీకృష్ణుణ్ణి చూసింది. లోకేశ్వరుడైన శ్రీకృష్ణుడు ఆమె చూపు అర్జున సంబంధమైన సంతృప్తి తీరును సూచిస్తున్నదని గ్రహించాడు. అప్పుడు భీముడు మొదలగువారు, యాదవ కులంలోని యువకులు అర్జునుడి గుణగణాలు కొనియాడారు. ఈలోగా అర్జునుడి దగ్గర నుండి ఒక దూత వచ్చాడు.

(సశేషం)

---

## 'అమ్మ'ను అందరికీ చేరువ చేసే పుస్తకం

శ్రీ లలితా సహస్రనామం... సామాన్యులకు చదవడం కష్టం. కంఠస్థం చేయడం మరింత కష్టం. ఏదైనా సాధన మీదే సాధ్యం. 'అమ్మ' కటాక్షం కోసం ఆమాత్రమైనా కష్టపడాల్సిందే. అసలు లలితా సహస్ర నామాలకు అర్థం ఏంటి? సులభంగా ఎలా చదవాలి? పదాలను ఎక్కడ విడగొట్టాలి? పారాయణ ఎలా చేయాలి? ఇలాంటి ప్రశ్నలన్నింటికీ సమాధానాలు చెప్పేదే 'శ్రీ లలితా సహస్ర నామార్థ కనకవల్లి' పుస్తకం. దీన్ని చదువుతున్నంత సేపూ 'అమ్మ' మనతో 'లలితం'గా కంఠస్థం చేయిస్తున్నట్టే ఉంటుంది. సరళమైన వాడుక భాషలో అర్థాలను వివరించిన తీరు అమోఘం. పారాయణ కోసం పాటించిన పద విభజన అద్భుతం. పండితులే కాదు... అక్షరజ్ఞానం ఉన్న ఎవరైనా అనర్గళంగా 'శ్రీలలితా సహస్రనామం' చదవొచ్చు. సులభంగా కంఠస్థం చేయొచ్చు. అందరికీ 'అమ్మ'ను చేరువ చేయాలనే భక్తిపారవశ్య కైంకర్యం రచయిత శ్రీమతి తెన్నేటి వల్లీకనకమహాలక్ష్మి కలం నుంచి జాలువారుతూ కనిపిస్తుంది. పుస్తకం సైజును కూడా అరచేతిలో ఇమిడిపోయేలా, సులభంగా హ్యాండ్ బ్యాగుల్లో పెట్టుకొనేలా డిజైన్ చేశారు. అట్టపైన 'అమ్మ' ముఖచిత్రం అత్యద్భుతంగా ముద్రించారు. హిందూ బంధువులందరూ తప్పనిసరిగా కొని, చదవాల్సిన వైశిష్ట్యం 'శ్రీ లలితా సహస్ర నామార్థ కనకవల్లి' పుస్తకంలో ఉంది.

**- ఎన్ఎస్ఆర్ శాస్త్రి**




పుస్తక వివరాలు:

**శ్రీలలితా సహస్ర నామార్థ కనకవల్లి**

సంకలనం :

శ్రీమతి తెన్నేటి వల్లీకనకమహాలక్ష్మి

పేజీలు: 233,

వెల: 100/- పోస్టల్ చార్జీలు అదనం

ప్రతులకు: ఇ.నెం. 76, గాయత్రీనగర్ కాలనీ, అనాజ్‌పూర్ గ్రామం, రామోజీ ఫిల్మ్ సిటీ వద్ద, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం -501512

# మీ రాశి




**మేషం** (అశ్వని 4 పాదాలు, భరణి 4 పాదాలు, కృత్తిక 1వ పాదం)

స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో సమయస్ఫూర్తి అవసరం. నిరుత్సాహంగా కాలం గడుస్తుంది. అపకీర్తి వచ్చే అవకాశముంటుంది. ఇతరులకు అపకారం కలిగించే పనులకు దూరంగా నుండుట మంచిది. పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చినచో అనారోగ్య బాధలుండవు. విదేశయాన ప్రయత్నాలకు అనుకూలంగా వుంటుంది. ప్రయాణాలెక్కున చేస్తారు. మెలకువగా నుండుట అవసరం. స్థానచలన మేర్పడే అవకాశాలుంటాయి. ఋణలాభం పొందు తారు. ఎలర్జీతో బాధపడేవారు జాగ్రత్తగా నుండాలి.




**వృషభం** (కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి 4 పాదాలు, మృగశిర 1,2 పాదాలు)

బంధు, మిత్రులతో విరోధమేర్పడకుండా జాగ్రత్త పడుట మంచిది. ఆర్థిక ఇబ్బందుల నెదుర్కొంటారు. స్వల్ప అనారోగ్యబాధలుంటాయి. వృత్తి, ఉద్యోగరంగంలో అభివృద్ధి ఉంటుంది. మానసికాందోళనతో కాలం గడుస్తుంది. ప్రయత్నలోపం లేకున్నా పనులు పూర్తిచేసుకోలేక పోతారు. ప్రయత్నకార్యాలందు దిగ్విజయాన్ని పొందుతారు. ఆకస్మిక ధనలాభముంటుంది. కుటుంబం అంతా సంతోషంగా కాలక్షేపం చేస్తారు. ఒక ముఖ్యమైన పని పూర్తికావడంతో మిక్కిలి ఆనందిస్తారు. కీర్తిప్రతిష్టలు పొందుతారు. మానసికానందం లభిస్తుంది.




**మిథునం** (మృగశిర 3,4 పాదాలు, ఆరుద్ర 4 పాదాలు, పునర్వసు 1,2,3 పాదాలు)

మీ మంచి ప్రవర్తనను ఇతరులు ఆదర్శంగా తీసుకుంటారు. ప్రయత్న కార్యాలన్నింటిలో విజయాన్ని సాధిస్తారు. దైవ దర్శనం చేసుకుంటారు. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకుంటారు. కళలందు ఆసక్తి పెరుగుతుంది. నూతన, వస్తు, వస్త్ర ఆభరణాలను పొందుతారు. నూతన కార్యాలకు చక్కని రూపకల్పన చేస్తారు. ఆకస్మిక ధనలాభముంటుంది. కుటుంబ సౌఖ్యం సంపూర్ణంగా ఉంటుంది. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు. శుభ వార్తలు వింటారు. నూతన వస్తు ఆభరణాలను పొందుతారు.




**కర్కాటకం** (పునర్వసు 4వ పాదం, పుష్యమి 4 పాదాలు, ఆశ్లేష 4 పాదాలు)

పట్టుదలతో కొన్నికార్యాలు పూర్తిచేసుకోగలుగుతారు. పిల్లలపట్ల జాగ్రత్తగానుండుట మంచిది. వృత్తిరీత్యా గౌరవ, మర్యాదలు పొందుతారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా వుంటాయి. మనోల్లాసాన్ని పొందుతారు. స్వల్ప అనారోగ్య బాధలుంటాయి. ప్రయత్న కార్యాలన్నీ సంపూర్ణంగా ఫలిస్తాయి. ఆకస్మిక ధన లాభమేర్పడుతుంది. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. పిల్లలకు సంతోషాన్ని కలుగజేస్తారు. కళాత్మక వస్తువులను సేకరిస్తారు. క్రొత్త కార్యాలకు రూపకల్పన చేస్తారు.



**సింహం** (మఖ 4 పాదాలు, పుబ్బ 4 పాదాలు, ఉత్తర 1వ పాదం)


ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశముంది. స్థిరాస్తుల విషయంలో మిక్కిలి జాగ్రత్త అవసరం. పక్కదోవ పట్టించేవారి మాటలు వినరాదు. క్రీడాకారులకు, రాజకీయరంగాల్లోని వారికి మానసికాందోళన తప్పదు. నూతన కార్యాలు వాయిదావేసుకోవడం మంచిది. కుటుంబంలో చిన్నచిన్న గొడవలు వచ్చే అవకాశం ఉంది, పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. ఆర్థిక ఇబ్బందులను అధిగమించుటకు ఋణప్రయత్నాలు చేస్తారు. బంధు, మిత్రుల సహాయసహకారాలు ఆలస్యంగా లభిస్తాయి.



**కన్య** (ఉత్తర 2,3,4 పాదాలు, హస్త 4 పాదాలు, చిత్త 1,2 పాదాలు)


సంతోషంగా కాలం గడుపుతారు. శుభవార్త వింటారు. కుటుంబ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. తోటివారి ప్రశంసలందుకుందురు. విందులు, వినోదాల్లో పాల్గొనే అవకాశం ఉంది. ఆర్థికంగా బలపడతారు. స్త్రీలు మనోల్లాసాన్ని పొందెదరు. అన్నికార్యములందు విజయాన్ని సాధి స్తారు. అంతటా సౌఖ్యాన్ని పొందుతారు. శత్రు బాధలుండవు. శుభవార్తలు వింటారు. గౌరవ, మర్యాదలు అధికమవుతాయి. అద్భుత శక్తి సామర్థ్యా

లను పొందగలుగుతారు. కుటుంబంలో అభివృద్ధితో పాటు ఆకస్మిక ధనలాభముంటుంది. స్త్రీల మూలకంగా లాభాలుంటాయి. ప్రయత్న కార్యాలన్నింటిలో విజయం పొందుతారు.




**తుల** (చిత్త 3,4 పాదాలు, స్వాతి 4 పాదాలు, విశాఖ 1,2,3 పాదాలు)

వృత్తిరీత్యా అనుకూల స్థానచలనం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. పోట్లాటలకు దూరంగా నుండుట మంచిది. అనారోగ్య బాధలధిగమించుటకు ఔషధసేవ తప్పదు. స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో తొందరపాటు పనికిరాదు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. శుభవార్తలు వింటారు. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినో దాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధనలాభాన్ని పొందుతారు. నూతన వస్తు ఆభరణాలను ఖరీదు చేస్తారు. ముఖ్యమైన కార్యాలు పూర్తి అవుతాయి. ఋణప్రయత్నాలు ఫలిస్తాయి.



**వృశ్చికం** (విశాఖ 4వ పాదం, అనూరాధ 4 పాదాలు, జ్యేష్ఠ 4 పాదాలు)

స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో సమయస్ఫూర్తి అవసరం. నిరుత్సాహంగా కాలం గడుస్తుంది. అపకీర్తి వచ్చే అవకాశముంటుంది. ఇతరులకు అపకారం కలిగించే పనులకు దూరంగా నుండుట మంచిది. పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చినచో అనారోగ్య బాధలుండవు. క్రొత్తకార్యాలు ప్రారంభిస్తారు. మానసికానందాన్ని పొందుతారు. ప్రతివిషయంలో వ్యయ, ప్రయాసలు తప్పవు. ఆకస్మిక ధననష్ట మేర్పడే అవకాశముంది. వృత్తిరీత్యా క్రొత్త సమస్యల నెదుర్కొంటారు. బంధు, మిత్రులతో కలహాలేర్పడకుండా జాగ్రత్త పడుట మంచిది. దైవదర్శనం చేసుకుంటారు.




**ధనుస్సు** (మూల 4 పాదాలు, పూర్వాషాఢ 4 పాదాలు, ఉత్తరాషాఢ 1వ పాదం)

బంధు, మిత్రులతో విరోధమేర్పడకుండా జాగ్రత్త పడుట మంచిది. ఆర్థిక ఇబ్బందుల నెదుర్కొంటారు. స్వల్ప అనారోగ్య బాధలుంటాయి. వృత్తి, ఉద్యోగరంగంలో అభివృద్ధి ఉంటుంది. మానసికాందోళనతో కాలం గడుస్తుంది. ప్రయత్నలోపం లేకున్నా పనులు పూర్తిచేసుకోలేక పోతారు. అపకీర్తి రాకుండా జాగ్రత్త పడుట మంచిది. మనోల్లాసాన్ని పొందుతారు. సోద రులతో వైరమేర్పడకుండా మెలగాలి. తలచిన కార్యాలకు ఆటంకాలెదురవుతాయి. ఆర్థిక ఇబ్బందులు ఆలస్యంగా తొలగిపోతాయి. నూతన వ్యక్తులజోలికి వెళ్లరాదు.




**మకరం** (ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం 4 పాదాలు, ధనిష్ఠ 1,2 పాదాలు)

మీ మంచి ప్రవర్తనను ఇతరులు ఆదర్శంగా తీసుకుంటారు. ప్రయత్న కార్యాలన్నింటిలో విజయాన్ని సాధిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకుంటారు. కళలందు ఆసక్తి పెరుగుతుంది. నూతన, వస్తు, వస్త్ర ఆభరణాలను పొందుతారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. కుటుంబంలో సుఖసంతోషాలు అనుభవిస్తారు. నూతన వస్తు ఆభరణాలను పొందుతారు. ప్రయత్నకార్యాలన్నింటిలో విజయం సాధిస్తారు. శుభవార్తలు వింటారు. ధైర్యసాహసాలు ప్రదర్శిస్తారు. ఆకస్మిక ధనలాభయోగముంటుంది. ఆకస్మిక ధనలాభముంటుంది.



**కుంభం** (ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం 4 పాదాలు, పూర్వాభాద్ర 3 పాదాలు)

పట్టుదలతో కొన్నికార్యాలు పూర్తిచేసుకోగలుగుతారు. పిల్లలపట్ల జాగ్రత్తగా నుండుట మంచిది. వృత్తిరీత్యా గౌరవ, మర్యాదలు పొందుతారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా వుంటాయి. మనోల్లాసాన్ని పొందుతారు. స్వల్ప అనారోగ్య బాధలుంటాయి. కుటుంబకలహాలు దూరమవుతాయి. ప్రయత్నకార్యాలకు ఆటంకాలెదురవుతాయి. వృథా ప్రయాణాలవల్ల అలసట చెందుతారు. చెడు పనులకు దూరంగా వుండుట మంచిది. అందరితో స్నేహంగా నుండుటకు ప్రయత్నించాలి. ఆర్థిక ఇబ్బందులు స్వల్పంగా వుంటాయి. విదేశయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబంలో అనుకోకుండా లాభమేర్పడే అవకాశముంటుంది.



**మీనం** (పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర 4 పాదాలు, రేవతి 4 పాదాలు)

ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటారు. వృత్తి, ఉద్యోగరంగాల్లో నష్టపోయే అవకాశముంది. కుటుంబంలో మార్పులు కోరుకుంటారు. ఒక మంచి అవకాశాన్ని జారవిడుచుకుంటారు. ఆకస్మిక ధననష్టంపట్ల అప్రమత్తంగా నుండుట అవసరం. విందులు, వినోదాలకు దూరంగా నుండుట మంచిది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశముంది. మానసికాందోళనతో ఉంటారు. కుటుంబంలో మార్పును కోరుకుం టారు. ప్రతి చిన్న విషయంలో ఆటంకాలెదురగును. ఆరోగ్యం గూర్చి ప్రత్యేక శ్రద్ధ అవసరం. వృత్తిరీత్యా అనుకూల స్థానచలనం ఉంటుంది.

**- గౌరీభట్ల రామకృష్ణ శర్మ**

## పదసంపద-251

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | ✡ | 2 | 3 | 4 | 5 | | ✡ |
| | ✡ | 6 | | | | | ✡ | 7 |
| 8 | 9 | | | ✡ | | ✡ | ✡ | |
| 10 | | ✡ | ✡ | 11 | | ✡ | 12 | |
| ✡ | 13 | | 14 | ✡ | ✡ | 15 | | ✡ |
| 16 | | ✡ | 17 | 18 | ✡ | 19 | | 20 |
| 21 | | 22 | ✡ | 23 | 24 | ✡ | 25 | |
| | ✡ | 26 | 27 | | | 28 | | |
| 29 | | | | | ✡ | 30 | | |

పదసంపన్నులు

పేరు ____________________

విలాసం ____________________

____________________

పిన్ __________ ఫోన్ __________

పద సంపద సమాధానాలను ఈ నెల 15 తేదీలోగా మా చిరునామాకు పంపాలి.

**దర్శనమ్** ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక

ఇం.నెం. 29-105/4/1, న్యూ విద్యానగర్, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్-56

మీ అభిప్రాయాలను baludarshanam@gmail.comకు పంపగలరు.

### పదసంపద-250 సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 ప్రా | 2 మా | 3 ణి | క | ✡ | 4 కా | 5 ల | 6 నా | 7 గు |
| 8 ణి | రు | ఆ | ✡ | 9 వ | శీ | క | ర | ణ |
| 10 కో | తి | ✡ | 11 అం | ✡ | యా | ✡ | 12 దా | ని |
| టి | ✡ | 13 పం | చ | 14 తం | త్ర | 15 ము | ✡ | ధి |
| ✡ | 16 పా | డి | ✡ | త్రీ | ✡ | 17 ను | డి | ✡ |
| 18 ప | ✡ | 19 తా | త | పా | 20 దు | లు | ✡ | 21 అ |
| 22 సి | తా | రా | ✡ | 23 లు | చే | ✡ | 24 వ | ధ్య |
| రి | ✡ | 25 ధ్యు | 26 వ | డు | ✡ | 27 ఆ | ల | య |
| 28 క | ద | ల | ని | ✡ | 29 అ | గ్రా | స | నం |

### డిసెంబర్ నెల విజేతలు

కీసర ఇషన్వీ శర్మ
మారుతీనగర్, గుంటూరు

భండారు శ్రీనివాసరావు
హైదరాబాద్

పెద్దిభొట్ల శుభాంజలి
గుణదల, విజయవాడ

రాయపెద్ది అప్పాశేషశాస్త్రి
శ్రీనివాస నగర్, ఆదోని

రంగి సత్యనారాయణ
చైతన్యపురి, హైదరాబాద్

జైన ప్రభాకర్
చేర్యాల, సిద్ధిపేట జిల్లా

# ఆధారాలు

### అడ్డం

1. మంచు( 2)
2. ఏ పనినైనా, సభనైనా సరిగానిర్వహించేవాడు (5)
6. వ్యజన, వీవెన (5)
8. వనాలలో ఉండి కాపాడే, ఏడుపాయల తల్లి (4)
10. అట్నుంచి ఈనెలలో సగం పంట (2)
11. గృహము (2)
12. ఆన (2)
13. ఉపనయనం (3)
15. వడికి, నేసే బట్ట (2)
16. సౌమ్యమైన, సన్యాసి (2)
17. వేషం మరోలా (2)
19. (భూగర్భ) గృహాలలో ఒకటి చెల్లాచెదురైంది. (3)
21. కవిత్వమే వ్రాసేవారు (3)
23. దేవుడి స్త్రీ వాచకం దీర్ఘాంతం (2)
25. అనరు, వినరులో విభక్తి లేని మనిషి (2)
26. అగస్త్యుడు పాత్ర నుంచి పుట్టిన వాడు (7)
29. ఆశ్రమమంటే ఎవరికి వాసము (5)
30. జడతో మొదలయ్యే మూఢుడు (3)

### నిలువు

1. మంచిని కోరేవాడు (4)
2. సాహచర్యం, సంగతి (3)
3. జాణ రీతిగా స్త్రీ (2)
4. తలక్రిందులుగా మూడు+పోకల (4)
5. కర్ర కాదు పిన్న (2)
6. కోవిదుడులో కోడు లేదు (2)
7. ప్రతిన (3)
9. కొత్త పెళ్లి కూతురు (5)
12. బట్టలైనా లేని మొదటి మనిషి (6)
14 తలకిందులైన గూఢచారి (2)
15. ఏమీలేని (2)
16. సకలత్వము (4)
18. దేశము చివర గల అతిథి ప్రసంగము (3)
20. గరుత్మంతుడు సంక్షిప్తంగా (4)
22. తలకిందులుగా ఏరులు... (3)
24. పాతకాలపు రూపాయిలో పదహారో వంతు (2)
27 సలసలలో సగం తలకిందులుగా (2)
28. భజించు సంక్షిప్తంగా (2)

**పద సంపాదకులు : ఎం. దత్తాత్రేయశర్మ**

Edited Printed, Published and Owned by Marumamula Rukmini, Printed at Capital Graphics, 118 Chenoy Trade Centre, Parklane, Secunderabad-500003, Published at 601, Chenoy Trade Centre, Parklane, Secunderabad-500003, Editor: Marumamula Rukmini.





శృంగేరీ జగద్గురువుల దివ్యాశీరనుగ్రహంతో..

దర్శనమ్ 21వ వార్షికోత్సవమ్

# దర్శనమ్

ఆధ్యాత్మిక మాసపత్రిక నిర్వహణలో

## వజ్రోత్సవ భారతి - శతావధాన సంక్రాంతి

త్రిభాషా సహస్రావధాని బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్‌గారి సంచాలకత్వంలో

'శతావధాన తిలక'

శ్రీ ఉప్పలధడియం భరత్‌శర్మ గారి

# శతావధానం

తేది: 09-01-2026
శుక్రవారం నుండి
తేది: 10-01-2026
శనివారం వరకు
ప్రతిరోజు ఉ. 8 గం.ల
నుండి మ.1 గం.వరకు
మ.3 గం.ల నుండి
రా.8 గం.ల వరకు



దేవులపల్లి రామానుజరావు
కళామండపం
తెలంగాణ సారస్వత పరిషత్తు
బొగ్గులకుంట,భాగ్యనగరం

RNI Regd No. APTEL/2005/16209
Date of Publication : 25th of Every Month
Date of Posting : 28th & 29th of Every Month

DARSHANAM
JANUARY- 2026

Postal Regd.No. HQ/SD/508/2025-2027
WPP NO:PMG/TS/HQR/SC-01/WPP/2025-2027
Licensed to Post Without Prepayment
Posting at B.P.C - IV Patrika Channel,Nampally,Hyderabad-01




PM Hoist Double Cage, Hyderabad



PM Hoist with 12mts Horizontal rebar carrier, Vijayawada


Curved Hoist Bangladesh


Multi Functional Hoist, Nagpur

CMAC

Mechanisation & Automation in Construction
ISO 9001:2015 CERTIFIED COMPANY
AND
CE CERTIFIED COMPANY

Equipments & Solutions for Infrastructure fraternity.
Residential,
Commercial Infrastructure,
Power, Steel, Cement &
Industrial Infra

Innovation with safety & Sustainability
Export them as Made in India


MFH - CMAC Rambo with Rebar Carrier, Delhi


Chimney SRP, Mumbai


Pre Cast Panel Movement SRP, Hyd.


Anji Khad Cable Stayed Bridge Project,
Dist.: Reasi, Jammu



PMH at Pump House, Kaleshwaram



Bridge Special SRP at Durgam Cheruvu,
Cable Stayed Bridge, Hyd.

**ConMechAuto Consultants India Pvt Ltd.,**
**Head Office** : # 1-3-183/40/19, 2nd Floor, SBI Colony,
Gandhi Nagar, Hyderabad - 500 080, India.
Tel. No.: + 91- 40 - 2754 1464

**Factories :**
Phase 2, Phase 5, IDA Cherlapally,
Hyderabad - 500 051

For Further Details:
**CONTACT : 9393 111 464**
**Email : sales@cmac.co.in**
**www.cmac.co.in**


*If Undedelivered please return to:*
**DARSHANAM Devotional Magazine,Srirama Siddhanthi Bhavanam, H.No.29-105/4/1**
**Rythu Bazar Road, New Vidyanagar Colony, Neredmet, Secunderabad, 500056**
**Mobile 7013093123, 9441015469** *e mail: darshanameditordesk@gmail.com*



శృంగేరీ జగద్గురువుల దివ్యాశీస్సులతో

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక ఆధ్వర్యంలో

దర్శనమ్ 21 వ, వార్షికోత్సవమ్

శృంగేరీ ఆస్థాన జ్యోతిర్విద్వాంసులు

## బ్రహ్మశ్రీ డా.శంకరమంచి రామకృష్ణశాస్త్రి గారు

విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి

## బ్రహ్మశ్రీ చల్లా శ్రీనివాసశర్మ గార్లకు



## విశిష్టసేవా పురస్కార సత్కారం గండపెండేర ప్రదానోత్సవం



**తేది.28-12-2025,ఆదివారం,సా.5గంటలకు**

**వేదిక: రవీంద్రభారతి,భాగ్యనగరం**

ఈ విశిష్ట కార్యక్రమంలో పలువురు జ్యోతిష పండితులు, విద్వన్మూర్తులు, ప్రముఖులు పాల్గొంటారు

ఆస్తిక మహాజనులందరికీ సాదర స్వాగతం

మరుమాముల వెంకటరమణశర్మ, సంపాదకులు, దర్శనమ్ ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక




ISSN 2582-2411


















దర్శనమ్
ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక
ఆధ్వర్యంలో
శృంగేరీ శారదాపీఠం
జగద్గురువుల
శృంగేరీ ఆస్థాన జ్యోతిర్విద్వాంసులు
బ్రహ్మశ్రీ డా. శంకరమంచి రామకృష్ణశాస్త్రి గారు



దర్శనమ్
ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక
ఆధ్వర్యంలో
శృంగేరీ శారదాపీఠం
జగద్గురువుల
21
శృంగేరీ ఆస్థాన జ్యోతిర్విద్వాంసులు


దర్శనమ్
ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక
ఆధ్వర్యంలో
శృంగేరీ శారదాపీఠం
జగద్గురువుల
21
శృంగేరీ ఆస్థాన జ్యోతిర్విద్వాంసులు
బ్రహ్మశ్రీ డా. శంకరమంచి రామకృష్ణశాస్త్రి గారు


దర్శనమ్
ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక
ఆధ్వర్యంలో
శృంగేరీ శారదాపీఠం
జగద్గురువుల
దివ్యాశీరనుగ్రహంతో
శృంగేరీ ఆస్థాన జ్యోతిర్విద్వాంసులు






దర్శనమ్
ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక
ఆధ్వర్యంలో
శృంగేరీ శారదాపీఠం
జగద్గురువుల
దివ్యాశీరనుగ్రహంతో
శృంగేరీ ఆస్థాన జ్యోతిర్విద్వాంసులు


శృంగేరీ ఆస్థాన జ్యోతిర్విద్వాంసులు


శృంగేరీ ఆస్థాన జ్యోతిర్విద్వాంసులు


ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక
ఆధ్వర్యంలో
శృంగేరీ ఆస్థాన జ్యోతిర్విద్వాంసులు


దర్శనమ్
ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక
ఆధ్వర్యంలో
శృంగేరీ శారదాపీఠం
జగద్గురువుల
21
శృంగేరీ ఆస్థాన జ్యోతిర్విద్వాంసులు


శృంగేరీ ఆస్థాన జ్యోతిర్విద్వాంసులు
బ్రహ్మశ్రీ డా.శంకరమంచి రామకృష్ణశాస్త్రి గారు



